
రైతుల పాలిటి కల్పతరువు
రామగుండం యూరియా




ఆంధ్రప్రదేశ్ లో తయారు చేయబడుతున్న
యూరియా, రామగుండం యూరియా.
అన్ని పంటలకు, అన్ని కాలములకు అనువైన ఎరువు.

వాడండి
రామగుండం యూరియా.


స్వస్తిక్ బ్రాండ్
యూరియా

FCI

దీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్
ఆఫ్ ఇండియా లిమిటెడ్
అమ్మకపు విభాగము
6-2-30/C, లకిడి కా పూల్,
హైదరాబాదు-500 004.



✱ లోకంపోకడ — 'డోమెక'



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

[1938—1972]

శుక్రవారం : 17–12–'82

దుందుభినామ సం. మార్గశిర శు. విదియ

సంపుటము 75 : సంచిక 16

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

✱

ఆరు మాసాల చందా రు. 42–90

పోస్ట్‌లో ఏడాది చందా రు. 85–80

విడి ప్రతి వెల రు 1–50

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ–520 003

విషయానుక్రమణిక

కథలు :

సీరియల్ నవలలు :

వ్యాసాలు, శీర్షికలు :



రిజర్వేషన్సు శాతం చాలదు

"తొంభై మార్కులు తెల్లవారుతుండగా, నలభై మార్కులు నాణ్యతగా వెలిగిపోతున్నాయి—నలభైకి సీటొస్తే మరి తొంభైకి కడుపు మాడదా?' అని క్రోధాన్ని వెలిగక్కారు—ఈనాడు యూనివర్శిటీలు తామిచ్చిన మార్కుల శాతంపై తమకే నమ్మకం, లేక ప్రతి కోర్సుకూ ప్రవేశ పరీక్షలు పెట్టి 50 మార్కులనూ 99 మార్కులనూ ఏకం చేసి, ఎంట్రన్స్ పాసైన వానికే సీటిస్తున్నారు కదా! హరిజనునికో 5 లేక 10 మార్కులు తగ్గించారు—తర తరాలనుండి అణగద్రొక్కబడినదళిత వర్గీయునికి 10 శాతం మార్కుల రాయితీ యిచ్చినంత మాత్రాన కొంపలుకాలినట్లు, దేశం అదోగతి పాలవుతోంది అన్నట్లు రంకెలు వేయడం నోరున్నమాటకారితనమే తప్ప సమస్య మూల స్వభావం తెలిసిన తనం మాత్రం కాదు.

హరిజనుల కిచ్చిన 14 శాతం రిజర్వేషన్లు దేశంలో వారికి గల జనాభా ప్రాతిపదికగా ఇచ్చారు. ఎలాగైతే అగ్ర వర్ణాలవారి జనాభాకు సరిపడ శాతం అగ్ర వర్ణాలకు వదిలారో అలాగ—కాని నిజానికి ఆ శాతం సరిపోదు. సుదూర భవిష్యత్తులో నైనా సరే వారు అగ్రవర్ణం వారితో సమానులు కావాలంటే—ఆ శాతాన్ని రెట్టింపు చేస్తే తప్ప నిజానికి వారికి ఈ ప్రభుత్వం వారిని నెత్తి కెత్తుకొని వారి అభివృద్ధికోసం మనో వాక్కాయ కర్మణా కృషి సలిపింది అనిపించుకోదు.—ప్రభుత్వం అంటే అగ్ర వర్ణాలే కనుక తనకు మాలిన ధర్మం ఎలా చేస్తుంది వేయదని తెలుసు—చేసినా దయతో ఎంగిలి మెతుకుల్లా విదిల్చే అదనపు శాతం రిజర్వేషన్లను వారు కోరరు—వారి జనాభాకు సరిపడిన 14 మాది మాకు సక్రమంగా వినియోగమయితే అదే పదివేలు అన్న అల్ప సంతోషులువాళ్ళు—ఇక వెనుకబడిన (కుల రీత్యా) వారి కిచ్చే 26 శాతం రిజర్వేషన్లు వారి జనాభాను పట్టి ఎలాగూ చాలదు—అయినా వారు కూడ ఆందోళన చేయడం లేదు పెద్ద మనసుతో. మరి 55 శాతం కోటా కల్గిన అగ్రవర్ణాల వారికి ఎందు కింత బాధ? వారికి పోటీగా వీళ్ళు రావడం లేదే—దేశంలో, రాష్ట్రంలో వారి జనాభా శాతానికి 55 శాతం కోటా ఎంతమాత్రం తక్కువకాదే?—కారణం స్పష్టం—ఈరిజర్వేషన్లే లేకపోతే మిగిలిన 45 శాతం కూడ మేమే కాజేసే వాళ్లం కదా అని—ఇంకా పప్పు ఉడకవు—అలా జరిగిననాడు వర్గ పోరాటం తప్పదు—అగ్రవర్ణం, అధమ వర్ణం అన్న తేడాలు ఉన్నంతవరకు, కులం నశించేంతవరకు ఈ రిజర్వేషన్ల గొడవ తప్పదు—"మంత్రిగారి కొడుకు, కలెక్టరుకొడుకు" రిజర్వేషన్లో ఉద్యోగం సంపాదిస్తే ఆందోళన చేయవలసింది హరిజనులే తప్ప అగ్రవర్ణం వారు కాదు—ఎందుకంటే అందువలన నష్టంహరిజనులకే కనుక. అగ్రవర్ణం వారికిలాభమే? ఎలాగంటారా? తమతో సమాన అర్హతలున్న మరొకడు కులం ప్రాతిపదికగా తమకు అడ్డు రాకుండా తప్పుకొని, తమకు పోటీగా నిలచి, అప్పటికే ఉద్యోగాలు లేవో అని అరుస్తున్న అగ్రవర్ణం వారికి గుదిబండై నిలువనందుకు. "డబ్బున్న ఉద్యోగం వున్న హరిజనుడు సోదర హరిజనుల్నే హీనంగా చూస్తున్నారు కదా! మరి వాళ్లలో మాత్రం సుపీరియారిటీ కాంప్లెక్సు లేదా?" అన్నారు—అలాంటివారు అన్నికులాల్లోనూవున్నారు. అది సహజం—అది కాదు ప్రశ్న. వాడెంత సమర్థుడై, తెలివి తేటలున్న వాడైనా సరే, ఎక్కడో పొరపాటున ఒక్క పొరపాటు చేస్తే చాలు కులం పేరెత్తి చూపి విమర్శించే (చాటుగానే) పాడు గుణం నూటికి 90 మందిలో ఇంకా పోలేదు.

—నిజమైన హరిజనోద్ధరణ జరగాలంటే వివాహాది సంబంధాల ద్వారా జరుగాలి—అపుడు గాని కులం పోదట—అందుకు మంత్రులు ముందు పూనుకోవాలట—టెంపరరీ ఉద్యోగాల్తో దినగండంగా బ్రతుకు లాగుతున్న మంత్రులకు, అంతంత మాత్రం చదువున్న మంత్రులకు ఇంత లోతుగా తెలిస్తే ఇంకేం? నూటికి తొంభై తెచ్చుకున్న విద్యాధికులం అని విర్రవీగే మనబోంట్లు ఎంతవరకు ఆచరిస్తున్నారు కులాంతర వివాహాల గురించి—ఉన్నత విద్యావంతుడై, మంచి ఉద్యోగ హోదాలో వున్న హరిజనున్ని చదువు తక్కువై, డబ్బు తక్కువై విధిలేక ప్రేమ పేరు చెప్పి పెండ్లాడిన అగ్ర వర్ణ స్త్రీలు వున్నారు—కాని కొంచెం చదువు కల్గిన, ఉద్యోగంలేని, బీద హరిజన బాలికను పెళ్లాడిన ఉద్యోగ హోదాలోవున్న అగ్రవర్ణంవాడు ఎవరైనా ఉన్నారా? ఒక్కరిని చూపండి—యీ ఆయా వారపు బ్రాహ్మడైనా సరే తన కూతురును జవాను ఉద్యోగం చేసే బ్రాహ్మణుడు లభిస్తే వానికే యిస్తాడు తప్ప, గుమాస్తా ఉద్యోగంచేసే హరిజనుకు కావాలని ప్రాధేయపడినా వాని కిచ్చి కట్టి వేయడు కదా!

హరిజనులకే కాదు ఎవరికైనాసరే అగ్ర వర్ణాల బీదవారికైనా సరే, ఆఫీసర్లకైనాసరే ఇళ్ల స్థలాలు వూరి బయటే వుంటాయి కనుక ఇళ్ళు కట్టిస్తారు. అంతేకాని వూరి మధ్య కాలనీలు ఎలా కడ్తారో, కట్టకల్గుతారో కుమార్‌గార్కే తెలియాలి

దేవి కిషన్ (గుడివాడ)

పండుగలొస్తున్నాయి జాగ్రత్త

"పండుగలొస్తున్నాయి జాగ్రత్త" అనే కథ (ఎస్. ఎస్ లక్ష్మి,) చాల చక్కగా గిలిగింతలు పెట్టేదిగా ఉండి ఆసాంతం చదివించేట్టుగా ఉంది రచన పకడ్బందీగా, సస్పెన్స్‌లో నడిచి ఇప్పటికి మూడు మార్లు చదివించింది. ఇంత మంచి కథ ఎన్నుకుని, అందునా సరిగ్గా పండుగల సందర్భంగా ప్రచురించి చక్కగా హాస్యాన్ని అందించి ఆనందింపజేసిన రచయిత్రిగారికి అభినందనలు.

మొహమ్మద్ జఫరుల్లాఖాన్ (మహబూబునగర్.)

(66 వ పేజీ చూడండి)

కెన్నెడీ మరణించినప్పుడు - ఇప్పుడు

న్యూఢిల్లీ లేఖ

డాక్టర్ జయ్ దుబాషి

లియోనిడ్ బ్రెజ్నేవ్ మరణించినప్పుడు నాకు తెలిసినంత దాకా ఈ దేశంలో ఎవరూ కన్నీరు పెట్టలేదు. జాన్ కెన్నెడీ చనిపోయినప్పుడు వందల మంది ఏడిచారు. బ్రెజ్నేవ్‌కి వున్న అధికారం, కెన్నెడీకి లేదు. ఆయన కెన్నెడీ కన్నా ఆరురెట్లు ఎక్కువ కాలం పాలించారు. కాని, బ్రెజ్నేవ్ అస్తమయాన్ని స్పష్టంగా జ్ఞాపకం తెచ్చుకున్నవారి సంఖ్య చాలా తక్కువ. ఆయన పోయింది పండుగల మధ్య — అప్పుడు వార్తాపత్రికలని చదివే వాళ్లకన్నా చూసేవాళ్లే ఎక్కువమంది వుంటారు. కెన్నెడీ మరణం అంటారా ? దానిని గురించి ఇంకా ఎందరో మాటలాడుతూ వుంటారు.

ఒక వ్యక్తి గొప్పవాడని ఎలాగ నిర్ణయించ గలము ? గొప్పతనం కాకపోయినా బాగా పేరు వుందని ఎలాగ చెప్పగలము ? దీనికొక చిన్న 'పరీక్ష' వుంది ఆ వ్యక్తి మరణ వార్త విన్నప్పుడు మీ రెక్కడ వున్నారో గుర్తు వుందా ? గాంధీ మరణం, కెన్నెడీ మరణం లేదా చర్చిల్ మరణాలు సంభవించినప్పుడు తాము ఎక్కడ వున్నారో ఎందరికో జ్ఞాపకం వుంది. లియోనిడ్ బ్రెజ్నేవ్ మరణించి కొన్ని రోజులే అయింది కాని ఆయన మరణ వార్త విన్నప్పుడు ఎక్కడున్నానో నాకు గుర్తు లేదు. స్టాలిన్ ఒక నిరంకుశ పాలకుడు. తన ఇష్టంలేని వాళ్లని అణచి వేసేవాడు. కాని లియోనిడ్ బ్రెజ్నేవ్ అటువంటి వ్యక్తి కూడా కారు. మన చరణసింగ్ లాగే ఆయనకి జనాన్ని ఆకర్షించే గుణం లేదు. లియోనిడ్ బ్రెజ్నేవ్ ఎవరినీ సతాయించ లేదని కాదు. కమ్యూనిస్టులు సతాయించకపోతే అధికారంలో ఉండలేరు కదా ?

వున్న సంగతి ఏమిటంటే,


లియోనిడ్ బ్రెజ్నేవ్‌కి మొట్టికాయలు మొట్టే అలవాటు లేదనీ అనలేము ! అసలు కమ్యూనిస్టుల పద్ధతే అంత కదా ? అయితే, సోవియెట్ రష్యాలో, ఇతర నియంతృత్వపు రాజ్యాలలో నిరంకుశ పరిపాలన ఒక రకంగా పరిపూర్ణతని సంతరించుకుంది. హిట్లర్ ఎందరినో చంపించాడు. అతడు హంతకుడు, అనుకుంటాము. లెనిన్, స్టాలిన్‌లు హిట్లర్ కన్నా ఎక్కువ మందినే నిర్బంధంలో వుంచి చంపించారు కాని వాళ్ళని హంతకులుగా చూడము. లెనిన్, స్టాలిన్‌లు రైతులనీ, కళాకారులనీ, శాస్త్రవేత్తలనీ, సంగీత విద్వాంసులనీ, పత్రికా రచయితలనీ, సైనికులనీ, తండ్రులనీ, తల్లులనీ, కొడుకులనీ, చంపించారు అందరినీ మార్క్స్ పేరు చెప్పి చంపించారు. లియోనిడ్ బ్రెజ్నేవ్ హయాములో 40 లక్షల మంది నిర్బంధపు శిబిరాల — (కాన్సన్‌ట్రేషన్ కాంప్‌లు) లో వుండేవారు. అంటే బొంబాయి జనాభాలో సగం అన్నమాట. బొంబాయిలో సగం మందిని నిర్బంధంలో వుంచితే (అడిగే వాళ్లెవరూ లేకుండా) ఎలాగ వుంటుంది ?

కీ శే. స్టాలిన్ కింద 150 లక్షల మందిని నిర్బంధ శిబిరాలలో వుంచారు 1947 లో. అప్పటిలో బొంబాయి, కలకత్తాల రెండిటి జనాభాలూ కలిసినా ఇంత లేదు. జోసెఫ్ స్టాలిన్ 1953 లో మరణించిన తరువాత ఈ సంఖ్య తగ్గింది కాని 1960 అనంతరం అది మళ్ళీ పెరగటం మొదలు పెట్టింది. లియోనిడ్ బ్రెజ్నేవ్ 18 సంవత్సరాలు పాలించారు. ఈ కాలంలో నిర్బంధం చెయ్యబడిన వారి సంఖ్య 25 లక్షల నుంచి 40 లక్షలకి పెరిగింది. (అంటే సాలుకి లక్ష పయిన అన్నమాట.) శ్రీమతి గాంధీ కూడా ఇదే లెక్కన అత్యవసర పరిస్థితిలో నిర్బంధించారు. ఆమె కీ. శే. బ్రెజ్నేవ్ అభిమానులలో ఒకరు కదా ? మన నియంతలు రష్యా వారి వద్ద నేర్చుకోవలసింది చాలా వుంది. నేర్చుకుంటు న్నారు కూడా.

20 వ శతాబ్దంలో విఫలమయిన మహా ప్రయోగాలలో సోవియెట్ ప్రయోగం ఒకటి. కొందరంటారు : సోవియట్‌లో మార్క్స్ సిద్ధాంతాలని వక్రీకరించారు. మార్క్స్ తిరిగివస్తే సోవియెట్ యూనియన్‌లో జరుగుతున్నదంతా చూసి విలవిలలాడి పోగలడు—అని. ఇది నిజంకాదు. మార్క్స్ సిద్ధాంతాల ప్రకారం ఒక కమ్యూనిస్టు సమాజం సోవియెట్ రష్యాలో తయారయినట్లు తయారు కావలిసిందే. హిట్లర్ సిద్ధాంతాలు యూదుల హత్యకి దారితీసినట్లే. హిట్లరు జాతి వివక్షణ, సామాజిక పరిణామాన్ని గురించి మాట్లాడేవాడు. మార్క్స్ రాసింది చదవటం చాలా కష్టం. ఒక సాంఘిక సిద్ధాంతం వుందంటే అది ఎటువంటి ఫలితాలని ఇస్తుందో దాన్నిపట్టి ఆ సిద్ధాంతాన్ని విలువ కట్టాలి. అంతేకాని, అది ఇంకేదో ఫలితాలని ఇచ్చి వుండవచ్చు అని వాదించటం సరికాదు. మార్క్స్ రాసింది ఎంతో, అంత తేలికగా అర్థంకాదు. అందుకనే, కమ్యూనిస్టులు ఆయన రచనలలో ఇటువంటి వాటిని ఉదాహరిస్తూ వుంటారు. మార్క్స్ ఒక గొప్ప సాంఘిక శాస్త్రవేత్తగా, ఒక గొప్ప విజ్ఞుడిగా పేరు పొందాడు. నిజానికి మార్క్స్ మానవ సమాజంలో నియంతృత్వం తప్పదని నమ్మాడు. ఆయనకి సిద్ధాంతం ముందు; సాక్ష్యం తరువాతే, నిజమయిన శాస్త్రవేత్తకి సాక్ష్యం ముందు, సిద్ధాంతం తరువాత.

విప్లవం జరిగి 65 సంవత్సరాలు అయింది. రష్యా సమాజం మన సమాజం లాగే వుంది. రక్షణకి సంబంధించిన వున్నత సాంకేతిక విజ్ఞాన వినియోగంలో తప్ప ఆ సమాజం మొత్తం మీద వెనుకబడినదే-అన్నీ కొరతలే కదా ? రష్యాలో ఆహారం కొరతలు అధికం, ఇక్కడా అంతే. పాశ్చాత్యసమాజాలలో కొన్ని వినిమయ వస్తువులు అందరికీ అందుబాటులో వుంటాయి. రష్యాలో అలాగ కాదు.

(60 వ పేజీ చూడండి)



ఉత్సాహం తో నాస్తి

వాణీ ప్రసాద్

నాల్గు గంటల వేళ ఎండ తీక్షణతను తగ్గించుకుని ఆహ్లాదకరమయిన సాయంసమయాన్ని ఆహ్వానిస్తున్నది. వరండా చివరగా అందంగ, కుండీలలో అమర్చబడిన రక రకాల మొక్కలు—అప్పుడే ప్రారంభ మయిన చిరుగాలికి, చిన్నగా తలలూపు తున్నాయి.

అక్కడే పడక కుర్చీలో కూర్చుని, ఎదురుగా కుండీలో వున్న గులాబి చెట్టువంకే చూస్తున్న కృష్ణారావుగారికి, లే లేత చిగురాకులు పసిడి పసి తనాన్ని, పచ్చని ఆకులు పరిఢవిల్లిన ఆనందమయ కాలాన్ని, పండి రాలటానికి సిద్ధంగ వున్న ఆకులు జీవిత సంధ్యను గుర్తు చేస్తున్నట్టుగ కన్పించాయి ఆ పండిన ఆకుల లానే, మనిషి జీవితం కూడ రాలిపోవటానికి కేవలం కాలమేనా కారణమయ్యేది ? అని తనలో తనే ప్రశ్నించుకుంటున్న కృష్ణారావుగారు "తాతయ్యా ! తాతయ్యా ! అమ్మ టిఫెన్‌కు రమ్మంటున్నది" అని పిలుస్తున్న మనుమరాలు శోభ పిలుపుకి ఉలిక్కిపడ్డారు శోభ ఎప్పుడూ పిలిచే పిలుపు అయినా ఈ రోజెందుకో క్రొత్తగా విన్పించింది ఆయనకి. "తాతయ్య", ... "తాతయ్య" ... నేను తాతయ్య నయ్యాను కదూ ! అనుకుంటు "పదమ్మా, శోభా !" అంటూ అనుసరించారు

టిఫెన్ తీసుకునేటప్పుడు శోభ వేసే ప్రశ్నలకు సమాధానాలిస్తూ ఆమె సందేహాలు తీరుస్తున్నారు. శోభ వేసిన ఒక ప్రశ్నకు, ఏదో ఆలోచిస్తున్న కృష్ణారావుగారు అన్య మనస్కంగ ఇంకేదో సమాధానం చెప్పారు. "అదేమిటి తాతయ్యా! ఇంతకు ముందు మరోలా అన్నావు కదా ?" అని శోభ నిలదీసి నప్పుడు కంగారుపడి "ఔనమ్మా, పరధ్యానంలో పొరపాటు చెప్పేసినట్లున్నాను; ఏమిటమ్మా; మళ్ళీ అడుగు" అంటు టిఫెన్ కానిచ్చేశారు. కాఫీ తాగేసి బయటికి వడుస్తున్న ఆయనకి వెనుక కోడలు సుధ "పాపా ! తాతగారిని ఎప్పుడూ ఏదో ఒకటి అడిగి విసిగిస్తావెందుకు ? పెద్దవారవు తున్నారు కదమ్మా, ఓపిక వుండదు" అంటున్న మాటలు వినిపించాయి. నేను పెద్దవాడినయ్యానా ? అనుకుంటు మళ్ళీ వచ్చి పడకకుర్చీలో కూర్చున్న ఆయనకి నిన్న కొడుకు కరుణాకర్ అన్న మాటలు గుర్తుకు వచ్చాయి

తను బ్యాంకు లోన్ల విషయం అడిగితే, "మీ కెందుకు నాన్నగారూ ! బ్యాంకు లోన్ల సంగతులు, టెలిఫోన్ బిల్స్ సంగతులు అన్నీ నేను చూసుకుంటాను కదా ! పెద్దతనంలో హాయిగా విశ్రాంతి తీసుకోండి" అనలేదూ ?

తనకు పెద్దతనం — విశ్రాంతి.

రిటైర్ అయినంత మాత్రాన విశ్రాంతి తీసుకోవలసినంత వయసు వచ్చేసిందా ? ఓపిక లేనంతటి పెద్దతనం ఒక్కసారిగ ఆవరించిందా ?

ఆఖరికి మాణిక్యం, తన భార్య బాధ్యతల్లో, సుఖాల్లో, తనతోపాటే సహజీవనం సాగించిన మాణిక్యం కూడా అలా అందేమిటి ?

నాల్గురోజుల క్రితం — రాత్రి ఎందుకో నిద్రపట్టక ప్రక్కమంచం వైపు చూస్తే, మాణిక్యం కూడ తనలాగే నిద్రపట్టక మంచంపై పొర్లుతున్నట్లు అర్ధమయింది. ఏదైనా కాలక్షేపపు కబుర్లు చెప్పుకుందామని మాణిక్యం మంచంపై కూర్చుంటే "ఏమిటండీ ! మంచినీళ్లేమయినా కావాలా?, అని అడిగింది. "అఖ్కర్లేదు మాణిక్యం, ఊరికే కూర్చున్నాను" అంటే ఏమండి మాణిక్యం—"ఊరికే కూర్చోవటమేమిటండీ.

ఉత్సాహంతో నాస్తి...

రిటైర్ అయి, ఇంత వయసు వచ్చి, 'హవ్వ' ముందు మీ మంచం మీదకి వెళ్ళిపోండి, ఏమైనా వుంటే తర్వాత చెప్తురుకాని ...'' అంది.

ఆ క్షణంలో నిజంగానే సిగ్గుతో చితికి పోయాడు తను. వెంటనే తన మంచంలోకి వచ్చేశాడు.

ఎన్నో సంవత్సరముల సహచర్యంతో, మరెవరితోటి వుండనంతటి సన్నిహితత్వం వున్న భార్యతో ఆత్మీయతతో, ఆపేక్షతో కబుర్లు చెప్పకోవటానికి ఒకవేళ, ఒకవయసు అంటు వుంటుందా ? శారీరకావసరం కోసమే నేను మాణిక్యం దగ్గరికి వెళ్ళానా ? ఇంతేనా నన్ను మాణిక్యం అర్థం చేసుకోగల్గింది ?

ఇంట్లో వ్యక్తులందరూ తనని శతవృద్ధంగా, విశ్రాంతి తీసుకోవలసిన వ్యక్తిగానే పరిగణిస్తున్నారు.

పరిచయస్తులు, బాగా తెలిసిన వారు, కనిపించి, ''రిటైర్ అయ్యారట కదా ? కోరినంత ఖాళీ. ఆ హర్రీ బర్రి జీవితానికి గుడ్‌బై కొట్టేశారు'' అంటున్నారు.

కాని తనకా జీవితమే హాయిగ వుండేదే ?! ఖాళీగా వుండాలని ఎప్పుడూ కోరుకోలేదే? !...

క్లబ్‌కెళ్తే ''ఏమండోయ్ రావుగారు, రిటైర్ అయ్యారట కదా ? కొడుకు ఇంజనీరు. కూతురికి పెళ్ళి చేసేశారు. ఇక హాయిగ, రాజాలా కాలుమీద కాలు వేసుకుని కూర్చోవచ్చు'' అన్నారు. కాలం వ్యర్థంగా గడపటమేనా?—రాజాలా కూర్చోవటమంటే? అది తన కిష్టంలేదే?

కృష్ణారావుగారిలా ఏవేవో ఆలోచనలతో సతమత మవుతుంటే ఆయనతో పాటే రిటైర్ అయిన ప్రకాశంగారు, మెట్లెక్కి వరండాలోకి వస్తూ ''ఏమిటోయ్ కృష్ణ పరమాత్మా! పరధ్యానంగ వున్నట్లున్నావు? ఎవరైనా వస్తే కూడ గమనించనంతటి ఆలోచన లేమిటోయ్?'' అన్నారు.

కృష్ణారావుగారు, ప్రకాశంగారు ఇద్దరూ ఒకేసారి, ఒకే స్కూల్లో ఉపాధ్యాయులుగ అడుగు పెట్టారు. సహోద్యోగులు, ఒకే వయసువారు కావటంతో ఆనాటి నుండి ఈనాటి వరకు స్నేహంగానే మసులు కుంటున్నారు

''ఛస్ ఓ గేమ్ వేద్దామా? ఏం తోచటం లేదోయ్'' అన్న ప్రకాశంగారి ప్రతిపాదనకు

> **రథం!**
>
> వధువు అధిరోహించిన
> రథానికి సారథి వరుడు...
> వివాహ తతంగంతో
> కదులుతుంది ఒక కొత్త జీవితరథం!
>
> —ఎన్. వి. ఆర్. సత్యనారాయణమూర్తి

''ఆ, అలాగే'' అంటూ లోపలికి వెళ్లి ఛస్ సరంజామా నంతటిని పట్టుకు వచ్చారు కృష్ణారావుగారు. ఇంతలో ''ఏమండి బాబాయిగారూ ! బాగున్నారా? స్నేహితులిద్దరూ ఒకేసారి రిటైర్ అయ్యారు ఇక హాయిగా కాలక్షేపం చెయ్యొచ్చు. ప్రస్తుతానికి బజ్జీలే మీ కాలక్షేపం'' అని నవ్వుతూ బజ్జీల ప్లేటు అక్కడ వుంచి వెళ్ళిపోయింది సుధ.

మిత్రులిద్దరూ కాసేపు ఉత్సాహంగానే ఆడారు. మరో గేమ్‌కు పావులు వుంచేలోపల, గుర్తొచ్చినట్టుగ ''ఏమోయ్ ప్రకాశం, మీవాడికీవూరుకి ట్రాన్స్‌ఫరైట్లేనా?'' అని అడిగారు కృష్ణారావుగారు.

''ఆ! ఆ! అయిందని మొన్ననేరాశాడోయ్. ఈ నెలాఖరుకు వచ్చేస్తారు ప్రస్తుతానికి నాకేబాధలు, బాధ్యతలు లేవోయ్ పెద్దవాడు కూడ ఇక్కడే సెటిల్ అయ్యాడా, ఇహ వీడు కూడా వచ్చేస్తాడు. పిల్లలు ప్రయోజకు లయ్యారు. మనమూ రిటైర్ అయ్యాము. వయసూ మీద పడుతున్నది. ''నాన్నగారూ! ఈ పెద్దతనంలో హాయిగా విశ్రాంతి తీసుకోండి'' అని వాళ్లంటున్నారు రెక్కలొస్తే వచ్చాయి కాని వాళ్ళ పకులు మాత్రం కాలేదు ఇహ మనకేం బాధోయ్? హాయిగ విశ్రాంతి తీసుకోవటమే మన పని...'' హాయిగా నవ్వేస్తూ అన్నారు ప్రకాశంగారు.

''కాని ప్రకాశం! విశ్రాంతి తీసుకోవలసినంతటి పెద్దతనం వచ్చేసిందంటావా మనకు? మరో ప్రయోజనకరమైన పనేదైనా చెయ్యలేమా?''

''చేస్తామా? చెయ్యలేమా? అని కాదోయ్ మనం ఆలోచించాల్సింది. చెయ్యాల్సినంత పెద్ద అవసర మేముందీ అని...'' తేల్చేశారు ప్రకాశం గారు.

''మంచిపన్లు చెయ్యటానికి అవసరాలు కూడ వుంటాయా ప్రకాశం? ఏమో నాకు

మాత్రం ఈ విశ్రాంతి బాధాకరంగానే వుంది."

"సర్లే నీ దెప్పుడూ వితండ వాదమేగా. ఊరందరిది ఒకదారైతే ఉలికి పిట్టది మరో దారట. అందరూ కొడుకులు సరిగాచూడటం లేదో అనో, కష్టం తప్పలేదురా భగవంతుడా అనో వాపోతుంటే నీవేమో ఇంకా ఏదో బాధ్యత నెత్తిన వేసుకోవాలనుకుంటున్నావు. సరె, సర్లే, ఐదయింది. క్లబ్ కెళ్దాం పద" అని బయలుదేర తీశారు ప్రకాశంగారు, కృష్ణారావుగారిని.

*　　*　　*

పోస్టులో వచ్చిన ఉత్తరాల్లో, సుమలత వస్తున్నట్లుగ వ్రాసిన ఉత్తరం చూసుకుని మహా సంతోషపడిపోయారు కృష్ణారావుగారు. ఇంటిల్లిపాదికి ఆనందంతో ఆ కబురు అంద చేశారు

సుమలత కృష్ణారావుగారి ఒక్కగానొక్క కుమార్తె వివాహమయి ఆనందకరమైన జీవితాన్ని అనుభవిస్తున్న అదృష్టవంతురాలు. ఎమ్ ఏ చదివిన ఉద్యోగిని.

సహజంగ తండ్రీ కూతుళ్ల మధ్య పెన వేసుకునే మమతా బంధం కంటె వారిద్దరి మధ్య గట్టి పడిన స్నేహ బంధం గొప్పది. ఒకరి విషయాలు మరొకరు, నిష్పక్షపాతంగా విమర్శనాత్మకంగ చర్చించుకోగల సంస్కార వంతులు. అందుకే కృష్ణారావుగారికి సుమలత ఆగమనవార్త అంతటి ఆనందం కల్గించింది.

*　　*　　*

సుమలతతో కుశల ప్రశ్నలు, పిచ్చాపాటి కబుర్లు అయ్యాక తనలో కలుగుతున్న బాధ నంత విప్పిచెప్పి చివరగా "సుమా! నేను, ప్రకాశం అంకుల్, ఇద్దరం ఒకే సిట్యుయేషన్‌లో వున్నాం కదా!? కాని, నాకు మాత్రమే ఈ ఆవేదన ఎందుకు కల్గుతున్న దంటావ్?" అని అడిగారు కృష్ణారావుగారు సుమలతను, పడకకుర్చీలో మరింత విశ్రాంతిగ పడుకుంటూ.

అలా ప్రశ్నిస్తున్న తండ్రి, సుమలత కళ్లకు, ఎంతో సాహిత్యాన్ని ఆకళింపుచేసుకుని చివరకు ఆల్ఫాబెట్స్ గుర్తుచేసుకోలేకపోయిన ప్రొఫెసర్‌లా కన్పించాడు.

తండ్రి ముఖంలోకి పరీక్షగా చూస్తూ "ఔను నాన్నగారు; మీకు పెద్దతనం వచ్చేసింది" అంది గంభీరంగా.


కూతురు ఇంకా ఏదో చెపుతుందని ఎదురు చూసిన కృష్ణారావుగారికి ఆశాభంగమైంది— గుర్తుగా నిట్టూర్పు విడిచారు.

"నాన్నగారూ! పెద్దతనం, వయసు మీరటం వంటి భావాలన్నీ మన మనసుల్లో నుండి పుట్టేవేనండి. రిటైర్ అయ్యారు కాబట్టి మీ వయసెంతో మీకు గుర్తుంది. అందరూ కూడా వాళ్ల సహజ ధోరణిలో మీ కదే గుర్తుచేసి విశ్రాంతి తీసుకోండి అంటున్నారు.

కాని, నాన్నగారూ! మనసులో ఉత్సాహం, చైతన్యం, ఏదైనా మంచిపని చేయాలనే తపన, శరీరారోగ్యం వున్నంతకాలం పెద్దతనం మన దరిదాపులకేరాదండి అయినా వృద్ధాప్యం ఒక శాపం కాదుగా నాన్నగారూ! ఒక జీవన పరిణామం మాత్రమే. గతించిన విలువయిన జీవితానికి, అనుభవాల పరిపక్వతకు నిదర్శనం మాత్రమే.

మీలో ఇంకా ఉత్సాహం, చైతన్యం ప్రవహిస్తున్నాయి. ఆరోగ్య లోపంలేదు, కాబట్టే అందరూ "మీకు వయసు మీరింది, విశ్రాంతి తీసుకోండి" అన్నప్పుడు మీకు బాధ కల్గుతున్నది.

ఎవరికి వారు శారీరక, మానసిక విశ్రాంతిని



ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

వేదముల విశిష్టత

భారతీయ వాఙ్మయంలో వేద వాఙ్మయం అతి ప్రాచీనమైనది. యుగయుగాల నుంచీ వస్తూ ఉన్నది. ఇతర వాఙ్మయాలకూ, దీనికి ఎంతో వ్యత్యాసం ఉన్నది ఇవి విని గ్రహించ వలసినవేకాని తక్కిన వాటివలె వ్రాతకు సాధ్యం కావు. అందువల్లనే వేదాలకు శ్రుతులనే పేరు వచ్చింది.

"ఆ మాటకు తిరుగులేదు" అనే అభిప్రాయాన్ని "వేదవాక్కు" అని చెప్పడం పరిపాటి. అందువల్ల వేదాలు ప్రభువు శాసించే రీతిని విధించేవేగాని హితాన్ని మృదుమార్గాన బోధించేవి కావు.

వేదాలను వ్రాసే పద్ధతి మొదటలేదు. తర్వాత తర్వాత తాళపత్రాల పయి ఎక్కించడం జరుగుతూ ఉండేది. ఇప్పుడు అచ్చుపడి కూడా వస్తున్నవి. అయితే మామూలుగా పుస్తకాలను చదివినట్లు వ్రాతలోగాని, ముద్రణలోగాని ఉన్న వేదాలను చదివితే ప్రయోజనం లేదు. వాటికి స్వరం ప్రధానం: స్వరయుక్తంగా ఉన్నప్పుడే అవి ప్రయోజన సహితాలై ఉంటాయి. వాటికి ఉదాత్త—అనుదాత్త— స్వరితాలని మూడు విధములైన స్వరాలుంటాయి. ఆ స్వరాలకు అచ్చులో గుర్తులు ఉంటాయి. కాని సస్వరంగా గురుముఖాన వేదాధ్యయనం చేసిన వారికి గాని, ఆ గుర్తులు ఉపయోగించవు.

మనకు సంగీత గ్రంథాలు ఉన్నవి. వాటిని చదువుకుంటే సంగీతం వస్తుందా? స రి గ మ ప ద ని- అనే సప్తస్వరాల ఆరోహణావరోహణలను గురు ముఖంగా నేర్చుకుంటేనే గాని గాన విద్య పట్టు పడదు గదా!

సంగీతంలో స్వరాలు తప్పిపోతే గానం మాధుర్యాన్ని కోలుపోయి కొంత కఠోరంగా వినపడుతుంది. వేదంలో స్వరం తప్పిపోతే అర్థమే మారిపోతుంది. అనర్థానికి దారి తీస్తుంది. వేదాధ్యయనం సంగీతంకంటే కూడా కష్ట సాధ్యం. నియమానుసారంగా—. సస్వరంగా వేద మంత్రాల అభ్యసనానికి చాలా ఏళ్లు పడుతుంది. కేవలం కంఠస్థం చేయడం వల్ల ప్రయోజనం ఉండదు పరిశుద్ధ మనస్సుతో సస్వరంగా వేదమంత్రాలను ఉచ్చరించిన యెడల మంత్ర నిర్దిష్టమైన ప్రయోజనం తప్పక నెరవేరుతుంది. ఆ పేర శ్రేయమైన వేదం యొక్క ప్రభావం గొప్పది.

కోరుకున్నప్పుడే నిజమయిన వృద్ధాప్యం వస్తుంది. దానికి వయసే ప్రత్యేక కారణం కాదు నాన్నగారూ!

ఇక ప్రకాశం అంకుల్ అంటారా? ఆయన మీలా ఆలోచించటం లేదు. చేసిన పన్లు చాలు; ఇక ఏ భాధ్యత నెత్తిన వేసుకోను అని నిర్ణయించుకున్నారు. కాబట్టే నిశ్చింతగా విశ్రాంతి తీసుకోదల్చుకున్నారు. మీ, మీ, అభిప్రాయాల్లో వున్న తేడాలే మీ మన స్తత్వాలను విప్పి చెపుతున్నవి కదండి.

అయినా నాన్నగారూ! మీరు ఎంతోమంది విద్యార్థులకు జ్ఞానాన్ని అందించారు ఇప్పుడు ఇంత చిన్న విషయాన్ని ఓ సమస్యగా నా ముందుంచారు. అందుకే మొదట "మీరు నిజంగానే పెద్దవారయ్యారు" అన్నాను.

అప్పట్లో మీరేదో వ్రాస్తుండేవారు కదండీ? దాన్నే కొనసాగించండి. మీ అనుభవాల

ఉత్సాహంతో నాస్తి...

ద్వారా, కొన్ని సమస్యలకు ఓ మంచిమార్గాన్ని ప్రజల కళ్లముందుంచండి, లేదా;

ఏ స్కూల్లో విద్యార్థులయినా, తగిన ఉపాధ్యాయుడు లేక బాధ పడుతుంటే, అక్కడ ఆనరరీ జాబ్ చెయ్యండి. మీరింకా పని చేయదల్చుకుంటే, ఇంటి విషయాల్లో మీర్బాధ్యతను అందరూ కోరుకుంటే, బయటి ప్రపంచంలో ఎన్నో మంచి పనులు మీ కళ్ల ముందు కదులుతాయి. మీ చేయూతను ఆశిస్తాయి" అంది సుమలత తండ్రికి నచ్చ చెప్తున్నట్లుగ.

ఇంతలో "లతా!" అని విన్పించిన తల్లి పిలుపుకు "అమ్మ ఎందుకో పిలుస్తున్నది నాన్నగారూ! మళ్లీ వస్తాను" అని లోపలికి వెళ్ళిపోయింది.

అవును సుమ మాటలు నూటికి నూరుపాళ్లు నిజం. ఈనిజం యింతకాలంగ నాకు తోచలేదేమిటి? నాకు నిజంగానే పెద్దతనం వచ్చేసిందా? అని తనలో తనే నవ్వుకున్నారు కృష్ణారావుగారు.

ఎదురుగా వున్న గులాబి చెట్టులో పండు బారిన ఆకులు ఆయనకిసారి రాలిపోయే ఆకుల్లా కన్పించలేదు.


ఆకుపచ్చని ఆకులకు తమ అనుభవాన్ని, పెద్దరికాన్ని, విప్పి చెపుతున్న అనుభవజ్ఞుల్లా కన్పించాయి.

ఇప్పుడవి ఆయనకు "జాతస్య మరణం ధ్రువం"కు సంకేతాలుగా కన్పించటం లేదు.

"ఉత్సాహంతో నాస్తి వృద్ధాప్యం" అన్న కొత్త అర్థాన్ని స్ఫురింప చేస్తున్నాయి.


AMCO

(గత సంచిక తరువాయి)



ఆ రోజు రవిచంద్ర ఆఫీసుకు వచ్చాడు వస్తూనే యం డి గారినుంచి పిలుపు వచ్చింది — ఆఫీసు విషయాలు లోకాభి రామాయణం మాట్లాడినాక, ఇబ్బందిగా రవిచంద్రవైపు చూస్తూ 'నీకో మాట చెప్పాలి — నీవేమి అనుకోవుకదా' అని అన్నాడు రవిచంద్ర మది ఇబ్బందిగా స్పందించింది తన ప్రేమాయణం ఈయనదాకా రాలేదు కదా అని అనుకున్నాడు పిల్లి కళ్ళు మూసుకుని దొంగతనంగా వచ్చిన వారింట్లో పాలు త్రాగుతూ తన్నెవ్వరూ చూడట్లేదు అని అనుకుంటుంది చిన్న చప్పుడుకు కూడా బెదిరిపోతుందికూడా చాలామంది చూచాయగా తమకు తెలుసు అన్నట్లుగా ద్వంద్వార్థాల మాటలు విసిరారు ఈయన తండ్రిలాంటివారు అంత గౌరవము ఉంది ఆయన మీద ఇక్కడికి తనను తీసుకువచ్చి — గౌరవ మర్యాదలతో సంపూర్ణ అధికారం తనకు ఇస్తూ ఆ సీట్లో కూర్చొబెట్టింది అతను

రవిచంద్ర బి యి అయితే, ఆంధ్రాలో వున్న ఇంజనీర్లల్లో సముద్రంలో నీటిబొట్టులా కలిసిపోయే వాడు కాని ఓ ప్రముఖ పత్రికకు ఎడిటర్‌గా, ప్రఖ్యాత రచయితగా ఆంధ్రా అంతటా తెలియ టానికి ఆయనే కారణము అందుకు ఆయనమీద గురువాత్సల్యత, భక్తి ఉన్నాయి సాహిత్య సంగతి ఏమిటి ? అందరూ ఏదో అంటున్నారు — నేను విన్నది నిజమేనా ? అని ఆయన అడిగితే తనేమి జవాబు చెప్పాలి ముఖాన్ని చాటు చేసుకోలేక చూపులు మరో వైపుకు త్రిప్పకున్నాడు "రవిచంద్రా! తప్పనిసరిగ నీకు చెప్పాల్సివచ్చింది — ఇందులో మన సంస్థ, పత్రికల బాగోగులు ఆధారపడి ఉన్నాయి." మాటలు వింటూ తప్పనిసరిగ ఆయనవైపు చూడ వలసి వచ్చింది అప్పడే ఆయన డ్రాయిరులోనుంచి ఒక పెద్ద కవరు తీసి రవిచంద్ర ముందుకు తోస్తూ "అది చూడు, చదువు బాగుంటె ఫరవా లేదు బాగాలేకపోయినా ఫరవాలేదు ఆ నవల వేయక తప్పదు. ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్ రికమెండేషన్‌తో వచ్చింది"

రవిచంద్ర నిట్టూర్పు బయటికి వచ్చింది ఇదా ఈయనగారి బాధ — వచ్చాను సాహిత్య గురించి అడుగుతాడని, గుమ్మడికాయల సామెత గుర్తుకువచ్చి పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయి రవిచంద్ర చిరునవ్వు మరో విధంగా అర్థం చేసుకుని ఆయన "మంత్రిగారి రికమెండేషన్‌కి విలువ ఇవ్వలేదు — ఆయన కేండిడేట్‌కు ఫస్టుప్రైజు ఇవ్వమంటే నీవు ఇవ్వలేదు ప్రైజు కాదుకదా సామాన్య ప్రచురణకు కూడా తీసుకోక పోటీ నిర్వర్తించినావు రాజకీయాలు సాహిత్యందాకా రానివ్వద్దని నీవు ఖచ్చితంగా చెప్పావు అప్పుడైతే నిజంగా విలువ ఉన్న కథకు అన్యాయం చేసినట్లు అవుతుందని వాదించావు— కాని ఇప్పుడీ నవల వేస్తే మనకేం నష్టం రాదుగా" అతను నవ్వాడు ఆ కవరు అందుకొని 'తప్పదా !' అన్నాడు 'తప్పదు !' "మన అదృష్టం బాగుండి బాగుంటె బాగుంటుంది లేదా! పాఠకులు కుళ్లిన టమాటాలు విసిరికొడతారు" (అలాంటి ఉత్తరాలు వ్రాస్తారు) అంతా పైవానిదే భారం అన్నట్లుగా పైకి చూచి చిరునవ్వుతో శలవు తీసుకుని వచ్చాడు హుషారుగా వచ్చాడు రవిచంద్ర వస్తూ సాహిత్య వైపు చూపుల విరిబాణాలు విసిరాడు — ఆ అడుగుల చప్పుడు ఎవ్వరూకూడా గుర్తించలేదు సాహిత్య ఆవైపు చూసింది— కళ్లు తళుక్కుమన్నాయి క్షణక్రితం చూచి మళ్లీ కనబడినా— అదే ఆనందం— ఆ కళ్లలో ఎప్పుడూ కనబడుతుంది సాహిత్య గుండె చప్పుడు ఎంత దూరంలో ఉన్నా తనకు వినిపిస్తుంది చిరునవ్వుతో ఆ అందగత్తె వైపు చూచాడు

దివిజకాంతలా కాంతులీనుతున్న ఆ స్త్రీ తన సొత్తు అందమే కాదు— తగిన సంస్కారం—శీలానికి విలువఇచ్చే గొప్పదయిన ఆడదానిగా కనిపిస్తుంది గొప్పింటిపిల్ల తనకోసం పడిచస్తుందంటే ఏ మగవాడి గుండె అయినా ఎన్‌లార్జ్ అవుతుంది— చిరుతలా తెలిగ్గా పోతున్న రవిచంద్రను చూస్తే శరీరం నీరై పోతుంది సాహిత్యకు మీసాలు లేని ఆ నోరు వంపులు తిరిగి, స్త్రీ పెదాలవలె మృదువుగా మెత్తగా ఉన్న అధరాలు తనకెప్పుడూ ఇష్టమే. ప్రతి అణువు తనకు కావాలి తనువు పునీతం కావాలి! ఎటో! ఎప్పుడు ? అహర్నిశలు ఇవే ఆలోచనలు ఆ చూపులు రవిచంద్ర వెంట నడిచి వెళ్ళాయి. రవిచంద్ర గోపీని రమ్మని పిలిచి ఆఫీసు గదిలోనికి వెళ్ళాడు. రాజారాం కూడా తన బ్యాగ్‌లో తెచ్చిన నవల క్రితం రాత్రి చికెన్ బిరియాని— మేక మెదడు తినిపించి — విస్కీ తాగించి— బీర్ బాటిల్ ప్యాక్ చేయించి — నవలను అందంగ అతని చేతికిచ్చి 'ఇది ఎలాగైనా ఖర్చు అయ్యేలా చూడండి రెమ్యూనరేషన్ మాకు అవసరం లేదు, ఇది ప్రచురిస్తే మళ్లీ మేక మెదడుతో డిన్నర్ ఇచ్చుకుంటాము' అని చెప్పినవారి నవలను ఎలా ఖర్చు చేయాలా అని ఆలోచిస్తూ ఆ నవల సంగతి రవిచంద్రకు చెప్పాలా లేక తన పెత్తనంతో మంచి నవలల్లో వేయాలా అని ఆలోచిస్తూ తను రవిచంద్ర వెనకాల వెళ్ళాడు రవిచంద్ర తను తెచ్చిన నవల చూడకుండానే గోపి ముందు వేసి — చదివి తప్పులు దిద్దు నీ ఇష్టం ఎలా దిద్దుతావో! మంత్లీ నవలల్లో వేసెయ్ అన్నాడు

"ఎలా ఉన్నా తోసేసే అనుభవం మన రాజా రాంగారికి ఉంది అనుభవజ్ఞులు" అంటూ గోపీ అన్నాడు "పాపాల భైరవుడ్ని నేనొక్కడ్నే దొరికాను ప్రతిదీ నా మీదకు తోసేస్తూ ఉంటారే! అలాగే పెద్దవాడ్ని, పిల్లల బరువు మోయక తప్పదు" అన్నాడు ఒకప్పుడు సినిమా పిచ్చిలా —ఇప్పుడు రచనల పిచ్చి పట్టుకుంది అందరికి ఎలాగయినా సరే అచ్చులో తమ రచనలు చూసుకోవాలి— కొంత మంది మరీ దిగజారిపోతున్నారు ఇందులో ఇంత గ్లామర్ ఏమిటో— రచనావ్యామోహం ఏమిటో! "

రవిచంద్ర భుజాలు ఎగురవేశాడు "మాకు వచ్చే ఉత్తరాలు చూస్తుంటె నాకు కథలు వ్రాయాలని ఉంది " తల గోక్కుంటూ అన్నాడు

"బాబ్బాబు అప్పడే కలం ముట్టుకోకు నవలల పోటీ జరిగిపోనీ" అన్నాడు రాజారాం

రవిచంద్ర నవ్వుతూ, వారి వారి పనులు వప్పజెప్పి — సాయంకాలం ఆఫీసుకు రానని చెప్పాడు

ఈ రోజు సాహిత్య ఎక్కడికి తీసుకుపొమ్మం టుందో ! రవి తలుస్తుండగా ఫోన్ వచ్చింది ఒంటిగంట అయింది అనుకుంటూ "హలో" అన్నాడు అవతల తియ్యగ నవ్వింది అభిమాని ఇంటికి వస్తున్నారా ? అంది 'సాయంకాలం ఏం ప్రోగ్రాం లేదుగా ' "ఈరోజు సాటర్‌డే టివిలో సినిమా వస్తుందిగా — మీ కిష్టమయిన హీరోయిన్ ఉంది" అంటూ లక్ష్మి నవ్వింది పెళ్ళయి పదేళ్ళు అయినా ఇప్పటికి ఆ నవ్వు మధురంగా ఉంటుంది "లక్ష్మి — మళ్ళీ నవ్వు వూ నా కిష్టమని నీకు తెలుసుగా "

"తీపి యిష్టమని ఎక్కువ తింటె వెగటు వేయదూ?" కిలకిల నవ్వులపూలు రాలినయి ఫోన్‌లో, లక్ష్మి ముద్దుగా చిన్నపిల్ల స్వరంలా — టీనేజ్ గర్ల్ అనుకోవచ్చు సాలోచనగా ఫోన్ వైపు చూస్తూ "నిజమా ? లక్ష్మి ప్రేమలో తీపి ఎక్కువయిం దేమో ? తనమీద ప్రేమతో అన్నింటికి రాజీ పడుతుంది ఆ ప్రేమ వెగటు వేసిందా ?" అని అనుకున్నాడు

* * *

పొద్దు ఏటవాలినప్పుడు అక్కడికి వచ్చారు. టాంక్‌బండ్ పార్కులో కూర్చున్నారు చెయ్యిచెయ్యి పట్టుకుని వళ్లు రాచుకుంటున్నట్లు కూర్చున్నారు నిశ్శబ్దంగా కళ్లలోకి చూస్తూ కూర్చున్నారు. తమని ఎవ్వరూ గమనించటం లేదనుకున్నప్పుడు సాహిత్య చేతి వ్రేళ్లను ఒక్కొక్కటి స్పర్శించి వదిలాడు ఆ చిన్ని చర్యకే సాహిత్య వళ్లు పులకించి

జరిగిన కథ— 7: రవిచంద్ర 'రచన' వార మాస పత్రికలో మేనేజింగ్ ఎడిటర్‌గా పనిచేస్తుంటాడు అతనికి పి.ఎ గా చేరిన సాహిత్య తన అభిమాన రచయిత రవిచంద్రను ఎంతగానో ప్రేమిస్తుంటుంది అతనికి పెళ్లయిందనీ, ఓ కొడుక్కి తండ్రి అనీ అతని ద్వారానే తెలుసుకొని విలపించిపోతుంది సాహిత్య తను పనిచేసే పత్రిక ప్రొప్రయిటర్ గోపాల్‌రావ్ కూతురని ఆయన ద్వారానే తెలుసుకొంటాడు రవిచంద్ర రవిచంద్రపై వున్న ప్రేమకొద్దీ తన సర్వస్వాన్ని అతనికి అర్పించడాన్కి సిద్ధపడిన సాహిత్యను చెడగొట్టడం అతనికి ఇష్టంలేదు ఆమెకు ఎంత దూరంగా వుండాలనుకుంటున్నాడో అంతగా దగ్గరవు తుంటాడు రవిచంద్ర



పోవటం— అతనికి తెలుస్తూనే ఉంది పిచ్చుకలు ఒకదాని ప్రక్కన ఒకటి జరుగుతూ గబుక్కున ఎగిరి తోకాతోకా రాచుకుని క్రిందికి దిగిపోయినట్లు అటూ ఇటూ జరుగుతూ ప్రయత్నంగానో అప్రయత్నంగానో తాకుతూ ఆ ఉద్రేకాన్ని దాచుకోవడానికి ప్రయత్నిస్తూ— తీయని బాధకు రవిచంద్ర దవడలు బిగపెట్టి—"మై గాడ్! సాహిత్యా, ఇలాంటివి నీకు తెలియవు— నీవేమి చెస్తున్నావో— నా మీద కోరిక నీపై స్లో. పాయిజన్‌లా కాస్త కాస్త చంపేస్తుంది ఈ కోరికను అణచుకోవడంలో నాకు నరాలు ఎలా దెబ్బతింటున్నాయో నీకు తెలిస్తే నన్నిలా వుద్రేకపరచవు ఇలా ఎంతోకాలం జీవించ లేను—" విసురుగా లేచి చిల్డ్రన్ పార్కునుంచి వచ్చి బయట బెంచీమీద కూర్చున్నాడు రవిచంద్ర కోపానికి ముందు బిత్తరపోయినా— గర్వంగా తనలో తాను సంతోషిస్తూ 'ఇతన్ని ఇలాగే పిచ్చివాణ్ణి చేయాలి తన ప్రేమతో అతణ్ణి కాల్చివేయాలి అప్పుడుగాని తనెలా అతనిపై అనురాగంతో కాలి పోతోందో— కరిగిపోతోందో తెలిసిరాదు ?

అతన్ని ఆనుకున్నట్లుగా కూర్చుని— తొడపై చెయ్యివేసి కొంటెగ చూచింది నన్ను ప్రొవోక్ చేయకు నీవే బాధపడతావు నేను మంచివాణ్ణికాదు సాహిత్యా! అన్నాడు మిర్రి మిర్రి చూస్తూ "ఇలా కోపం చేసుకుంటె తనపై పెత్తనం చేస్తే మాన్లీగా ఉండె మగవాడు భర్తగా కావాలనిపిస్తుంది తనపై ప్రేమతో కోర్కెతో కాలిపోతూ, కళ్ళలో చూపించగల ప్రేమికుడు, కాముకుడు తన ప్రియుడు కావాలని అనిపిస్తుంది" చేతులు వెనక్కివిరిచి వెనక తలపై పెట్టుకుని రవివైపే చూస్తుంది. చూపు తనపై నిలిచినా మనసు అక్కడ లేదని గ్రహించాడు పరిపక్వం చెందిన యవ్వనంతనలో పరుగుపెడుతుంది చంద్రోదయ సమయంలో అలలు ఎగిరెగిరి పడుతున్నట్లు నరాలు కదిలిపోతున్నాయి కళ్ళు గట్టిగా మూసుకున్నాడు లేత చేతులు కంఠాన్ని ధీమాగా అలంకరించాయి సుపరిచితమయిన, సుగంధమయిన పరిమళం తన ముక్కు పుటాలకు తగిలింది ఈ పరిమళం లక్ష్మీది గబుక్కున కళ్ళు తెరిచాడు ఎదురుగా ధీరజ్ ముఖంలోకి చూస్తున్నాడు "రాజా" అన్నాడు డాడీని ఆశ్చర్యపరచినందుకు ధీరజ్ నవ్వాడు అది పూర్తిగ లక్ష్మి నవ్వు. ఆ నవ్వు తనను పట్టి లాగుతుంది "నా ఫ్రెండ్‌తో వచ్చాను మన కారు చూచి నిన్ను వెదుకుతూ వచ్చాను భలె భలె" సి ఐ డిలా ఫోజు పెట్టి గర్వంగా నవ్వాడు వెధవ నవ్వు వీడూ అనిపించింది ఆ సమయంలో — విస్ఫారిత నేత్రాలతో చలనం లేనట్లు ఉండిపోయిన సాహిత్యను చూసి — "ఈ ఆంటీ ఎవ్వరు డాడీ ?" "నీ గర్ల్ ఫ్రెండా ?" కాన్వెంట్ చదువు వెలగబెట్టుతూన్న సుపుత్రుడు ప్రశ్నించాడు. ఏమి చెప్పాలో తెలియక సాహిత్య వైపు చూశాడు పట్టుబడిన దొంగలా అన్పించింది, ఆ చూడడం

సాహిత్య గబుక్కున లేచింది ఓ. కె బాయ్ అంటూ వెళ్ళిపోయింది. అటుగా పోతున్న ఆటో ఆపి ఎక్కింది వెనక్కుతిరిగి చూడకుండా వెళ్ళి పోయింది

కారులోనుంచి దిగిన తండ్రి, కొడుకులకు ఎదురేగింది ఆ ఇద్దర్నీ ఒకరిదగ్గిర ఒకర్ని చూస్తె కడుపు నిండిపోతుంది ఆ తృప్తి, ఆనందం, రెండు కళ్ళల్లో నింపుకున్నట్లు ఆ చూపులు చెప్తాయి ఇద్దరూ ఎక్కడ కలుసుకున్నారు? ధీరజ్, పరుగున అమ్మ దగ్గరకు వచ్చి — చేతులు పట్టుకుని — వూపేస్తూ "ఎవ్వరో ఆంటీ డాడీ దగ్గర కూచుంది ఆమె కూడా నీలాగే అందంగా ఉంది" వాడి మాటల్లో వాడి భావాలు గుప్పించి చెప్పలేక తికమక పడుతున్నాడు వాళ్ళు కూర్చున్న తీరులో ఏదో అనిపించింది, కాని వాడు అమ్మకు ఆ బాధను చెప్పలేకపోతున్నాడు డాడీ దగ్గర మరో అమ్మాయిని చూసి ఈర్ష్యపడుతున్నాడు అని గ్రహించి — వాడిని ముద్దుగా ఎత్తుకోబోయి, ఎత్తుకోలేక దించేసి — ముద్దు పెట్టుకుంటూ దగ్గరకు కుచ్చెళ్ళలోకి తీసుకుంటూ "రాజా! నీ ప్రశ్నలతో కోడలుపిల్లను చంపేస్తావురా" అంది మురిపెంగా "కోడలుపిల్లా!

ఎవరమ్మా" అన్నాడు అమాయకంగా వాడి మాటలకు లక్ష్మితోబాటు రవిచంద్ర నవ్వాడు ఆ సమయంలో నవ్వు రాకపోయినా నవ్వాడు. సాహిత్య రాజాను చూసి తనను చూసిన విధం మరిచిపోలేక పోతున్నాడు రాత్రి నిద్రపోయేముందు రవిచంద్ర "లక్ష్మి" అని మెల్లగా పిలిచాడు. కావలించుకుని పడుకున్న లక్ష్మి "వూ." అంది మత్తుగ "రాజా చెప్పిన ఆమె ఎవ్వరు! అక్కడ ఎందుకు కూర్చున్నారు ? అని అడగలేదే !" అడిగాడు ఉండబట్టలేక లక్ష్మినుంచి వెంటనే జవాబు రాలేదు నిద్రపోతోందని అనుకున్నాడు. కాని నిద్రలోనే "చెప్పేది ఏదయినా ఉంటే మీరే చెప్పుతారుగా " అంది ఆ మాట నిజమే. తాను చెప్పుతాడు ఎందరో ఆడవాళ్ళు, మగవారు, పిల్లలు తనలోని రచయిత కోసం వెతుకుతూ వస్తారు వారికున్న సమస్యలు చెప్పుతారు కొందరు మరికొ దరు అతడికి ఆత్మీయుడిలా కష్టాలు చెప్పు కుంటారు ఎవ్వరికి చెప్పుకోలేనిది. తమలో దాచుకో లేనిది అతనికి చెప్పేస్తుంటారు లోకంలో ఇంత అన్యాయం ఉంది— అక్రమం ఉంది ఇలాంటివారు ఉంటారని ప్రపంచానికి చెప్పి కధగా వ్రాయండి అని కోరుకుంటారు ఇది వాస్తవం అని చెప్పినా ఎవ్వరూ నమ్మరు పదిహేను సంవత్సరాల పసికందు ఏడ్చుకుంటూ చెప్పిన మాట 'నన్ను రేప్ చేసాడు సార్ ఎవ్వరోకాదు తాగిన మత్తులో అమానుషంగా అనుభవించినది ఎవ్వరోకాదు నా కన్న తండ్రి తాగుడులో నశించిపోతూ, తన కన్నవాళ్లని, భార్యను ఎలా నరకంలోకి దింతున్నారో, చంపేస్తున్నారో వ్రాయండి సార్ తాగిన వాళ్ళని నిలువునా చీరెయ్యాలి కాల్చి వేయాలి అలాంటి రూల్ రావాలి అప్పడే మనదేశం బాగుపడుతుంది' అని చెప్పుతున్న దైవోపహతులున్నారు. ప్రేమ, ఆకర్షణ కోరిక—

'మా ప్రక్కఇంట్లో స్వంతఅన్నా,చెల్లి ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు' అని వచ్చిన కాలేజి అమ్మాయిలున్నారు. గుడిలో ఫాదర్ దగ్గర తప్పులను ఒప్పుకొని ప్రాయశ్చిత్తం చేయమని కోరుకున్న స్త్రీ పురుషులు ఏకాంతంలో తనతో మాట్లాడడానికి వస్తారని, ఆ విషయాలన్ని తన అర్ధాంగికి చెప్పి బాధను పంచుకునేవాడు. ఆ విషయాల నుంచి ఆడవాళ్ళు, అలంకరణలు, అల్లికలు. క్రొత్తవంటకాలనుంచి తను కాలేజీలో ఎలా అమ్మాయిల వెంటబడింది, ఎవ్వరెవ్వరిని ప్రేమించింది, ప్రేమించబోతే ఎలా ఎదురుతిరిగింది ఇవన్ని చెప్పి నవ్వించేవావాడు ధర్మపత్ని దగ్గర ఏది దాచేవాడు కాదు. అన్ని నవ్వుతూ వినేది అవన్నీ నిద్రలో మరిచిపోయేది లక్ష్మి. అలాగే తన మీద నమ్మకం ఉంది అట్లాగే నిద్రపోయింది. చిన్నవాడు గ్రహించి చెప్పబోయినంత కూడా గ్రహించలేదు తనమీద లక్ష్మికి ఎంత నమ్మకం వుందో తెలుసుకుని చలించిపోయాడు బిగ్గరగా ఏడవాలని అనిపించేది— వస్తున్న ఏడుపును బిగపెట్టి లక్ష్మిని గాఢంగా హత్తుకున్నాడు మత్తుగా మూలుగుతూ నిద్రలో నవ్వుతూ భర్త కడుపుకు హత్తుకుపోయింది ఆద మరచిన నిద్రలో మునిగిపోయింది


* * *


ప్రొద్దు పడమటికి వాలింది. పశ్చిమ దిక్పాలకుడు వరుణుడు వచ్చి తన పట్టణానికి శ్రీర్హావతిని ఒకసారి వచ్చి పొమ్మన్నాడు (ఇద్దరూ తోడుదొంగలు ఇద్దరు ఊర్వశి అందానికి మోజు పడ్డవారె). ఆ సమయం కాలేదు ఎలా రాను అన్నాడు మంత్రిగారు తలుచుకుంటే రూల్సు మార్చేస్తాడు సీటు రావాలనుకుంటె పంఖ్య పెంచ గలడు, ప్రమోషన్ ఇవ్వాలనుకుంటె పోస్టులు పెంచినట్లు. అప్పటికప్పుడు మేఘోదయం అయింది శ్రావణ మేఘాలు – పరుగున వచ్చి సూర్యుడ్ని కట్టేశాయి పని ఎగగొట్టి క్రికెట్ మాచ్‌కి వెళ్ళే ఉద్యోగిలా – సూర్యుడు మెలిమెల్లిగా చీకటిలోకి తప్పుకున్నాడు


గవాక్షం నుంచి వచ్చిన తోటగాలి చిరుజల్లును చల్లగా సాహిత్య చెంపకు కొట్టిపోయింది. తలత్రిప్పి బయటకు చూచింది సూర్యుడ క్రుంగిపోయాడు ఇంకా చీకటి పడలేదు తనపై పడుతున్న వర్షానికి భూదేవి చల్లబడుతోంది కాని – తన కడుపులో మంట చల్లారదు, అని అనుకుంది. రవిచంద్రపై తనకు కోపం రావడం ఇది రెండవసారి మొదటిసారి రవికి పెళ్ళి అయిందని తెలిసినప్పుడు – కోపం వచ్చింది. రవి ముఖాన్ని మరోసారి చూడకూడదనుకుని ఒట్టు పెట్టుకుంది నీటిమీద వ్రాతలా ఆ కోపం చెదిరిపోయింది రవిచంద్ర కుదురుగ ఉండలేడనుకుంది. రవిచంద్ర కొడుకును చూచినప్పుడు మళ్ళీ కోపం చెలరేగింది. పెళ్ళయి పది సంవత్సరాలయితే పిల్లలు ఉండరా ' తన కోపానికి కారణం లేదు రవిని ఏ విధంగా తను నిందించగలదు పెళ్ళి కాలేదని తన్ను మభ్యపెట్టలేదు తనంతట తను రవిని కోరుకున్నా— నిగ్రహాన్ని చూపించాడు తిట్టి దూషించడానికి తప్పు దొరకలేదు అందుకే మహా చిరాకుగా ఉంది ఒక్క రవిచంద్ర పైనేకాదు మగవాళ్లందరిమీద అసహ్యం వేసింది రవిచంద్రని కాదని మరొకరిని తను ప్రేమించలేదు ప్రేమించినా తాను పెళ్లి చేసుకోలేదు తనకు కావలసిన రవిచంద్రను తన కొంగున కట్టేసుకోవాలి ఆడదాని అందానికి, సోయగాలకు లొంగని మగాడు ఉంటాడా– బ్రహ్మకు రతిని చూస్తే రిమ్మతెగులు కలిగింది—తన అందంతో యవ్వనంతో అతన్ని రెచ్చగొట్టాలి దొరకక తిప్పనుపెట్టి పిచ్చిగా తాను కావాలని కోరుకునేలా చేయాలి— కోరిక తీరక పిచ్చివాడై పోవాలి ప్రేమకోసం రాజ్యాలనే వదులుకున్నారు. మరెందరో భార్యా, పిల్లల్ని వదిలి వేసినవారున్నారు నా కోసం అతని భార్యను వదిలేయలేడా— అయినా డైవర్స్ ఇస్తాడు కావాలంటే ఎంత డబ్బు అయినా సరే ఇస్తుంది రవిచంద్రను తన సందిట్లో బంధిస్తుంది కావలసినంత ప్రేమిస్తుంది కామిస్తుంది తన సర్వస్వాన్ని అర్పిస్తుంది. ఏవిధంగా నయినా సరే రవిని తన వాడిని చేసుకోవాలి మనస్సు తొందరపడసాగింది


* * *

సెలవురోజు సెలవురోజు వస్తే లక్ష్మికి రెండు చేతులనిండా పని ఉంటుంది రవిచంద్ర–ధీరజ్ ప్రతి దానికి పోటీపడుతూ అల్లరిచేస్తారు ఇద్దర్నిసముదాయించేటప్పటికి తనపని అయిపోతుతోంది ఇద్దరికీ తను కావాలి— రవిచంద్రకు తలకు నూనె అంటించి స్నానానికి రెడీ అవుతుంటే— ప్రక్కనే వచ్చి కూర్చుంటాడు ధీరజ్ చిన్నవాడ్ని నాకు ముందు పోయాలి అంటాడు "రాజా ! ప్రక్కింటికి వెళ్ళి ఇంచక్కా ఆడుకోరాదు— నాకు సెలవురోజు వీడిని ట్యూషన్‌కి పంపాలి లక్ష్మి" అంటాడు. 'డాడీ మీకు అమ్మ ఉంటే బాగుండేది' అని ఒక్కోసారి డాడీని చూసి జాలి పడతాడు ధీరజ్, తనను అమ్మ సపోర్ట్ చేసినప్పుడు, చిన్నవాడితో మీకేమిటి ! అని డాడీని వూరుకో పెట్టినప్పుడు "అరేయ్ తల్లీ తండ్రీలేని అనాధను— ప్రేమతో చోటివ్వరా!" అని కొడుకుని బతిమలాడుకొంటూంటే









లక్ష్మి వచ్చే నవ్వును ఆపుకొంటుంది 'పాపం డాడీకి చోటు ఇద్దామా' అంటుంది "వీడి అంతస్థు దించాలంటే ఒక్కటే మార్గం లక్ష్మి పాపాయిని ఇవ్వు చిన్న పాపలతో ఆడుకోవాలని ఉంది నేను ఫారిన్ నుంచి తిరిగి వచ్చినప్పుడు నా విరోధిలా "అమ్మా వీడెవ్వడు!" అని వురిమి చూస్తాడా నన్ను వీడు"

లక్ష్మి పక పక నవ్వుతుంది. ఆ మాటకు ధీరజ్ రవిచంద్ర పొట్టపై కాలువేసి "డాడీ ఇంకా ఏమి చేశాను" అంటూ వాడి ముచ్చట్లు చెప్పమంటాడు "నీ లీలలు ఒకటా, రెండా, చెప్పితే తెల్లారిపోతుంది—" అంటూ అలాగ సెలవురోజు ఇంట్లో ఆనందంగా కొడుకుతో గిల్లి కజ్జాలు పెట్టుకుంటూ ఆనందంగ గడిపేస్తాడు రవిచంద్ర మధ్యాహ్నం బాగా భోజనం చేసి పడక గదిలోకి వచ్చారు "డాడీ కథ చెప్పవూ!" "కథ కంచికి పోయింది కాని భుక్తాయాసం తీర్చుకో పడుకుని" "డాడీ నువ్వు కథలు బాగా వ్రాస్తావని మా మేడమ్ చెప్పింది— నీ పుస్తకాలు తెమ్మంది కూడా" నిద్రపో కాస్సేపు సినిమాకి వెళ్దాం' అని సరిగ్గా పడుకోబెట్టి లక్ష్మి తను పడుకుని క్రొత్తగా విడుదల అయిన రవిచంద్ర నవల చదువసాగింది నవారుకుర్చీలో రవిచంద్ర కూర్చుని లెటర్‌పాడ్ తీసాడు ఎప్పటి నుంచో వాయిదా వేస్తూ వచ్చిన ఉత్తరాలు ఆ రోజయినా వ్రాయాలనుకున్నాడు పంటి క్రింద రాయి పడ్డట్టు — లక్ష్మి దవడ పట్టుకుని — బాధపడే విధం చూపి ప్రశ్నార్థకంగా "ఏమిటి నీ బాధ" అన్నట్లుగా చూశాడు ఈ నవలలో బోలెడన్ని అచ్చు తప్పులున్నాయి హాయిగా చదువుకుంటూపోతుంటె ప్రింటింగ్ మిస్టేక్ ఉంది చూశారు అది పంటిక్రింద రాయి పడినంత నొప్పిని కలిగిస్తుంది ఒక్కొక్కసారి అర్థాలే మారిపోతాయి" అంటూ "అయ్యో! ఇదేమిటండీ. కథ ఎగిరిపోయింది పేజీలు మారి పోయాయి" అంటూ గబగబ అటూ ఇటూ త్రిప్పింది — "అయ్యో రామా" అంది (చిన్నప్పుడు "అయ్యో రామా" అంటూ పలకడం చేతకాని ధీరజ్ 'అయ్యో నామా' అనేవాడు) "ఇలా పేజీలు నవలలో మిస్ అయితే 15, 20 రు పెట్టి కొన్న పాఠకుల గతేంటి వారి మనస్సు ఎలా ఉంటుందో ఊహించారా!" "ఆ! బూతులు తిట్టిపోస్తారు" అని నవ్వుతూ ఉత్తరాలు వ్రాసుకుంటూంటె "అది పబ్లిషర్ తప్పు అని వాళ్ళకేం తెలుస్తుంది. రచయిత ఇలా వ్రాసాడేంటి" అని అర్థం లేకుండా అనుకుంటారు నేను ముందు చదివాను కాబట్టి నాకు తెలిసింది అంతంత ఖరీదు పెట్టి పుస్తకాలు అమ్మే వాళ్ళు జాగ్రత్తగా అన్ని చూచుకోవాలి కదా! 'మీ పబ్లిషర్‌కి వ్రాయండి' "జీ హుజూర్" అన్నాడు అంతలో కాలింగ్ బెల్ ఎవరో రింగ్ చేసారు

"సంబడీ రింగింగ్ ద బెల్! యస్ సంబడీ వాకింగ్ ఎట్ ద డోర్! డు మి ఎ ఫేవర్ వోపన్ ద డోర్" ధీరజ్ డాడీవైపు చూసి పాట పాడాడు రవిచంద్ర నవ్వకుండ ఉండలేక పోయాడు ఎదురుగ సాహిత్య నిల్చొని ఉంది బాంబెడయింగ్ లుంగీ, వదులుగా చొక్కా, తలస్నానం చేసిన జుట్టు చెదిరి నుదుటిమీద పడుతుంటె ఉన్నతోద్యోగిలాకాక కాలేజీ కుర్రాడిలా ఉన్నాడు ముఖంలో నవ్వు, కళ్లలో సంతోషం ఈ రవిచంద్ర కొత్తగా ఉన్నాడు తన ఇంట్లో ఇలా వుంటాడా రవీ! కళ్ళు పైకెత్తి ఆసక్తిగా చూస్తుంటె ఇంటిముందు ప్రత్యక్షమైన సాహిత్యను అంతే ఆశ్చర్యంగా చూసాడు అనుకోకుండ సాహిత్యను చూసినందుకు సంతోషంగా ఉంది తన ఇంటికి వచ్చినందుకు యింకా సంతోషంగా ఉంది. ఆ సంతోషం మనస్సులో ఎంతోసేపు నిలువ లేదు. భీతిగా, పిరికిగా గుండె కొట్టుకుంటూంటె "సాహిత్యా" అన్నాడు

ఆ ప్రక్కనే నిలుచున్న గోపి ముందుకు వచ్చాడు గోపి వెనుకవున్న కమల కనబడింది "నమస్కారం, లోపలికి రానివ్వరా" అని నవ్వాడు గోపి. అప్పుడుగాని తలుపులు బార్లాతీసి "రండి, రండి" అంటూ డ్రాయింగ్ రూంలోకి వారిని తీసుకవెళ్లాడు కూర్చోండి అన్నదాకా ఎవ్వరూ కూర్చోలేదు "సారీసర్! సెలవురోజు మిమ్మల్ని డిస్టర్బ్ చేశాము మీరు పిలువకపోయినా మేము వచ్చాం" అంటూ కమల అంది— "ప్రఖ్యాత రచయిత పతిగారిని ఇంటర్వ్యూ చేయలేదు సార్" సాహిత్య ఏమి మాట్లాడలేదు మౌనంగా గదిని పరికిస్తూంది గోడపై ఉన్న చిత్రం అందరిని ఆకర్షించింది పొడుగు జుట్టుగల అందమయిన యువతి కొడుకుని ఎత్తుకుంది తల్లిప్రేమ అంతా ఆ కళ్ళలో చూపించి ధన్యుడైనాడు చిత్రకారుడు అని తలచి కొడుకు చేతుల్లోనుంచి ముందుకు వంగి తల్లిని ముద్దు పెట్టుకోబోతున్నాడు మున్నాలా చుట్టుకుని ఉన్న కొడుకుపై ముద్దాడి గమ్మత్తుగా ముందుకు సాగిపోతున్నాయి. సాహిత్య దీర్ఘంగా చూస్తున్న చిత్రం తక్కిన వాళ్ళని ఆకర్షించింది "ఆ చిత్రకారుడు ఎవ్వరో సార్" అంటూ అక్కడికి వెళ్ళి ఫ్రేములోకి చూశాడు గోపి "రవిచంద్ర" అని పైకి చదివి నమ్మలేనట్లు 'సార్' ఈ రవిచంద్ర మీరేనా సార్ అన్నాడు" జవాబుగా చిరునవ్వు నవ్వాడు రవిచంద్ర కర్టెన్ కదిలింది ఎవ్వరో వస్తున్నారని అటు చూశారు సాహిత్య, కమల రవిచంద్ర భార్యను చూడాలనే వారికి ఆత్రంగా ఉంది కర్టెన్ కదిలిందేకాని ఎవ్వరూ ఇవతలకి రాలేదు 'రాజా' ఇలారా అంటూ పిలిచాడు కర్టెన్ తొలగింది తెల్లని ముఖం కనిపించింది "ధీరజ్" వాళ్ళమ్మ కొడుకు అంటూ పరిచయం చేశాడు అక్కడనుంచి నమస్కారం చేశాడు 'లక్ష్మి'ని రమ్మను అని చెప్పాడు వాడు పరిగెత్తి పోయాడు వెళ్ళి, 'అమ్మా! ఆ రోజు డాడీ దగ్గిర కూర్చుని ఉంది ఆ ఆంటీ మరొక ఆంటీ, అంకుల్ వచ్చారు 'నీవు పడుకో', అని ధీరజ్‌కు చెప్పి — తల ఆరబెట్టుకుంటూ వదిలేసిన జుట్టును ముడిగా వేస్తుంటే 'వ్వాహు! అలా వదిలేయ్' అని ఇంగ్లీషులో అన్నాడు కొడుకువైపు మురిపెంగా చూస్తూ — డాడీతో వైరమయినా అతని బుద్ధులు పుణికి పుచ్చుకున్నాడు 'లక్ష్మి! నీ భుజాలు తెల్లగా మెరుస్తూ అందంగా ఉంటాయి — స్లీవ్‌లెస్ బ్లౌజు సరిపోతుంది' అని వేసుకునేదాక ఊరుకోలేదు తండ్రి వేయించిన జాకెట్ కొడుకుకు నచ్చలేదు భుజాలు తడుముకుంటూ కొంగులో ముఖం దాచుకుంటూ "అమ్మా ఈ బ్లౌజు తీసెయ్యి" అన్నాడు

నవ్వు దాచుకుంటూ 'నాకు సూట్ కాలేదా' అని అంది.

"బాగానే ఉంది కాని నాకు ఇష్టంగా లేదు" అంటూ పైటచెంగు భుజంచుట్టూ కప్పుతూ అన్నాడు అలాగే కొడుకు లిప్‌స్టిక్ వేసుకోవడానికి ఒప్పుకుంటె రవిచంద్రకు ఇష్టం కాదు 'నీ అధరామృతం కల్తీ అవుతుంది వద్దు' అంటాడు అలా ఆ ఇద్దరితో వేగడం పదిమందికి జవాబు చెప్పినంత!

(ఇంకా వుంది)



LAKSHMI PUBS

వారఫలం

17-12-1982 శుక్రవారం మొదలు 23-12-1982 గురువారం వరకు

మేషం:

గ్రహచారంలో చిన్న చిన్నమార్పులు మీరాశికి చెందినవి కల్పిస్తున్నాయి. ప్రజా రంగంలో మేలు చేకూరుటకు, నూతనంగా ఏదైనా ప్రయత్నం ప్రారంభించుటకు అంటే నూతన వ్యాపారానికి అనుకూలం. స్త్రీలకు: వస్త్రాభరణ, నగల సేకరణకు అనుకూలం. అభివృద్ధి సూచక వారమే.

వృషభం:

ఆదాయం ఎలా వృద్ధి చెందుతుంది?' ఎప్పటిలాగే ఉన్నట్లు అనిపిస్తుందే' అని అనుకోవటమే గాని ముఖ్యరంగాలలో అభివృద్ధి, కళారంగంలో వృద్ధి రాజకీయంగా ఒక మెట్టు ఎక్కుటకు అవకాశం లభ్యం. స్త్రీలకు: నూతనంగా ఏదైనా ఉద్యోగం ఫలించుట కొందరికు, విందు, వినోదాలలో పాల్గొనుట కొందరికు అనుకూలం.

మిథునం:

దివ్యమైన మార్పు, లాభదాయకం, అనుకూలదాయకం, వృత్తియందు అభివృద్ధిదాయకం, అప్రయత్న ధనాదాయానికి చాల మందికి అనుకూలత గలదు. స్త్రీలకు: పూర్వ పరిచితులు, బంధువులు, ఆత్మీయులు ఒకానొక విషయంలో సహాయ పడనున్నారు. గ్రహించి, లాభంపొందండి.

కర్కాటకం:

చాల రోజుల క్రితం వృత్తి ఉద్యోగాలలో చేసిన ప్రయత్నాలు ఈ వారంలో ఫలదాయకాలు కాగలవు. అయితే ఒక్కమాట, ఎవరు హితం చేయనున్నారు, ఎవరు ఇబ్బందిపెట్ట ప్రయత్నిస్తారో గమనించి మెలగటం మీ కనీస ధర్మం. స్థిర చరాస్తుల విషయంలో శ్రద్ధ అవసరం స్త్రీలకు: సర్వ విధాలా అభివృద్ధిదాయక వారమే

సింహం:

నూతన మార్గాల ధన లబ్ధికి అవకాశం ఉన్నది. పెద్దలవలనగాని, అధికారుల వలనగాని, వ్యాపార రీత్యాగాని, మధ్యవర్తిత్వ వ్యవహార రీత్యాగాని మీకు లాభించే వారమే. స్త్రీలకు: సాహితీ రంగంలో, సాంఘికంగా లాభించే మార్గం, సదవకాశాలు లభించే మార్గం గలదు.

కన్య:

దాయాదుల మూలాన కొందరకు, శత్రువర్గీయుల మూలాన కొందరకు, వ్యాపారంలో కొందరికి ఇబ్బందులుండగలవు. ఒకానొక గృహ వ్యవహారంలో నిరుత్సాహత ఏర్పడుతుంది స్త్రీలకు: గృహసంబంధమైన చికాకులు, ఉద్యోగమందు అననుకూలత ఏర్పడనున్నది. గ్రహం

తుల:

దూర ప్రయాణానుకూలత, ఒకవేళ విదేశ పర్యటనకు కొందరికు అవకాశం ఉన్నది. స్వయంగా ఒకానొక విషయంలో పరిష్కరించుకొని, ఆనందింపగలరు బంధువుల మూలకంగా సహాయ సంపత్తులు అందగలవు. స్త్రీలకు: అధిక ధన లబ్ధి, ఆరోగ్యంలో పెంపు సమకూరుతుంది

వృశ్చికం:

మాటకు విలువ పెరగటం, మరియాద పెరిగే సంభవాలు కనిపించటం, సభా గౌరవం, పత్రికా గౌరవానికి అవకాశాలుంటాయి. శుభకార్యాలు చాలు ఫలించటం కొందరు గమనింపగలరు స్త్రీలకు: విలువగల వస్తు సేకరణకు అవకాశం, అప్రయత్న ధన లాభానికి అవకాశం గల వారం

ధనుస్సు:

ఏదోఒక వ్యవహారంలో మీ మాటకే ఆమోద ముద్ర పడుతుంది. అధికారులవలన జరుగవలసిన పనులు సులభంగా, సుగమంగా నెరవేరగలవు. రాజకీయంగా కొందరు నూతన పరిణామాలు తమకు అనుకూలంగా పరిణమించగలవని నమ్మనున్నారు స్త్రీలకు: ఏదో మంచి మాట వినటం, గౌరవ ప్రతిపత్తికి అవకాశం గల వారం

మకరం:

సభా గౌరవం, పత్రికా మూలకగౌరవం, సాహితీ రంగంలో సదవకాశాలు లభింపనున్నాయి. అధికారవర్గం మీకు అనుకూలంగా ఉండబోలదు. రాజకీయంగా అంతో ఇంతో మేలు కూడ సమకూరటం నిశ్చయం స్త్రీలకు: బంధు మూలక చికాకులుండగలవు.

కుంభం:

నూతనాంశాలు గ్రహింపనున్నారు నూతన మిత్రుల సమాగమం చెప్పదగిన అంశం. సభాగౌరవం, రాజకీయంగా మేలు, వ్యాపారంలో నూతనావకాశాలు లభించటం వార ముఖ్య ఫలం స్త్రీలకు: రాబడియందు, విద్యాజ్ఞానయందు, రచనావిధానమందు అభివృద్ధి కనిపిస్తుంది

మీనం:

మీ తాలూకు వ్యక్తులు మీకు వ్యతిరేకంగా పరిణమించనున్నారు అనవసరంగా అపనిందలు నెత్తి కెక్కగలవు. ప్రత్యర్థివర్గం తల యెత్త గలదు. రాజకీయపు ఎత్తులు మీకు ఫలదాయకాలు కావు స్త్రీలకు: చేసిన పనులే మరలా చేయవలసిన సంఘటన లుంటాయి. అవసరాలకు చాలినంత రాబడి రాకపోవచ్చు.

పెద్ద కథ ప్రారంభం

ఇది సంధ్యా సమయం

నందం రామారావు



సాయంత్రం సుజాత ఇంటికొచ్చేసరికి, ఇంటి ముందు కామేశ్వరరావుగారి కారు ఆగివుంది

ఆ కారుని చూసి సుజాత సంతోషంగా - 'డాక్టర్‌గారు వచ్చినట్టున్నారు వారిని చూసి చాలా రోజులయింది' అని అనుకుంటూ గబగబా మెట్లెక్కి లోపలకొచ్చింది

హాల్లో కామేశ్వరరావుగారూ, మరో యువకుడూ కన్పించారు డాక్టర్‌గారిఫి పలుకరించబోయేదల్లా క్రొత్త వ్యక్తిని చూసి ఆగిపోయింది సుజాత తలొంచుకుని మెల్లగా లోపల కెళ్ళబోయింది

ఇంతలో కామేశ్వరరావుగారు – ''సుజాతా!'' అని పిలవడంతో ఆగి వెనక్కితిరిగి చూసింది

''సుజాతా! ఏవిటమ్మా అలా మాట్లాడకుండా వెళ్ళిపోతున్నావ్ నన్ను మర్చిపోయావా?'' అని అడిగారాయన నవ్వుతూ.

ఆ మాటకి ఏం సమాధానం చెప్పాలో తోచక– ''అబ్బే! లేదండి'' అంటూ ఆ యువకుడివేపు చూసింది

సుజాత భావాన్ని గ్రహించిన ఆయన – ''ఓ! అదా విషయం'' అంటూ నవ్వి –

''ఇతడేం పరాయివాడు కాడమ్మా మా అబ్బాయి శ్రీనివాస్ క్రిందటి నెలలోనే హౌస్ సర్జన్సీ పూర్తయింది ప్రస్తుతం నా దగ్గర అసిస్టెంట్‌గా వుంటున్నాడు'' అని శ్రీనివాస్‌వేపు తిరిగి –

''ఈ అమ్మాయి సుజాత శేషగిరి రెండో కూతురు. బ్యాంక్‌లో పనిచేస్తోంది'' అంటూ పరస్పరం పరిచయం చేశారు.

సుజాత నమస్కారం చేసింది.

శ్రీనివాస్‌కూడా నవ్వుతూ – ''నమస్కారం'' అన్నాడు

''ఇప్పుడే వస్తానండీ!'' అంటూ సుజాత సరాసరి వంటింట్లో కెళ్ళింది.

వంటింట్లో జయ కిరసనాయిలు స్టౌ ముందు కూర్చుని 'టిఫిన్' చేసే ప్రయత్నంలో వుంది

అది చూసి సుజాత – ''ఏమిటక్కా! వాళ్ళని అక్కడ కూర్చోబెట్టి ఇప్పుడు మొదలెట్టావా?'' అంది

''ఇదిగో అయిపోవచ్చిందే'' అంటూ కొద్దిగా వుప్మా పళ్ళెంలో వేసి –

''రుచి చూడు'' అని సుజాత కందించింది

''నువ్వు చెయ్యడం బావుండకపోవడమా?'' అంటూ వుప్మా నోట్లో వేసుకుని –

''బాగానేవుంది ప్లేటులోపెట్టి త్వరగా ఇవ్వు'' అంటూ తొందర చేసింది సుజాత.

''ఒక్క నిముషం'' అంటూ జయ గిన్నెలో నెయ్యివేసి కలపసాగింది.

''అమ్మేది?'' అనడిగింది సుజాత

''పంచదార తేవడానికి పక్కింటికెళ్ళింది. అదిగో వచ్చేస్తోంది'' అన్నది జయ.

సుజాత తల తిప్పిచూసింది.

పంచదార గిన్నెతో లోపలికి అడుగుపెట్టింది కమలమ్మ.

కమ్మలమ్మ సుజాతని చూసి – ''వచ్చావా సుజాతా! త్వరగా కప్పులు కడిగి, కాఫీ

తీసుకురా వాళ్లతో మాట్లాడుతూ వుంటాను'' అంటూ తన చేతిలోని పంచదార గిన్నెను క్రింద పెట్టి హాల్లోకి వెళ్ళింది కమలమ్మ

జయ వుప్మా ప్లేట్లలో సర్దసాగింది

''రవీ, గీతా ఇంకా స్కూలు నుంచి రాలేదా అక్కా ?'' అనడిగింది సుజాత.

'వచ్చారే ఆడుకోవడానికి వెళ్ళేరేమో ''

''సుజా ! ఇవి తీసుకెళ్ళి వాళ్ళకిచ్చిరా.''

సుజాత ప్లేట్లని ట్రేలో పెట్టుకుని హాల్లో కొచ్చి కామేశ్వరరావుగారికి, శ్రీనివాస్‌కి చెరో ప్లేటు యిచ్చింది

''ఎందుకమ్మా ఇది. నేనేమన్నా కొత్త చుట్టాన్నా ?'' అన్నారాయన.

''కొత్త చుట్టాలు కాదు గనుకనే వుప్మాతో సరిపెట్టాం'' అంటూ నవ్వింది సుజాత.

''అలాగా !'' అంటూ కామేశ్వరరావుగారు కూడా నవ్వారు

సుజాత తల్లి ప్రక్కగా వచ్చి నిలబడింది

కామేశ్వరరావుగారు వుప్మా తింటూ—

''సుజాతా ! ఈ వుప్మాని చూస్తుంటే మీ నాన్న జ్ఞాపకం వస్తున్నాడు తల్లీ ! మీ నాన్నా, నేను చిన్నప్పుడు హోటల్‌కెడితే ఒకే ప్లేటు వుప్మా తెప్పించుకునేవాళ్ళం 'రోజూ ఇదే టిఫినా ?' అంటే, నాకిదే ఇష్టంరా ! అనేవాడు హోటల్‌కే కాదు, ఎక్కడి కెళ్ళినా ఇద్దరం కలిసే వెళ్ళేవాళ్ళం క్లాసులో ఫస్ట్ మార్కులు వాడివి సెకండ్ మార్కులు నావి మమ్మల్ని చూసి అందరూ రామ లక్ష్మణులనేవారు. కానీ, హైస్కూలు చదువయ్యాక ఇద్దరం విడిపోవాల్సి వచ్చింది. నేను కాలేజీలో చేరాను వాడు టైపు నేర్చుకుని గుమాస్తాగా స్థిర పడ్డాడు మనుషుల మధ్య దూరం ఏర్పడినా మా మనసులు మాత్రం ఎన్నడూ దూరం కాలేదు నాకీ వూరు ట్రాన్స్‌ఫరయిందని తెలిసిన రోజున వాడికి దగ్గరగా వుండొచ్చని ఎంతో సంతోషించాను కాని, మేము కలిసి వుండడం ఆ దేవుడికే ఇష్టంలేదేమో. శేషగిరిని నా నుంచి శాశ్వతంగా దూరం చేశాడు ''

ఆయన కంఠం దుఃఖంతో బొంగురుపోయింది కమలమ్మ కళ్ళు వొత్తుకోసాగింది తండ్రి జ్ఞాపకాలతో సుజాత మనస్సు బరువెక్కింది

కామేశ్వరరావుగారు టిఫిన్ పూర్తి చెయ్యకుండానే వుప్మా ప్లేటుని క్రింద పెట్టేశారు

''అయ్యో ! వదిలేశారే !'' అంది కమలమ్మ నొచ్చుకుంటూ

''వద్దమ్మా శేషగిరి జ్ఞాపకం వస్తున్నాడు. తినాలనిపించడంలేదు ''

సుజాత మంచినీళ్ళ గ్లాసు అందించింది.

''శేషగిరి నిజంగా చాలా గొప్పవాడమ్మా — నేనెనేకసార్లు నా కుటుంబ సమస్యల్ని గూర్చి వ్రాసి వాడి సలహా తీసుకుంటూ వుండేవాడిని కానీ, వాడు ఎంత ఆర్థికంగా బాధపడుతున్నా ఒక్కసారికూడా తనగూర్చి వ్రాయలేదు ఓసారి నేనీ వూరు వచ్చి, అక్కడి పరిస్థితులు చూసి — ''ఒక్కసారి కూడా నీగూర్చి వ్రాయలేదేం ?'' అని అడిగితే, దానికి శేషగిరి నవ్వి — 'ఒరే ! సుఖాలు పదిమందితో పంచుకోవాలి. దుఃఖం మనసులోనే దాచుకోవాలి ' అని అన్నాడు అంత మంచివాడిమీద దేవుడికి దయలేక పోయింది.'' కామేశ్వరరావుగారు కర్చీఫ్‌తో కళ్ళు తుడుచుకున్నారు

ఇంతలో సుజాత కాఫీ తీసుకొచ్చి యిచ్చింది.

కామేశ్వరరావుగారు కాఫీ తాగి — ''నాదొక్కటే బాధమ్మా స్నేహితుడిగా నేనే సహాయం చెయ్యాలనుకున్నా, మీరు అంగీకరించడంలేదు.'' అన్నారు.

''అదేమిటి బాబుగారూ ! మీరు సుజాతకు వుద్యోగం వేయించారు. అంతకంటే గొప్ప సహాయం ఇంకేం కావాలి మాకు ''

''అదికాదమ్మా .. నేనో పదివేల రూపాయలిస్తాను మంచి సంబంధం చూసి జయకు పెళ్ళి చెయ్యండి ''

కమలమ్మ అభ్యంతరం చెబుతూ — ''డాక్టర్ గారూ ! ఆయన స్వభావం మీకు తెలుసు. ఇప్పటికే మీరు మాకు చాలా సహాయం చేశారు అమ్మాయికి వుద్యోగం వేయించారు అంతేచాలు.''

''వుద్యోగం నేను వేయించలేదమ్మా. అమ్మాయి పరీక్ష వ్రాసింది. పాసయింది. పైగా ఇంటర్వ్యూ బాగా చేసింది.''

''ఏదైనా కానివ్వండి దయచేసి ఇక ముందెప్పుడూ డబ్బు ప్రస్తావన తీసుకురాకండి'' అంది కమలమ్మ.

ఆయన — ''మీ ఇష్టం'' అని వూరుకుని, క్షణం ఆగి — ''మీరు మాత్రం చాలా 'వీక్'గా కనిపిస్తున్నారు. నేను క్రితంసారి వచ్చి చూసిన దానికన్నా మీరు చాలా చిక్కిపోయారు. మందులు రాసిస్తాను అవైనా వేసుకుంటారా ?'' అన్నారు.

''నాకు మందులెందుకండి?''అన్నది కమలమ్మ.

''సుజాతా ! అమ్మగారిచేత మందులు వేయించే బాధ్యత నీది ''

కామేశ్వరరావుగారు చీటీ వ్రాయబోయి ఆగి — ''నా దగ్గర కొన్నిమందులు వూరికే పడివున్నాయి. మీకు పంపుతాను'' అని అనాలనుకున్నారు కానీ, కమలమ్మ ఏమనుకుంటుందోనని గబగబా చీటీ వ్రాసి సుజాత చేతికిచ్చి —

''నేను మళ్ళా రెండు రోజులుపోయాక వచ్చి అమ్మగారిని చూస్తాను వస్తానమ్మా'' అంటూ లేచి బయటకు నడిచారు.

శ్రీనివాస్‌కూడా లేచి కమలమ్మకి నమస్కారం చేసి, సుజాతతో —

''వస్తానండీ'' అని చెప్పి తండ్రిని అనుసరించాడు

సుజాత కారు కదిలేవరకూ గుమ్మంలోనే నిలబడి, ఆ తర్వాత లోపలకొచ్చింది

జయ మిగిలిన వుప్మా అందరికీ ప్లేట్లలో సర్ది సుజాతకొకటీ, తల్లికొకటీ యిచ్చింది

''నాకెందుకే ఇది తింటే ఏదైనా చేస్తుందేమో ?''

''ఏం ఫర్వాలేదమ్మా, తిను, నీకేంజబ్బుచేసినా, మనకిప్పుడు ఒకళ్ళు కాదు, ఇద్దరు డాక్టర్లున్నారు'' అంది సుజాత నవ్వుతూ

కమలమ్మ శ్రీనివాస్‌ను తలుచుకుంటూ—

''కామేశ్వరరావుగారు చాలా అదృష్టవంతుడే జయా ! కుర్రాడు రత్నంలా మెరిసిపోతున్నాడు



ఫస్ట్ క్లాసులో ప్యాసయ్యాట్ట ఆ వచ్చే భార్య ఎవరోగానీ పెట్టి పుట్టింది'' అని అన్నది.

''అవునక్కా! నువ్వు చూడలేదుగానీ, డాక్టరంటే ఇలా వుండాలి అన్నట్టుగా వున్నాడు'' అంది సుజాత నవ్వుతూ

సుజాత టిఫిన్ తిని, కాఫీ తాగింతర్వాత గదిలో కొచ్చి, నిన్న సగం చదివిన నవల పుచ్చుకుని మంచం మీద కూర్చుంది నవల చేతిలో వున్నదన్న మాటే గానీ ఒక అక్షరం కూడా చదవలేక పోయింది!

కళ్ళముందు శ్రీనివాస్ మెదులుతున్నాడు

ఎంత బాగున్నాడు!

పేరుకు తగ్గ రూపం!

అమ్మ అన్నట్టు— ఆ వచ్చే భార్య చాలా అదృష్టవంతురాలు

అందం, చదువు, డబ్బూ వున్న వ్యక్తి భర్తగా లభించడం ఆ పిల్లకు గొప్ప అదృష్టం!

అటువంటి అదృష్టం ఎవరికో!

తనలాంటి వాళ్ళకు మాత్రం కాదు!

అలా అనుకోగానే సుజాత మనస్సంతా శూన్యంగా అయిపోయింది!

ఆఫీసు క్యాంటీన్లో కప్పు కాఫీ తాగితే డబ్బు అయిపోతుందేమోనని బాధపడే తనకు అంతటి అదృష్టం కూడానా?

ఈ ఇల్లూ, పిల్లలూ, వాళ్ళ చదువులూ, అక్క పెళ్ళి వీటిలో నడిసముద్రంలో నావలా వుంది తన స్థితి!

ఒక్క సరదా లేదు

సంతోషం లేదు!

చిన్న కోరిక కూడా తీర్చుకోలేని పరిస్థితి.

ఏం జీవితాలివి?

మధ్య తరగతి కుటుంబంలో ఆడపిల్లగా మాత్రం పుట్టకూడదు!

డబ్బు వుండదు

చదువుండదు

ఇది సంధ్యా సమయం

పెళ్ళిళ్ళు కావు!

అడుగడుగునా సమస్యలు

కష్టాలు కన్నీళ్ళు!

తనకు వుద్యోగమైనా వుంది కానీ, అక్కలాంటి వాళ్ళ బ్రతుకు మరీ అధ్వాన్నం క్షణం విశ్రాంతి లేకుండా వుదయం లేచిందగ్గర్నుంచీ రాత్రి వరకూ ఒకటే పని!

కామేశ్వరరావుగారు పదివేలు యిస్తామంటున్నారు ఆ పదివేలూ తీసుకుని హాయిగా అక్క పెళ్ళి జరిపించకూడదూ? తినడానికి తిండి లేకపోయినా తమలాంటివాళ్ళకు అభిమానాలకేం కొదవ లేదు! ఐనా, అమ్మ పట్టుదల మరీ అర్థంలేనిది పంతాలకూ, పట్టుదలలకూ పోతే జీవితాలు బాగు పడతాయా? అక్కకి ఎప్పటికి పెళ్ళవుతుందో? ఎప్పటికీ జీవితం నుంచి అక్కకు విముక్తి లభిస్తుందో?

అనేక విధాలుగా ఆలోచిస్తూ ఎప్పుడో నిద్ర పోయింది సుజాత!

* * *

సుజాత తండ్రి శేషగిరి సామాన్య గుమాస్తా ఆయనకు అన్నివిధాలా తగిన అర్ధాంగి కమలమ్మ

ఉన్నంతలోనే పొదుపుగా గడుపుకుంటూ గుట్టు చప్పుడు కాకుండా కాపురం సాగిస్తూ వచ్చారిద్దరూ! ఆయనకి ముగ్గురాడపిల్లలూ, ఒక మగపిల్లవాడు

పెద్దపిల్ల జయ టెన్త్‌క్లాస్ ప్యాసవగానే— ''ఆడపిల్లకు చదువెందుకండీ ఎంత చదివించినా పెళ్ళి చెయ్యవల్సిందేగదా! పెద్ద చదువులు చదివిస్తే అంతకుమించిన వరుడిని తీసుకురావాలి. మనస్థితికి గొప్ప సంబంధం ఎక్కడ్నుంచి తీసుకురాగలం చదువు మానిపించెయ్యండి ఏదో ఒక సంబంధం చూసి రేపు వైశాఖంలో ముడిపెట్టేద్దాం'' అని కమలమ్మ చెప్పడంతో జయకు చదువు మాన్పించేశాడు శేషగిరి!

ఆ వైశాఖం వెళ్ళింది

మరో వైశాఖం కూడా వచ్చింది

ఎన్ని వైశాఖాలు వెళ్ళాయో!

జయకి పెళ్ళి మాత్రం కాలేదు

సంబంధాలు వచ్చి తిరిగిపోతున్నాయి

అందమైన జయలో ప్రతివాళ్ళకీ ఏదో లోపం కనిపిస్తూనేవుంది

ఆ లోపం కట్నం చాలకపోవడమే! ఈలోపు జయ తర్వాత సుజాత టెన్త్ ప్యాసయింది

''దీని చదువు ఇక ఆపించేస్తారా?'' అని కమలమ్మ అడిగింది

అప్పటికే జయ పెళ్ళి సంబంధాల కోసం తిరిగి తిరిగి మానసికంగా, శారీరకంగా కృంగిపోయిన శేషగిరి కమలమ్మ మాటకు అభ్యంతరం చెప్పి—

''చూడు కమలా! జయని చదువు మాన్పించి పెద్ద పొరబాటు చేశాం దానికి చదువు చెప్పించక, పెళ్ళి చెయ్యలేక, దాని భవిష్యత్తును మనం నాశనం చేశాం సుజాతనైనా చదివిద్దాం కనీసం దాని బ్రతుకు అది బ్రతుకుతుంది నే నెలాగూ నా పిల్లలకు ఏవిధమైన ఆస్తి ఇవ్వడంలేదు పిల్లలకు చదువు చెప్పించడమే నేనివ్వగల ఆస్తి'' అన్నాడు

భర్త మాటల్లోని ఆవేదనని గుర్తించిన కమలమ్మ ఇంక మాట్లాడలేక పోయింది!

జయకి పెళ్ళి చెయ్యలేక పోయామే అని ఆవిడ రోజూ బాధపడుతూనే వుంది అందుకే, సుజాత చదువు గురించి భర్తతో వాదించలేదు!

సుజాత ఇంటర్‌లో చేరింది, దాంతోపాటు టైపు కూడా నేర్చుకోసాగింది

రెండేళ్ళు గడిచాయి!

జయకి పెళ్ళి కుదరలేదు

కాని, సుజాత ఇంటర్ ప్యాసయింది!

''నాన్నా! డిగ్రీలో చేరనా?'' అనడిగింది సుజాత ఓ రోజు తండ్రిని

ఆ ప్రశ్నకు ఏం సమాధానం చెప్పాలో తోచలేదాతండ్రికి!

సుజాత ఇంటర్‌లో చేరేటప్పుడు, ఆ రెండేళ్ళల్లో జయ పెళ్ళి అవుతుందని, సుజాత ఇంటర్ ప్యాసవ్వగానే సుజాతకి కూడా పెళ్ళి చెయ్యొచ్చని శేషగిరి ఆశించాడు కానీ, జయకు పెళ్ళి చెయ్యలేక పోయారు!

ఇప్పుడు సుజాతకూడా పెళ్ళికి ఎదిగికూర్చుంది! సుజాత తర్వాత ఇంకో ఆడపిల్ల ఒక కొడుకూ వున్నారు

తను ఇంకో మూడేళ్ళల్లో రిటైరవుతాడు!

పిల్లలు పెళ్ళిళ్ళు

వాళ్ళ చదువులు!

ఎలా? ఎలా?

శేషగిరికి భవిష్యత్తంతా అంధకారంలా, తానొట్టి అసమర్థుడిలా, చేతకానివాడిలా అనిపించ సాగింది!

ఆయన కళ్ళముందు భార్యా, పిల్లలూ నిలబడి— ''రేపు మా గతి ఏవిటి? మమ్మల్నేం చెయ్యదలచు

నిజామాబాద్ ఎ.ఎన్ ఆర్ కల్చరల్ అసోసియేషన్‌వారు ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన అక్కినేని అభినందన సంచిక 'కళారత్న' ఆవిష్కరణోత్సవ సభలో ప్రసంగిస్తున్న ప్రముఖ దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు, సంస్థ కార్యదర్శి సిహెచ్ శంకర్, సంస్థ గౌరవాధ్యక్షులు శ్రీ ఎ. సూర్యప్రకాశ్, సభకి అధ్యక్షత వహించిన డా. కె వి కృష్ణకుమారిగార్లని చిత్రంలో చూడవచ్చు.




కార్యసాధకులకు సంతృప్తి
ఇప్పుడు !
మరింత తాజాగా
వుంచేందుకు
లోపల ముచ్చురేకు
అద్భుతమైన రుచి దానికదే సాటి
సిజర్స్ ఎప్పుడూ సంతృప్తి నిస్తుంది.
W D & H O WILLS
SCISSORS
Diamond Jubilee
STATUTORY WARNING
CIGARETTE SMOKING
IS INJURIOUS TO HEALTH
విశిష్టమైన పొగాకు రుచి మీరు అలాంటి రుచిని
మంచి విలువగల సిగరెట్ల నుండి మాత్రమే ఆశిస్తారు.
ఆ అమోఘమైన రుచిని సిజర్స్ ఒక్కటే ఇవ్వగలదు
లక్షల కొలది పొగత్రాగేవారు సిజర్స్‌తోనే వుండేందుకు
ఎంచుకోవడంలో ఆశ్చర్యం లేదు.
చట్టబద్ధమైన హెచ్చరిక
సిగరెట్ తాగడం
ఆరోగ్యానికి హానికరం
STATUTORY WARNING
CIGARETTE SMOKING
IS INJURIOUS TO HEALTH
HTC-S-4684-3R

కున్నారు ?'' అని వేయి గొంతులతో ప్రశ్నిస్తున్నట్లనిపించింది

అవును ! తను భార్యా పిల్లలకూ ఏంచేశాడు ? ఏం చెయ్యలేదు ! ఏం చెయ్యకపోగా అందరికీ అశాంతిని కలిగిస్తున్నాడు

ఈ ఆలోచనలతో ఆయన బలహీనమైన గుండె ఆ ప్రశ్నలకు జవాబు చెప్పలేక మౌనం వహించింది !

అంతే !

తెల్లారి లేచేసరికి కట్టెలా బిగుసుకుపోయిన శేషగిరి శరీరాన్ని చూసి అందరూ ఘొల్లుమన్నారు !

జరగవలసిన విధులు జరిగిపోయాయి ! 'తన బ్రతుకు తాను బ్రతుకుతుంది' అని చదివించిన సుజాత చదువు కుటుంబాన్ని బ్రతికించడానికి వుపయోగపడింది !

సుజాత మొదట ఒక ప్రైవేట్ కంపెనీలో చేరి, ఆ తర్వాత కామేశ్వరరావుగారి సహాయంతో పరీక్షలు ప్యాసయి, బ్యాంక్ వుద్యోగంలో చేరింది !

* * *

''హల్లో ! మిస్ సుజాతా !''

లెడ్జర్లో ఎక్కౌంట్లు చూస్తున్న సుజాత తలెత్తి చూసింది

ఎదురుగా కుమార్ నిలబడివున్నాడు

ఇది సంధ్యా సమయం

అతన్ని చూసి సుజాత ముఖం చిట్లించి ''ఏం కావాలి ?'' అంది

''మీరే !'' అన్నాడు కొంటెగా నవ్వుతూ

''షటప్'' అంది

కుమార్ నవ్వాడు నవ్వి — ''అబ్బా! కోపంలో కూడా ఎంత అందంగా వున్నారండీ అందుకే మీరంటే నా కేంతో ఇష్టం'' అన్నాడు

అతని మాటలు కోపంతోపాటు అసహ్యాన్ని కూడా కలిగించాయి సుజాతకు 'ఇతని మాటలు ఎవరూ వినడంలేదుకదా !' అనుకుని చుట్టూ చూసింది అందరూ ఎవరి పనుల్లో వాళ్ళున్నారు !

''మిస్టర్ కుమార్ ! మర్యాదగా వెడతారా ? ప్యూన్ని పిలవమంటారా ?'' కోపంగా అన్నది సుజాత

''అంత శ్రమవొద్దులేండి నేనే వెడతాను నో నో వెళ్ళొస్తాను'' అంటూ విలాసంగా వెళ్ళిపోయాడు కుమార్

సుజాత హాయిగా నిట్టూర్చి తిరిగి పని చూసుకోసాగింది.

''సుజా ! ఇంక కట్టెయ్ నీ లెడ్జర్ని'' కళ్యాణి గొంతువిని తలెత్తింది సుజాత

''అప్పుడే రెండయిందా ?''

''ఆ''

సుజాత పుస్తకం మూసేసి కళ్యాణి వెంట వెయిటింగ్ రూమ్లోకెళ్ళింది

సుజాతా, కళ్యాణి ఒక మూలగా కూర్చుని టిఫిన్ బాక్సులు ఓపెన్ చేశారు

టిఫిన్ తింటూ కళ్యాణి అడిగింది ''ప్రొద్దున్న కుమార్ వచ్చినట్లున్నాడే ?''

కళ్యాణి మాటకి సుజాత వులిక్కిపడింది

'అతనన్న మాటలు కూడా కళ్యాణి విన్నదా ? ఛ ! కుమార్ తన పరువుమర్యాదలు మంటగలుపుతున్నాడు ఈసారి అతను గనుక కలిస్తే ప్యూన్చేత గెంటించాలి' అని అనుకుంది

''కుమార్ చక్కగా హీరోలా వుంటాడే'' అంది కళ్యాణి నవ్వుతూ

ఆ మాటకి సుజాత ముఖం చిట్లించింది కళ్యాణి కుమార్ని చూసి హీరో అంటోంది మరి, శ్రీనివాస్ని చూస్తే ఏమంటుందో ? హీరోలకు హీరో అంటుందా ?

''ఏం సుజాతా మాట్లాడవ్ ?''

''నువ్వు కుమార్ పేరెత్తకుండా వుంటే మాట్లాడతాను''

''ఎందుకే అతనంటే నీకంత కోపం ? పాపం ప్రతిరోజూ రెగ్యులర్గా బ్యాంక్కి వస్తున్నాడు గదా ?''

''కళ్యాణి ! ఇంకోసారిగనుక ఆ రోగ్ సంగతి నా ముందెత్తావంటే నేనసలు నీతో మాట్లాడను'' అంది కోపంగా సుజాత

''అయ్యబాబోయ్ అంతపని మాత్రం చెయ్యకే అతన్నిగూర్చి మాట్లాడ్డం మానేస్తానుగానీ ముందు నువ్వు శాంతంగా కూర్చుని టిఫిన్ తిను'' అంది కళ్యాణి

సుజాత తలొంచుకుని తినసాగింది మిగతా లేడీ స్టాఫ్ టిఫిన్ పూర్తిచేసి ఖాళీ బాక్సులు పట్టుకుని బయటకు వెళ్ళింతర్వాత —

''కళ్యాణీ ! పెళ్ళివారి దగ్గర్నుంచి ఏమైనా వర్తమానం వచ్చిందా ?'' అని అడిగింది సుజాత

ఆ మాటతో, అప్పటివరకూ నవ్వుతూవున్న కళ్యాణి ముఖం అదోలా ఐపోయింది !

''అదేవిటే అలా ఐపోయావ్ ?''

కళ్యాణి నవ్వేసి —

''అబ్బే ఏంలేదే ? వుత్తరం మాత్రం వచ్చింది'' అని అంది.

''ఏమని రాశారు'' ఆత్రుతగా అడిగింది సుజాత

''రెండు ముక్కల్లో చెప్పే విషయం కాదే సాయంత్రం చెబుతాను''

సుజాత తెల్లబోయి 'ఏం జరిగిందో' అనుకుంటూ లేచి వాష్ బేసిన్లో చెయ్యి కడుక్కుంది.


సాయంత్రం ఐదు గంటలకి బ్యాంక్ క్లోజ్ చేశాక ఇద్దరూ బయట కొచ్చారు


''ఎక్కడికి వెడదాం ?'' అనడిగింది సుజాత

''ముందు హోటల్ కెళ్ళి టిఫిన్ చేద్దాం లేకపోతే నా కథ విని నువ్వు కళ్ళు తిరిగి పడిపోతావ్'' అంది కళ్యాణి నవ్వుతూ.

''సరే పద'' అని సుజాత రోడ్డుమీద పోయే రిక్షాని పిలిచింది

''రిక్షా ఎందుకే.''





"నువ్వు హోటల్ పేరెత్తేసరికి నాకు ఆకలి జ్ఞాపకం వచ్చిందిగానీ పద పద" అంటూ సుజాత రిక్షా ఎక్కి కళ్యాణికి చోటిచ్చింది

ఐదు నిముషాల్లో హోటల్ ముందాగింది రిక్షా

ఇద్దరూ లోపలకెళ్ళి ఫ్యామిలీ రూమ్‌లో కూర్చున్నారు సర్వర్ రాగానే కళ్యాణి టిఫిన్‌కి ఆర్డరు ఇచ్చింది

సుజాత మాత్రం కళ్యాణి చెప్పబోయే విషయాన్ని గూర్చి ఆలోచిస్తూ వుండిపోయింది !

వారం రోజుల క్రితం కళ్యాణి తన దగ్గర కొచ్చి- "నిన్న వాళ్ళు వచ్చారే" అంది సిగ్గుపడుతూ

ఎర్రబడ్డ కళ్యాణి బుగ్గలనూ, బరువుగా వాలిపోతున్న కళ్లనూ చూసి ఆశ్చర్యపోతూ —

"ఎవరే ?" అంది తను

"అదేనే మొన్న నీకు చెప్పలా ?"

"ఓ పెళ్ళివారా ?" అప్పుడు జ్ఞాపకం వచ్చింది తనకి

"ఎలా వున్నాడే పెళ్ళికొడుకు ? నీకు నచ్చాడా? ఏం చదివాడు ? వుద్యోగం చేస్తున్నాడా ? నిన్ను ఏఏ ప్రశ్నలు వేశాడు ?"

కళ్యాణి నవ్వింది — "అతని ప్రశ్నలకేంగానీ ముందు నీ ప్రశ్నలతో చంపుతున్నావే తల్లీ" అని అంది

"సర్లేగానీ నీ సంగతి చెప్పు"

"వుండవేబాబూ నెమ్మదిగా ఒక్కొక్కటే చెప్తాను అతను బాగానేవున్నాడు ఎమ్. కామ్. ప్యాసయ్యాడు హైద్రాబాద్‌లో వుద్యోగం ఎక్కువ ప్రశ్నలు వెయ్యలేదు నేను నచ్చినట్టుగానే చెప్పాడు"

"ఐతే, మా కళ్యాణి త్వరలోనే పెళ్ళికూతురవుతుందన్నమాట"

"ష్‌ష్ ఎవరైనా వింటారే" అంది కళ్యాణి

"విననీ ఎప్పటికైనా తెలియవల్సిందేగదా !"

"ఇప్పుడిప్పుడే తెలియడం నా కిష్టంలేదే 'డేట్' ఫిక్స్ అయ్యాక చెప్పొచ్చు"

ఆ రోజంతా ఇద్దరూ పెళ్ళి కబుర్లే చెప్పుకున్నారు

కుదిరిన ఆ పెళ్ళి తప్పిపోయిందా ? లేక, ఏవైనా అడ్డంకులు వచ్చాయా ? ఇప్పుడు కళ్యాణి ఏం చెబుతుంది ! తనేం వినవలసివస్తుంది

సుజాత ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ —

"ఏవిటే ఆలోచనా ! టిఫిన్ వచ్చింది ముందు కానియ్" అంటూ కళ్యాణి, సుజాతను కదిపింది

సుజాత సిగ్గుపడిపోయి టిఫిన్ చేసింది

బిల్లు చెల్లించి బయటకొచ్చింతర్వాత, ఇద్దరూ పార్కులోకొచ్చి ఒకమూలగా కూర్చున్నారు

"ఆ ఇప్పుడు చెప్పు నీ గాధ ?" అంది సుజాత

"సుజాతా ! ఆ సంబంధం తప్పిపోయిందే"

ఇటువంటిదేదో జరిగివుంటుందని వూహించిన సుజాత ఆ మాటకి పెద్దగా ఆశ్చర్యపడకుండానే — "ఎందుకిలా జరిగింది కళ్యాణీ ?" అని అడిగింది

కళ్యాణి తలెత్తి సుజాత ముఖంలోకి చూసి — "సుజా ! నిజంగా నా గురించి నీకు తెలుసుకోవాలనుందా ?" అని అడిగింది

"ఛా ! అదేం మాటే నువ్వు నా స్నేహితురాలివి నీ కష్టాలు నావికాదా ?"

"సుజా ! నా కధ విన్నతర్వాత నువ్వు నన్నసహ్యించుకోవద్దు నా బాధలూ, నా కష్టాలూ నువ్వర్థం చేసుకోవడానికి ప్రయత్నించు అంతేగానీ, నువ్వు మరోరకంగా వూహించుకుని నన్నపార్థం చేసుకుంటే ఆ బాధను నేను భరించలేను"

ఆ మాటకి సుజాత చలించిపోతూ ఆప్యాయంగా కళ్యాణి చేతిని తన చేతిలోకి తీసుకుని — "నువ్వు నా స్నేహితురాలివి నిన్ను అపార్థం చేసుకునేపాటి నీచురాల్ని కాదు చెప్పు" అని అన్నది

ఆ ఇద్దరిమధ్యా కొన్ని సెకన్లపాటు నిశ్శబ్దం ఆ నిశ్శబ్దాన్ని బ్రద్దలుకొడుతూ కళ్యాణి చెప్ప సాగింది నెమ్మదిగా —

"సుజాతా ! ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం ! అన్నాడో మహాకవి అలాగే, మధ్యతరగతి కుటుంబంలో ఏ ఆడపిల్ల కధ చూసినా ఏముంది చెప్పుకోవడానికి ! అన్నీ సమస్యలు, చిక్కులు, కన్నీళ్ళు వీటన్నిటికీ మూలకారణం డబ్బులేకపోవడమే నా జీవితం కూడా అంతే మా ఇంట్లో వ్యక్తులు నీకు తెలుసుకదా ! రిటైరై ట్యూషన్లు చెప్తూ కాలక్షేపం చేస్తున్న నాన్న, డిగ్రీ ప్యాసయినా వుద్యోగంలేని అన్నయ్య, చిన్నతమ్ముడు, ఇద్దరు చెల్లెళ్లు రెండేళ్ల క్రితం —

నేను బి ఏ ప్యాసయ్ వుద్యోగ ప్రయత్నంలో వున్నాను ఓ రోజు అమ్మకి విపరీతమైన కడుపు నొప్పి వచ్చింది ఇంట్లో ఎవరూలేరు అప్పుడు అమ్మని నేనే డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లాను డాక్టర్ అమ్మని పరీక్షచేసి — ఇప్పటికే జబ్బు బాగా ముదిరి పోయింది వెంటనే ఆపరేషన్ చెయ్యాలన్నాడు

ఇంట్లో తినడానికేలేదు ఇక, ఆపరేషన్‌నికి డబ్బు ఎక్కడనుంచి వస్తుంది నాన్నా, అన్నయ్యా వచ్చినా వాళ్ళు చేసేదేంలేదు ! ఇక నేనే ఎక్కడైనా డబ్బు సంపాదించాలి అప్పటికప్పుడు 'అప్పు' ఎవరిస్తారు ? అని ఆలోచిస్తూవుండగా నా క్లాస్‌మేట్ లత జ్ఞాపకం వచ్చింది లతది సామాన్య కుటుంబమే ఐనా దాని దగ్గర ఎప్పుడూ డబ్బుండేది

పర్సులో నోట్లుచూసి నేనప్పుడప్పుడూ లతతో అంటుండేదాన్ని — "అంత డబ్బు ఎక్కడిదే లతా ?" అని

అప్పుడది నవ్వి — "బుర్రలో తెలివితేటలుంటే చాలే డబ్బు దానంతటదే వస్తుంది" అనేది

ఆ మాటలు అర్థంకాక వెర్రిగా లతకేసి చూసే దాన్ని నన్ను చూసి లత నవ్వుతూ —

"కళ్యాణి ! ఈ లోకంలో డబ్బు ఎక్కడబడితే అక్కడ రాసులుగాపోసి వుంది ఆ డబ్బును ఏరుకోవడానికి కొద్దిగా నేర్పూ, సాహసం వుంటే చాలు నువ్వు క్షణంలో ధనవంతురాలివవుతావు" అని అన్నది

నాకా మాటలు అర్థం కాకపోయినా, నాకు లేని తెలివితేటలూ, సాహసం లతకున్నాయని సంతోషించాను

ఇప్పుడు లత ఒక్కతే నా ఈ కష్టంలో ఆదుకోగలదనిపించింది వెంటనే ఆలస్యం కాకుండా లత దగ్గర కెళ్ళాను లత ఇంట్లోనే వుంది అమ్మ విషయం చెప్పి అర్జెంటుగా ఐదు వందలు కావాలని అడిగాను.

లత అంతా విని—


"కళ్యాణి ! ప్రస్తుతం నా దగ్గర యాభై రూపాయలు మించి లేవు" అంది

ఆ మాట వినడంతోనే నాలో దుఃఖం పొంగుకొచ్చింది లత ఇస్తుందని ఎంతో ఆశతో వచ్చాను బ్యాంక్‌లో ఎన్ని విధాలుగా 'లోన్లు' తీసుకోవాలో అన్ని విధాలుగా తీసుకున్నాను ఇప్పుడెలా ? అవతల అమ్మ ప్రాణాపాయస్థితిలో వుంది వెంటనే ఆపరేషన్ జరగాలి నాకు కాళ్ళూ, చేతులూ చల్లబడ్డట్టయింది ఏ క్షణంలోనైనా షోసొచ్చి పడిపోయే స్థితిలో వున్నాను

"లతా ! ఇప్పుడెలా !" అన్నాను దిగులుగా

"కళ్యాణీ ! నీకు డబ్బు ఇవ్వలేనుగానీ, డబ్బు వచ్చే మార్గం మాత్రం చెబుతాను" అని అన్నది

నేను ఆనందంగా లత చేతులు పట్టుకుని—



డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

కె. టి. ఎస్. — లక్ష్మీవాడ

ఓరల్ పిల్స్ మాత్రలు వాడితే స్త్రీకి గర్భిణీ రాదు అంటారు కదా ! ఈ మాత్రలు గర్భిణీ వచ్చిన తర్వాత వాడవచ్చా ! వాడితే ఎన్ని నెలల వరకూ పనిచేస్తాయి ?

★ అర్థంలేని ప్రశ్న గర్భం రాకుండా ఉండటానికే కదా ఈ మాత్రలు వాడేది గర్భం వస్తే ఎందుకు వాడాలి ? గర్భం వచ్చిన తర్వాత ఈ మాత్రలను వాడితే హానికరమనే చెప్పవలసి ఉన్నది

సి. ఎమ్. — నాయుడుపేట

నాకు 24 సంవత్సరములు నా కాళ్ళయందు తెల్లగా అక్కడక్కడా తెల్లని మచ్చలు వున్నవి ఎన్ని మందులు వాడినా ప్రయోజనం కనిపించలేదు స్కిన్ స్పెషలిస్టుకు గూడా చూపించినాను తెల్లని మచ్చలు పోవుటకు ఏమి చెయ్యవలెనో తెల్పండి

★ దీనిని విటలైగో అని అంటారు ఇది పుట్టుకతో ఏర్పడుతుంది కొందరికి పుట్టినప్పటి నుంచి లేకపోయినా కొన్ని సంవత్సరముల తర్వాత ఈ మచ్చలు బహిర్గతం కావచ్చు దీనికి ప్రత్యేక చికిత్స ఏదీ లేదనే చెప్పాలి సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ రిసెర్చి ఇన్ ఆయుర్వేదా అండ్ సిద్ధా అనే సంస్థలో కొన్ని మందులు వాడి ప్రయోగాలు చేయబడ్డాయి వీటి విభాగాలు దేశంలో చాలా ప్రాంతాలలో ఉన్నాయి విజయవాడలోను, మద్రాసులోను వీటి శాఖలు ఉన్నాయి

ఆర్. ఆర్. ఎల్. — హైదరాబాద్

నా వివాహం జరిగి ఎనిమిదేళ్ళు అయింది ఇంతవరకూ సంతానం కలుగలేదు సెమెన్ టెస్టు మావారు రెండు మూడుసార్లు చేయించిన సరి అయిన ఫలితం రాలేదు. రెండు మూడ సార్లు ఆయన ఇచ్చినది సరిగా లేదని డాక్టర్లు తెలిపారు టెస్టు అనగానే చేయించలేకపోతున్నానని మావారంటున్నారు సెమెన్ టెస్టు ద్వారా కాక మరే ఇతర పరీక్షల ద్వారానైనా మగవారు టెస్టు చేయించుకోవచ్చా ?

★ మగవారికి సెమెన్ టెస్టు మినహా మరే ఇతర పరీక్షలు లేవు

బి. ఆర్. ఎస్. — గూడూరు

నా వయస్సు 17 సం॥లు నాకు గత నాలుగు సం॥లుగా చర్మంలో గుల్లలు లేచి తర్వాత తెల్లమచ్చలగుచున్నవి అవి జిలగా కూడా ఉంటాయి ఎన్ని మందులు వాడినా, వాడినన్ని రోజులు తగ్గి, ఆపగానే మరలా వస్తున్నాయి ఎండాకాలం ఎక్కువ బాధగా ఉంటుంది

★ మీరు వైద్యులచేత స్టెఫ్లో - స్టెఫీలో వాక్సిన్ వరుసగా అయిదు వారాలపాటు వేయించుకోవటం మంచిది అప్పటికీ నయం కానప్పుడు మీ చర్మంలోని ''గుల్లల'' నుంచి వచ్చిన ''చీము''తో తయారుచేసిన ఆటో వాక్సిన్ వాడితే నయమవుతుంది

వై. యస్. ఎన్ — సామర్లకోట

సాధారణంగా డిసెంబర్ మొదలు జూన్ వరకు చికెన్‌పాక్స్ వస్తూ వుంటుంది దీనికి మందుల లేవు అంటారు నిజమేనా ? మందులు వేసుకోకూడదంటారు ఇది ఎంతవరకూ నిజం ?

★ చికెన్‌పాక్స్, స్మాల్‌పాక్స్, మీసిల్స్, మంప్స్, ఇన్‌ఫ్లుయెంజా, ఇన్‌ఫెక్టివ్ హెపటైటిస్, పోలియో, జలుబు మొదలయిన రోగాలన్నీ వైరస్‌ల వల్ల ఏర్పడతాయి ప్రపంచంలో ఇంతవరకు వైరస్‌లను నాశనం చేసే మందులు కనుగొనబడలేదు అందువల్ల ఈ రోగాలన్నీ తమంతట తామే తగ్గిపోవటం జరుగవలసి ఉంటుంది ఈ వైరస్‌లు శరీరంలో ఉన్న సమయాలలో బాక్టీరియాలవల్ల కొన్ని రోగాలేర్పడే అవకాశం ఉంటుంది ఆ రోగాలకి యాంటీబయాటిక్ మందులు పనిచేస్తాయి

వైరస్‌లవల్ల రోగాలు వస్తే అసలు మందులే వాడకూడదనటంవల్ల ఎంతోమందికి ప్రాణాపాయం ఏర్పడుతున్నది ★

''చెప్పు లతా ! నువ్వేం చెయ్యమన్నా చేస్తాను నాకు డబ్బు మాత్రం కావాలి ఆ డబ్బుతో అమ్మకి ఆపరేషన్ చేయిస్తాను చెప్పు లతా'' అన్నాను

''కళ్యాణీ ! ముందుగా నేను చెప్పేది విను ఆ తర్వాత నీ ఇష్టప్రకారం చెయ్యి ఈరోజుల్లో ఒక్కసారిగా అంత డబ్బు కావాలంటే ఎవరూ ఇవ్వరు ఒక వేళ ఇచ్చినా ఆ డబ్బు వెనుక స్వార్థం తప్పకుండా వుంటుంది ఇది నేను అనుభవంగా తెలుసుకున్న సత్యం ఈ సత్యం వెనుక ఆపదలో ఆదుకునేవాడు ఒక్కడే వున్నాడు ఆ ఆపదమొక్కులవాడు ఒక ఫొటోగ్రాఫర్ అతను 'న్యూడ్స్' తీసి అమ్ముతుంటాడు అది చాలా పెద్ద బిజినెస్ ఒక్కో ఫొటోకి రెండు వందల రూపాయలిస్తాడు నీ కిష్టమైతే అతని దగ్గరకు తీసుకెడతాను ''

లత చెప్పిన మాటలు వినడంతోనే నాకు నోట మాట రాలేదు లతకి ఇంత ఖరీదైన చీరలూ, నగలూ, డబ్బు ఎక్కడనుంచి వస్తున్నాయో ఇప్పుడు తెలిసింది లతకేసి ఆశ్చర్యంగా చూస్తుండిపోయాను!

''కళ్యాణీ ! నీకు నామీద అసహ్యంగా వుంది కదూ ? చెట్టునీడలో వుండేవాడికి ఎండలో నడిచేవాడి కష్టం తెలియదు ఎండలో నడిచేవాడు ఎలాగో అలా చెట్టునీడకి చేరాలని ప్రయత్నిస్తాడు

ఇది సంధ్యా సమయం

కానీ, అతనికి చోటివ్వకుండా ఆ నీడలో నిలబడ్డ వ్యక్తులు హేళనగా అతన్ని చూస్తూ ఆనందిస్తూ వుంటారు అదిగో, అటువంటివారిదే తప్పు నా పరిస్థితి కూడా అటువంటిదే నాకూ ఎన్నో కోరికలున్నాయి కానీ, వాటిని తీర్చుకోవడానికి డబ్బు లేదు అందుకే, అవకాశం వచ్చింది, వుపయోగించుకున్నాను తప్పొప్పుల నిర్ణయంతో నాకు పనిలేదు నా జీవితాన్ని సుఖమయం చేసుకోవాలనుకున్నాను చేసుకుంటున్నాను దాంతో నా కోరికలూ, నా సరదాలూ తీర్చుకుంటున్నాను అంతే !''

నేను ఆశ్చర్యంగా వింటున్నాను

''కళ్యాణీ ! మొదట్లో కొద్దిగా భయంగా వుంటుంది ఆ తర్వాత అదే అలవాటవుతుంది కళ్యాణీ ! మనందరి బ్రతుకులు అంతేనే ఏం చేస్తాం ? పరిస్థితులకు తల వంచక తప్పదు ఆలోచించు'' అంది

ఏం ఆలోచించను ?

ఒక ప్రక్క అమ్మ !

మరో ప్రక్క అవినీతి !!

''ఆకలి కడుపుకి అన్నీ ఆహుతయిపోతాయ్ కళ్యాణీ ! నువ్వింత ఆలోచిస్తున్నావు కానీ కేవలం ఆనందం కోసం, థ్రిల్ కోసం ఇటువంటి పనులు చేసేవారు చాలామంది వున్నారు కళ్యాణీ ! నీతి నియమాలకంటే ప్రాణం ముఖ్యం అందులోనూ కన్నతల్లి ప్రాణం ముఖ్యం లోకంలో ఏ వస్తువునైనా కొనొచ్చుకానీ తల్లిని కొనలేం ''

ఆ చివరి వాక్యంతో నా తల తిరిగిపోయింది అవును జన్మనిచ్చిన తల్లి తరువాతనే ఏదైనా !

లత వెంట స్టూడియోకి వెళ్ళాను

లత ఆ ఫొటోగ్రాఫర్‌తో మాట్లాడింది అతను నా వేపు చూసి చిన్నగా నవ్వి — ''రండి'' అన్నాడు

లత బయటే వుంది

నేను అతని వెంట లోపలి గదిలోకి వెళ్ళాను

అతను చెప్పినట్టు మరబొమ్మలా చేశాను

అతను రకరకాల పోజుల్లో నా ఫొటోలు తీసి బయటకెళ్ళిపోయాడు


నేను బట్టలేసుకుని బయటకొచ్చాను


''లతా ! బ్యూటీఫుల్ స్ట్రక్చర్ కుర్రాళ్ళు చూశారంటే వెర్రెత్తిపోతారు'' అతనంటున్నాడు

నేను నిర్లిప్తంగా వుండిపోయాను అతనిచ్చిన వెయ్యి రూపాయలు తీసుకొని బయటకొచ్చాను

(ఇంకా ఉంది)

సెబాష్ రామూ మేచ్‌ని గెలిపించావు—చొక్కా మురికైతే ఏంపోయిందని!





హై పవర్ సర్ఫ్
అమిత తెల్లగా ఉతుకుతుంది...అమిత తెల్లగా, కనువిందుగా!

సెబాష్ సర్ఫ్! అమ్మకీ యిందులో పాలుంది—
నిజానికి మురికిని తీసిపారేసే ఛాంపియన్
హై పవర్ సర్ఫ్ అమ్మకి తోడు. సర్ఫ్‌లో, మరింత
చురుకుగా పనిచేసే పదార్థాలుండటం వల్ల,
అది మురికినంతటినీ తీసేసి అమిత తెల్లగా
ఉతుకుతుంది ఇంత చేసినా మరి సర్ఫ్

మీ బట్టల్ని శ్రద్ధగా చూసుకుంటుంది,
మీ చేతుల్ని సున్నితంగా చూసుకుంటుంది.

ఏ గృహిణినైనా అడగండి— ఉండటానికైతే
వందలకొద్దీ పౌడర్లున్నాయిగాని తను నమ్మేది
ఒక్క సర్ఫ్ మాత్రమేనని.



తెల్ల బట్టలకి సెబాష్ తెలుపు, రంగు బట్టలకి సెబాష్ గెలుపు

LINTAS SU 253 2316 TL

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి



రెండు కవర్లు వచ్చేయి.

ఒకటి—అక్కయ్య రెండోసారి రాసిన ఉత్తరం తప్పకుండా వోసారి వచ్చి వెళ్లమంటుంది

రెండో కవరు విశ్వం రాసేడు మళ్లీ వోసారి చదువుకున్నాను

"నీకు తెలుసుగా సత్యం మన కథ అంతా వికటంగానే నడిచింది

నేను తొమ్మిదో తరగతిలో వుండగా వొక అప్సరసని చూశాను ఆ అప్సరస—శ్రీలక్ష్మి ఆమెను చూస్తుంటే—వచ్చీరాని వయస్సులో—ఏవేవో వూహాలు వచ్చీ రాకుండా వుండేవి. పాలరాతిమీద జార్చిన ముత్యాల్లా వుండేవి ఆ భావాలు

కాలేజీలో వుండగా ఒక పారిజాతాన్ని చూశాను ఆ పారిజాతం—సీత సీతని చూస్తుంటే—ఎదిగిన బుద్ధిలో కోటి దీపాలు వెలిగేవి క్వారీలో పనిచేసిన దేహానికి కొండగాలి సోకినట్లుండేది

ఉద్యోగంలో చేరిన కొత్తలో ఒక సూదంటు రాయిని కలిశాను ఆ సూదంటురాయి పేరు—ఛాయ. ఛాయని చూస్తుంటే ఆడపిల్లల్లో ఆవారాలు క్లోజప్‌లో కనిపించేవాళ్లు హారంలో నీరుదిగిన రాళ్లె కళ్లముందు మెదిలేవి

గౌహతిలో బ్రహ్మనందంగారు — మా బాస్ వాళ్లమ్మాయి, రాణి. ఆ గులాబీ సోయగాన్ని చూసి మనసు చాలాసార్లు ముచ్చటపడుతూ వుండేది—'ఈ పిల్లకి ఇరవై అయిదు నిండేవరకూ నేను పెళ్లి చేసుకోకుండా వేచివుండి—అప్పుడు నేనే ఈమెని చేసుకోవాలి' అని.

వీటిలో ఏ ఒక్కటీ జరగలేదు

ఇప్పటికి—ఇన్నాళ్లకి—నేనూ వో ఇంటివాణ్ణవుతున్నాను! నవ్వుకోకు మరి శుభలేఖ పంపుతున్నాను చూడు పెళ్లికి నీలాంటి పదిమంది పాతమిత్రుల్ని మాత్రమే ఆహ్వానిస్తున్నాను కనుక నువ్ రాక తప్పదు అన్నట్టు—సారధికూడా వస్తాడు"

శుభలేఖ చూశాను చాలా సింపుల్‌గా వుంది

'మా పెళ్ళి—జూలై 26 రాత్రి 8 గంటలకు తెనాలిలో మా ఇంట్లోనే. మీరు తప్పకుండా రావాలి'

అడ్రసేమో— ఓమూల సన్నగా రెండు లైన్లలో వుంది క్రింద విశ్వనాధం, రోహిణి అని వేసి వుంది ఇద్దరి హోదాలూ మరింత సన్నటి అక్షరాల్లో!

విశ్వనాధం బొంబాయిలో ఏదో కంపెనీలో ఛీఫ్ కెమిస్ట్ రోహిణికూడా అక్కడే బాంక్‌లో ఆఫీసరు!

జూలై 25 రాత్రి—

బస్‌లో కూర్చున్నాను అది ముందుకు సాగింది నేను ఆలోచనల్లో వెనక్కు పోసాగేను

సారధినీ, విశ్వంనీ, నన్నూ కలిపి— 'త్రిమస్కెటీర్స్' అనేవాళ్లు— మా ముగ్గురితో పరిచయం వున్నవాళ్ళంతా. ఆ రోజుల్లో మాదొక ప్రత్యేకమైన జట్టు ముగ్గరమూ ఇద్దరుపై జమాలాల్చీలతో కాలేజీకి తయారయ్యేవాళ్లం ఒకే గ్రూపు మా ముగ్గురిదీ సభలూ సమావేశాలూ, కాలేజీ కార్యక్రమాలూ, ఆటలు, ఇతర పోటీలూ—

అన్నిట్లోనూ మేమే అంతటా మేమే బహు మతుల్లో ఎక్కువ భాగం మావి

కాలేజీ చదువు కాగానే ముగ్గురమూ విడి పోయాము

ఆ రోజు—

నాకు బాగా గుర్తు తలచుకుంటే నిన్న మొన్న జరిగినట్లుంది

కాలవగట్టున నడుచుకుంటూ వెళ్లి కతెవరం వంతెనమీద కూర్చున్నాం ముగ్గురమూ. మేము తరచు సాయంత్రాలూ, రాత్రులూ అక్కడే గడుపుతూ వుండేవాళ్లం.

బాగా చీకటి పడింది. రోడ్డుమీద బస్సులూ, లారీలూ రొద చేస్తూ పోతున్నై దూరంగా అప్పుడప్పుడే లేస్తున్న మా కాలేజ్ భవనం ఆకృతి తోస్తోంది

విశ్వం తన సంగతి మొదలెట్టేడు

'మా అమ్మా నాన్నా పెళ్లి సంగతి ప్రస్తావించి త్వరగా చేసుకోమంటున్నారు నా పెళ్లి గురించి నాకు కొన్ని నిశ్చితాభిప్రాయాలున్నై మరో సంగతి. నేను ఎమ్మెస్సీ చదవాలి మా అన్నయ్య— కట్నం డబ్బుతో యూనివర్సిటీకిపొమ్మని సలహా ఇస్తున్నాడు నాకది సుతరామూ ఇష్టంలేదు పైగా మా చెల్లి ప్రభ— పెళ్లి కెదిగి కూర్చుంది. ముందుగా నా పెళ్లేమిటి? అందుకని మా అన్నయ్యకి చెప్పేశాను తనకెలాగూ తప్పదని వాడికి నేనంటే ఎంతో ప్రేమ. తన రైల్వే వుద్యోగంతో అప్పో సప్పో చేసి నాకు ఫీజుల వరకూ పంపితే చాలు. భుక్తి సంగతి ఆ తర్వాత చూస్తాను కనుక మనం 'ఛలో వైజాగ్' అంటున్నాం 'అబ్బాయ్' అంటూ ముగించేడు

దీర్ఘంగా నిట్టూర్చి – 'బాగుంది' – అన్నాం నేమూ, సారథీ

సారథి తన సంగతి తానూ చెప్పేడు అతను టీచర్ కాదలచుకున్నాడు

నా గురించి నెనేమీ అనుకోలేదని పొడిపొడిగా సమాధానం చెప్పేను మనస్సులో శతకోటి ఆలోచనలు నాకు.

కళ్ల ముందేమో —

టీ బీ.తో తీసుకుంటున్న నాన్న, నలుగురు చెల్లెళ్లు; కుడి ఎడమల నిండుకున్న అప్పులు, పల్లెలో ఇంకా మా పేరుమీద మిగిలిన నాలుగెకరాల కొండ్రడ, దాన్ని రచ్చకీడ్చి తమకేమీ పెట్టడం లేదని దెప్పిపొడుస్తూ వుండే ఇద్దరు అక్కయ్యలూ !

రాత్రి పది దాటింది భవిష్యత్తుని గురించిన ఆలోచనలతో ముగ్గురమూ ఇంటి మొహం పట్టేము

అదే మేం ముగ్గురమూ చివరిసారిగా కలుసు కొన్నది.

ఆ తర్వాత విశ్వం నుంచీ తరచూ ఉత్తరాలు వస్తూ వుండేవి. అతను ప్రయోజకుడై తన కలలు పండించుకుంటున్నాడని తెలుసుకుని ఆనందిస్తూ వుండేవాణ్ణి. సారథి గురించి మాత్రం ఈ మధ్యలో నాకేమీ తెలియరాలేదు

నేను ఏ జీ ఆఫీసులో ఉద్యోగంలో చేరేను రజనితో పెళ్లి, సంసార ఝంఝూటం ... అంతా మధ్యమ పురుషుడి మందగమనం !

తెలతెలవారుతూ వుండగా తెనాలి చేరేను

ఇరవై ఏళ్ల తర్వాత నా ఊరులో దిగేను మనస్సు చిత్రమైన అనుభూతికి లోనయింది.

ఊరు పూర్తిగా మారిపోయింది కొత్త బస్ స్టాండు కలకలలాడుతోంది కాలవ కట్టలు అటూ ఇటూ పొట్టి గోడల్ని కట్టించుకున్నై రోడ్లు ఎత్తును పెంచుకున్నై. కొత్త కొత్త షాపులూ, టీ బంకులూ వెలసినై నాజరుపేటకేసి సాగిపోయాను

రోహిణి విశ్వంల పెళ్లి నిరాడంబరంగా జరిగింది.

రోహిణికి మా చిన్ననాటి ముచ్చట్ల గురించిచెప్పి చివర్లో అన్నాను—"నాకు పదిహేడేళ్లఅమ్మాయివుంది. వీడూ నేనూ ఒకే వయసువాళ్లం బహుశా నీకోసం ఇన్నేళ్ళు పడిగాపులు పడ్డట్టున్నాడు" రోహిణి నవ్వింది.

"ఏది ఏమైనా ముది బ్రహ్మచారిగా మిగిలి పోకుండా పెళ్లిచేసుకున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది. మీ దాంపత్యం సుఖప్రదంగా సాగాలని ఆకాంక్షిస్తున్నాను."

రోహిణి విశ్వం కళ్లల్లోకి చూస్తూ తనకళ్ల చికిలించింది.

సారథి జవాబిచ్చేడు, "ఆఫీసరైన భార్య దొరకాలంటే ఈమాత్రం ఆలస్యం తప్పదు."

భోజనాలయిన తర్వాత నేనూ, సారథీ వరండాలో మిగిలేం.

నా గురించిన వివరాలు చెబుతూ అతని గురించి అడిగేను.

సారథి చెప్పసాగేడు "నేను టీచర్‌గా స్థిర పడాలనే నిశ్చయంతో వుండేవాణ్ణి—నీకు తెలుసుగా ఉపాధ్యాయ వృత్తిపట్ల నాకున్న గౌరవం అలాంటిది టీచర్‌గా వో కమిటీ స్కూల్లో చేరేను—అతి స్వల్ప కాలంలోనే అక్కడి రాజకీయాలూ, ఈర్ష్యాద్వేషాలూ, క్రమశిక్షణారాహిత్యం—నా కలలని చెరిపేసి ఆదర్శపు టాకాశంనుంచీ నేలమీదకి లాక్కొచ్చినై. అప్పుడే నాకు భగవాన్ తగిలేడు. "డబ్బు" ఆవశ్యకత గురించి అతడు చేసిన ఉపదేశంలో నాకు జ్ఞానోదయమైంది అతనన్న ఒకే వొక్కమాట నా జీవితచక్రాన్ని తిప్పే సింది. అతనన్నాడు, "నలభై ఏళ్లు నువ్ టీచర్‌గిరీ వెలగబెట్టినా, నాలుగురాళ్లు కూడ బెట్టడం—కల్ల ఈ 'చచ్చు' ఉద్యోగాలకంటే పుచ్చు వేరుశనక్కాయ లమ్ముకోవడం నయం. నిజం ట్రై చేసి చూడు"

ఎందుకో మనసు ఆవైపు మొగ్గింది విజయ వాడకు మకాం మార్చేను. పెళ్లి చేసుకున్నాను మామగారిచ్చిన కొద్దిపాటి పెట్టుబడితో పండ్ల వ్యాపారం మొదలెట్టేను ఏడాది తిరిగేసరికీ నా దుకాణంలో నిమ్మకాయలూ, అరటి ఆకులూ, అరటికాయలూ కూడా చోటు చేసుకున్నాయి పది వేలు కంటబడినై. మరో మార్గం కనబడింది ఉదయాన్నే వందరూపాయలిస్తే సాయంత్రానికి నూటపది వస్తయ్—సన్న సన్న దుకాణాదారులు ఇలా నెట్టుకురావడం నా అనుభవమే నేర్పింది దాన్లో తిప్పేను డబ్బుని మరో మూడేళ్లకి ఈ చిల్లర వ్యాపారమంతా ఎత్తేశాను కోనసీమకు వెళ్లి కొబ్బరి కాయలు బేరంచేసి లారీల కెత్తించటం, విజయ వాడకూ, బందరుకూ సరఫరాచేయుటం. అంతే. కమిషన్ వ్యాపారం నేనుగా పైసా పెట్టక్కర్లేదు. ఇచ్చేవాడు వేరు పుచ్చుకునేవాడు వేరు. మరో రెండేళ్లకి వో పాత ఇల్లు కొనుక్కున్నాను— పాతికవేలకి !

భగవాన్ పిలచేడు. కలసి నాలుగేళ్లు జవుళి వ్యాపారం చేశాము. నా వంతు అరవై వేలు వచ్చిం దంటూ ఇచ్చేడు."

సారథి నాకేసి చూసేడు నా నుంచీ అమిత మైన ఆశ్చర్యాన్ని ఆశించినట్లున్నాడు

నేను "చెప్పు" అన్నట్టు తలవూపేను.

"ఆ తర్వాత ప్రత్యేకించి చెప్పార్సిందేం లేదు





ఉన్న నాలుగురాళ్ళూ వడ్డీకి చేతులు మారుస్తూ వుంటాను. భగవానేమో ఏడాదికోసారి నా వాటా నా కిస్తూ వుంటాడు నేను మా పెద్దోడి పేరున న్యూస్ ఏజెన్సీ తీసుకున్నాను దానిమీద రోజూ వో ఎనభై రూపాయలు వస్తాయ్ ''

ఇంతా చెప్పి ''తెగించి ఒక అడుగేశాను. ఆ తర్వాత మన ప్రమేయమూ లేదు మన ప్రగల్భమూ లేదు అంతా రంగులరాట్నం ఏదో గడిచిపోతోంది'' అంటూ ముగించాడు

నాకేమో ఓ టెక్నికలర్ సినిమా చూసినట్లుయింది 'సిరిదా వచ్చిన వచ్చును' వగైరా పద్యాలూ చెవుల్లో గింగురుమన్నై

''వెళ్తూ వెళ్తూ వో రోజు విజయవాడలో ఆగు వా మకాన్ ఔర్ దుకాన్ చూసి వెళ్దువు గాని మళ్లీ ఎన్నాళ్లకి కలుస్తామో ఏమో'' అంటూ ఆహ్వానాన్ని అందించాడు

''అలాగే. వీలైతే తప్పకుండా వస్తా''నన్న హామీనిచ్చాను

సాయంత్రం నాలుగైంది. సారధి సెలవు తీసుకుని వెళ్లిపోయాడు

''ఏంవిటి ఇంకా విశేషాలు ?'' అంటూ నా ఎదుట కూర్చున్నాడు విశ్వం నా గురించి సారథికి చెప్పిందే విశ్వంకీ చెప్పేను ''సారధి ఎంతగా ఎదిగిపోయాడు !'' అంటూ ఆశ్చర్యాన్ని వెలిబుచ్చాను

విశ్వం నన్నగా నవ్వేడు ''ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే కొన్ని కటువైన నిర్ణయాలు అవసరమే సత్యం నా సంగతి చూడు. నా కాళ్ల మీద నేను నిలబడగలగడమేగాక, జీవితం సాఫీగా, సజావుగా సాగిపోవటానికి అవసరమైన పట్టు చిక్కే వరకూ పెళ్లి చేసుకోకూడదు అని నిర్ణయించుకున్నాను పదహారవ ఏటనే ఆడపిల్లల పట్ల ఆకర్షితుణ్ణాయి, అనేక ఊహాపోహలతో రంగుల కలలు కంటూ వుండే నా వంటి వాడికి నిజానికిఈ నిర్ణయం

చక్రనేమిక్రమం

పెద్ద చేదు మాత్ర అయినా, అన్ని రకాల ఆకర్షణల్నీ పక్కకి నెట్టి నిలబడ్డాను ఐదు డజన్ల స్పూన్స్ సెట్ నుంచీ– టి. వీ, ఫ్రిజ్‌ల వరకూ ఆడంబరమైన సంసార జీవితానికి అవసరమైన ప్రతి ఒక్క వస్తువూ సేకరించి పెట్టుకున్నాను బాంక్ బాలెన్సూ తగినంతగా పెంచుకున్నాను అప్పటికి పెళ్లికూతుళ్ల లిస్ట్‌లో ఆర్థికంగా స్థిరపడిన రోహిణి వంటి అమ్మాయి పేరు పక్కనే టిక్ పెట్టుకున్నాను తప్పదు మరి ఇది ఈ యుగ లక్షణం ఆఫ్టరాల్– ప్రవాహంలో తృణకణాలం మనం కొట్టుకుపోకుండా ఏ రాయినో, రప్పనో చెట్టునో గుట్టనో పట్టుకోక తప్పదు అది ఒక్కొక్కపుడు మన నిర్ణయం కావచ్చు మరో వ్యక్తి ఆసరా కావచ్చు.'' ఒక్కక్షణం ఆగి నాకేసి అదోలా చూస్తూ 'ఏమంటావ్ ?' అన్నాడు

నాలోని మథనను ముఖ కవళికల్లో కనపడకుండా చేసుకుంటూ 'అవునవును' అంటూ ఎదురుగా వున్న మేగజైన్‌ని చేతిలోకి తీసుకున్నాను

ఆ రాత్రి తొమ్మిదవుతుండగా ఇంటూరు చేరేను నా రాకకు అక్కయ్యా, బావా పిల్లలూ చాలా సంబరపడ్డారు.

మగతనిద్ర నుంచీ లేచి చిన్నపిల్లలు పిచ్చికలల్లే వాలిపోయి అల్లరి మొదలెట్టారు తీసుకు వెళ్లిన మిఠాయి అందించాను

''అబ్బ పూస మిఠాయి తిని ఎన్నాళ్లయిందో—'' అంది కామేశ్వరి ఆబగా పొట్లం విప్పి గుప్పెటతో పలుకులు నోట్లో వేసుకుంది

గడియారంలో ఒక చక్రం సమంగా, క్రమంగా తిరుగుతూ వుండాలంటే, మిగిలిన చక్రాలన్నీ పనిచేస్తూ వుండాలి మా అక్కయ్య సంసారంలో చాలా నట్లు వదులుగా వుండటం మాట అటుంచి, ఒక పెద్ద చక్రమే నత్త నడక నడుస్తూ వుంది ఆ చక్రం మా బావ ఆయన శిథిలమైపోయిన అగ్రహారీకుల పురా ప్రాభవానికి వారసుడు చదివిన వైదీకపు ముక్కలు తన పొట్ట నింపగలవేమోకాని, పెళ్లామూ నలుగురు పిల్లల పొట్టలు నింపవు పోయింది పోగా మిగిలిన ఒక ఎకరం మాగాణీలో వచ్చే గింజలు ఒక పూట గ్రాసానికే అంతంత మాత్రం ఇల్లూ, ఇంటికి పట్టిన బూజూ– ఆచార వ్యవహారాల పట్ల వారికున్న నమ్మకాలకి అడ్డంపడుతూఉంటాయి. అన్ని రాజసాలూ అంతకు ముందు తరంతోనే అంతరించిపోయినా– భేషజాలకు మాత్రం కొదువలేదు ఆ భేషజమే మా అక్కయ్య సంసారాన్ని ఎదుగూ బొదుగూ లేకుండా 'గొంగళి' సామెతగా మార్చింది ఆ భేషజమే—అరుప్రాణాల్నీ నెలకు వారంరోజులయినా రాత్రుళ్లు అభోజనం చేయిస్తుంది ఊళ్లోవాళ్లు మాత్రం 'సుందరమ్మ మానానికి మగ్గేతల్లి ! కూటికి లేకపోయినా కొండంత అభిమానం ఆమెకు' అంటారు ''ఉంటే తింటారు, లేకపోతే పస్తుంటారు గానీ ఆ సుందర్రావూ కుటుంబం గడపదాటి రారు'' అని మా బావకీ కితాబు వుంది

దోర వెన్నెల్లో—ఇంటి ముంగిట పడుకున్నాం. చుక్కల చీరని చాందినీగా కట్టించుకుంది ఆకాశం

అక్కయ్య మంచినీళ్ల చెంబు తెచ్చి మంచం కిందపెట్టింది తన మంచంమీద కూర్చుని చెప్ప సాగింది

''పల్లెటూళ్లలో బతకడం మరీ కష్టంగా వుందిరా సత్యం నీ చిన్నప్పుడు తెలుసుగా సావిత్రమ్మ గారింటికి పోయి మజ్జిగ కావాలి అత్తయ్యా అంటే తప్పేళా నిండుగా కవ్వంకింది చల్లపోసి యిచ్చేది ఇవ్వాళ ఈ వూళ్లో పాలు దొరకవు, తాగేనీళ్ళు దొరకవు—మిగిలిన దినుసుల సంగతి చెప్పేదేముంది

చక్రనేమిక్రమం

మీ బావేమో ఈ ఊరు మార్చరు, మా పరిస్థితీ మారదు ఎన్నేళ్లుపోయినా—దినదినగండం నూరేళ్లాయుష్షుగానే వుంది తిండికీ, కట్టుకుంటానికి సరైన చీరాలేక ముకికిపోడుతూ వుండటమూ తప్పటంలేదు''

నా మనసు జలదరించింది చీకటి చీకటిగా వుంది కళ్లముందు

కొద్దిక్షణాల తరువాత—మళ్లీ మొదలెట్టింది అక్కయ్య ''కామేశ్వరికి వచ్చే మాఘమాసంలో పెళ్లి చేద్దామనుకుంటున్నాం''

నా పక్కన పిడుగుపడినట్లు అదిరిపడ్డాను

''నరసింహశర్మగారు అదేరా మీ బావగారి గురువుగారు ఆయన—రజస్వలా కాకమునుపే పిల్ల దానికి మూడుముళ్లూ వేయించమంటున్నారుట మా తోడికోడలు తమ్ముడున్నాడులే ఎక్కడో బస్సుల్లో పనిచేస్తున్నాట్ట వాడికిద్దామని ''

ఆ తర్వాత ప్రత్యేకంగా వినవలసిందీ లేదు పెళ్లిఖర్చు రెండువేలూ నేను సహాయం చేయాలి

నా మేధస్సులో కోటి ప్రశ్నలు

''సూర్యుడులేడు ఉదయం ఎలా వస్తుంది?''

రోహిణీ, సారధీ రూపాలు నా కళ్లముందు మెదిలినై

వాళ్లఆదర్శాలూనూ, ఆచరణలనూ కామేశ్వరితో, మా బావతో పోల్చుకోవడానికి ప్రయత్నించింది మనస్సు

''తెగించి ఒక అడుగేశాను'' సారధి మాటలు గుర్తుకొచ్చినై. కానీ మా అక్కా బావ ? —

తమ చుట్టూ తాము మూడు గీతలు గీసుకుని కూర్చున్నారు ఆ వలయాల్లో క్షణ క్షణం తమను తామే అదుక్కు నెట్టుకుంటూ పాతాళందాకా కూరుకుపోయారు అందుకనే వాళ్ల చేతులు ఎన్నడూ పై అంచును అందుకోలేవు

ఆలోచనలతో నిద్ర పట్టింది.

మర్నాడు — ఇంటికి తిరిగి వచ్చేశాను

* * *

ఆరునెలల తర్వాత —

రెండు కవర్లు వచ్చేయి

ఒకటి — ఇంటూరునుంచీ శుభలేఖ కామేశ్వరి పెళ్లి శ్రీరస్తు శుభమస్తు నుంచీ 'జానక్యాః కమలాంజలి పుటే' మీదుగా ఓం తత్ సత్ మంగళం మహాశ్రీ — వరకూ వుంది.

రెండో కవరు విశ్వం రాశాడు — బొంబాయి నుంచీ రోహిణి అతనికి విడాకుల నోటీసిచ్చిందట! అతని అహంకారాన్ని ఆమె భరించలేదట! సారధి దగ్గర అప్పు తీసుకున్న వాడెవడో అతని తలబద్దలు కొట్టాడట అతనిప్పుడు హాస్పిటల్‌లో వున్నాడట. ఇదీ సారాంశం.

''జీవితం ఏమిటి ?'' ప్రశ్న అయితే

''మారని బుతువుకీ, మారుతున్న విలువలకీ భాష్యం చెప్పలేని వేదాంతి నవ్వు'' — సమాధానం కాబోలు !!

గడియారం పన్నెండుగంటలు కొట్టింది !!! ★


5
SAVAGE
MADE IN INDIA
వలం ఒక అపూర్వానుభ
డప్పుడు మీ నవనాడులలో
పొరలుతున్న శక్తి విరాట్‌స్వరూపమై
శ్రమించగా పొందే ఒక మహానుభూతి –
సావేజ్ అనుభూతి.
సావేజ్ – అఖిల ప్రపంచంలో
అద్వితీయమైన అంచు.
Wiltech India Ltd

విద్యార్థి లోకం వ్యాస రచన పోటీలో ప్రత్యేక బహుమతి రు.150/-లు పొందిన వ్యాసం

మా విద్యార్థిలోకం ఆశయాలు

సరస్వతీ నమస్తుభ్యం అని ఒక బాలునిచేత అక్షరాభ్యాసం ఎప్పుడైతే చేయించారో అప్పటి నుండి అతని మేధస్సు పదునుబెట్టి ఒక ఉత్తమమైన భారత భావిపౌరునిగా తీర్చి దిద్దటానికి ఆ తల్లిదండ్రుల కృషి ప్రారంభం ఆ విద్యార్థి భవిష్యత్తుపై ఆశలు పెంచుకోవడం సహజం నేటి సమాజంలో విద్యార్థి మనసు వికసించేసరికి స్వతహాగా గాని, తలిదండ్రుల అభిలాష ప్రభావ ప్రకారం ఒక ఆశయం ఏర్పడుతుంది ఆ ఆశయ సాధనకు ఆ విద్యార్థి పట్టుదలతో శ్రమిస్తాడనేది వాస్తవము నేటి వ్యవస్థలో విద్యార్థి స్వతహాగా సమాజ ఆర్థిక ప్రభావాలికి అనుగుణంగా మానసిక పరివర్తన కలిగి ప్రస్తుతస్థితి కంటె అత్యున్నత స్థితికి చేరటానికి కావలసిన విద్యార్జన చేయ నభిలషించి దానినే తన ఆశయంగా ఉంచుకొంటాడు

నేడు ఈ సమాజంలో, వ్యవస్థలో రాజకీయపరంగా, సాంఘికపరంగా, ఆర్థికంగా అనేక మార్పులు సంభవించాయన్నది సుస్పష్టం కాని ఆనాటి "మెకాలే" విద్యా విధానమే మారకుండా మనడం విచారకరం దీనివలన సమాజ వాతావరణానికి– విద్యా వాతావరణానికి పొత్తు కుదరక అనేక మౌలికమైన సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి కావున నేటి వ్యవస్థకు అనుగుణంగా మార్పు ఎంతైనా అవసరం అయినా ప్రభుత్వ విద్యా సంస్థలలో నిబంధనలు చాలా వరకు నేటి విద్యార్థులకు ప్రోత్సాహకరంగా లేవన్నది అతిశయోక్తి కాదు ఈ నిబంధనలు అక్కడ అమలు చేస్తున్నప్పటికి అక్కడ కూడ "వ్యక్తిగత" అవినీతి జరుగుతున్నదనేది బహిరంగ రహస్యం అందుబాటులోలేని నిబంధనలవలన, కొన్ని అవినీతికర శక్తులవలన ఓ తెలివైన విద్యార్థి యొక్క ఆశయ సాధనకు విఘ్నం ఏర్పడి అవకాశం పోయి భవిష్యత్తు పాడవడం సహింపరాని విషయం ఈ విధమైన విధానం ప్రభుత్వం అవలంబించటం వలన ప్రయివేట్ రంగంలో కళాశాలలు ఏర్పడి విద్యను బోధించుచున్నవి ఇవి ధనవంతుల చేతులలో వుండి ధనార్జనకు ఓ మార్గంగా ఎన్నుకుంటున్నారు డొనేషన్ల రూపంలో విద్యను అమ్ముతున్నారు కాపిటేషన్ ఫీజుల కాలేజీలో చదివే మాలాటి విద్యార్థుల ఆశయాలు ఆచరణ అనంత విశ్వంలో అరుంధతీ తారలా అందని విధంగా ఉన్నాయన్న నగ్న సత్యాన్ని తెలుపుతున్నాయి అనేకానేక కారణాల వలన ప్రభుత్వ విద్యా సంస్థలలో సీట్లు దొరకక తమ ఆశయ సాధనకై ప్రవేట్ విద్యా సంస్థలలో చేరి ఫీజుల తాకిడికి తట్టుకోలేక మానసిక, సాంఘిక, ఆర్థిక ఇబ్బందులకు మా విద్యార్థిలోకం గురౌతున్నది కడుపులో ఆకలి దహించుతుంటే మనస్సు చదువుపై లగ్నమవదుకదా మేధస్సు శూన్యము


నేడు ఉన్నత విద్య అత్యధికంగా ప్రయివేట్ రంగంలో జరగడం విచారింపదగిన విషయం ప్రభుత్వం అనేక విద్యా సంస్థలను జాతీయం చేస్తున్నప్పటికి వాటికి రెండింతలు ప్రయివేట్ విద్యా సంస్థలు అన్ని రకాల విద్యా బోధనకు ఏర్పడుతూనే వున్నాయి కావుననే నేడు సామాన్య విద్యార్థులకు అందుబాటులో లేని విధంగా వుండి ఉన్నత విద్య నభ్యసించేవారు ఎక్కువగా ధనవంతులై వుంటున్నారు ఒకే విద్యాలయంలో ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణులైనప్పటికి అదే విద్యాలయంలో ఉన్నత విద్య నభ్యసించాలంటే ప్రవేశ పరీక్షలు పెట్టి విద్యార్థిలోక ఆశయాలకు అవరోధం కలిగిస్తున్నారు ఒక విద్యార్థికి ఏ అంశముపై ఆసక్తి వుంటే ఆ అంశంపైనే సమగ్ర విద్య గరిపినచో ఆ విద్యార్థి ఆ రంగానికి ఉపయోగపడును

మా తండ్రులు నేర్పిన విద్యనే మేము నేర్చుతున్న ఈ విద్యా వ్యవస్థను మార్పుచేసి సరిక్రొత్త విద్యా విధానాన్ని నేటి వ్యవస్థకనుగుణంగా రూపకల్పన, మేధావులు విద్యావంతులు చేయవలసి వుంది అనేక అవకతవకలతో వున్న మన విద్యా విధానం "మింగ మెతుకు సంపాదింప నేర్పదు – మీసాలకు సంపెంగ నూనెకై వెతికిస్తుంది–" డాక్టరేట్ బరువేకాని బ్రతుకు నేర్పుట శూన్యము అనే విధంగా వుండి భరింపలేని ఖర్చులతో బరువుగా మారి మా నిత్యజీవితంలో విజ్ఞానదీపాలను వెలిగించాల్సిన విద్య భవిష్యత్తును మంటలలో తగులబెట్టే విధంగావున్నదా అన్పిస్తుంది నేటి విద్యా విధానంవలన నిరుద్యోగ సమస్యపెరుగుతుందే తప్ప విద్యార్థులకు ఒక ప్రయోజనం కలుగుటలేదు అనే తప్పవిజ్ఞుల అభిప్రాయం సరియైనదేకావచ్చు "నేటి కళాశాలలు నిరుద్యోగుల నుత్పత్తిచేసేకర్మాగారములు" అనే నానుడి నేడు వ్యాపించి వున్నదేకదా కావున దీనికి ప్రత్యమ్నాయ విద్యావిధానం ఏర్పరచి మా విద్యార్థుల భవిష్యత్ పట్ల ఒకనమ్మకంఏర్పడి ఆత్మవిశ్వాసంతో మనకలిగే విధంగా మార్పు చేయాలి విద్యార్థుల ఆశయాలకనుగుణంగా వారి ఆశక్తులనుబట్టి వారికి విద్యాభోదన చేయాలి రిజర్వేషన్లు (కేటాయింపులు) పాక్షికంగావుండి కులప్రాతిపదికగాకాక ఆర్థిక ప్రాతిపదిక కలిగి అన్నివర్గాల విద్యార్థులకు అన్వయింపబడే విధంగా ఏర్పాటుచేయాలి నేటి అధికశాతం విద్యార్థులు చదువుచున్న ప్రయివేట్ కళాశాలలను, విద్యాసంస్థలను జాతీయం చేయాలి లేక పూర్తిస్థాయిలో కాపిటేషన్ ఫీజులు రద్దుచేయాలి

ప్రాంతీయభాషలో శాస్త్ర పార్యాంశాలను ప్రవేశపెట్టి విశ్వవిద్యాలయ స్థాయివరకూ ప్రాంతీయభాషని అమలుచేయాలి సాంకేతికవిద్యా రంగంలో నూతనంగా కనిపెట్టబడిన విషయాలను బోధించాలి విజ్ఞులు, విజేతలు, మేధావులు నేటి విద్యను సమన్వయపరచి శాస్త్రీయ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టుటద్వారా నేటి విద్యారంగంలో ఉత్పన్నమౌతున్న అనేకమౌలిక సమస్యలనరికట్టవచ్చును అని విద్యావంతులు, విద్యార్థులు అభిప్రాయ పడుతున్నారు కనుక శాస్త్రీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలి ఈ శాస్త్రీయ విద్య వలన విద్యార్థులు తమవిద్యార్జన అనంతరం ప్రభుత్వోద్యోగాలకై చూడక స్వయంగా ప్రతిభావంతంగా జీవించగలుగుతారు కేంద్రం

(44 వ పేజీ చూడండి)


రచయిత పరిచయం




"పూర్తిపేరు గాలిదేవర వీరవెంకట నాగేంద్ర భగవాన్ వరప్రసాద్ అయినా "ప్రసాద్జీవీ"గా కొందరి సాహితీ మిత్రులకు, మా కాలేజీ విద్యార్థులకు పరిచయమే 10వ తరగతి వరకూ పి జి ఆర్ హైస్కూల్లో చదివిన నేను ఇంటర్ నుండి యిప్పటి ద్వితీయ బి యస్ సి వరకూ ఆదర్శ కళాశాల (కాకినాడ)లోనే చదువుచున్నాను స్వగ్రామం తూర్పు గోదావరిజిల్లా ముమ్మిడివరం తాలూకా సి హెచ్ గున్నేపల్లి తల్లి చంద్రామణిగారు, తండ్రి రామయ్యనాయుడుగారును

ఈ మధ్యే కొన్ని కవితలు సాహిత్య పత్రికలలో ప్రచురింపబడినాయి విద్యార్థి సమస్యలు పరిష్కరించాలనే ధ్యేయంతో ఒక ఆశయానికి కట్టుబడిన నాకు సాహిత్యమంటే అభిమానం ఏదేనీ పోటీకి పంపటం ఇదే ప్రథమం. ప్రత్యేక బహుమతి యిచ్చి ప్రోత్సహించిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక సంపాదక వర్గానికి నా కృతజ్ఞతలు"

— గాలిదేవర వరప్రసాద్


గుణ చిత్ర
బంధాలు అనుబంధాలు
కలర్
దర్శకత్వం. సంగీతం
భార్గవ K V మహదేవన్
నిర్మాణ నిర్వహణ: నిర్మాత:
V.C.గణేశన్ మోహన్
LAKSHMI PUBS
లక్ష్మీ ఫిలింస్


అందరూ నూతన తారలతో సంచలన చిత్రం!
దాసరి నారాయణరావు
కొసరాజు సమర్పించు
కవిరత్నా మూవీస్
KAVIRATHNA MOVIES
ఓ ఆడది ఓ మగాడు
సంగీతం: యం.యస్.విశ్వనాథన్
కెమెరా: కె.యస్.హరి
A
సీడెడ్: వి.యం.సి
గుంటూరు.నెల్లూరు: కళ్యాణి ఫిలిమ్స్
SAI KRISHNA ADS
సాయికృష్ణ



అమితాబ్‌బచ్చన్ పెద్ద గండం గడిచి ఇల్లు చేరుకున్నాడు. అమితాబ్ అతి ప్రమాద స్థితిలో ఆస్పత్రిలో ఉండగా అతను కోలుకోవాలని దేశమంతటా ఎందరో పూజలూ, ప్రార్థనలూ జరిపారు. అదే సమయంలో కొందరు జ్యోతిష్కులు అతని జాతకం పరిశీలించారు.

ఒక జ్యోతిష్కుడి లెక్క ప్రకారం అమితాబ్‌కి ప్రస్తుతం శని మహాదశ నడుస్తోంది. దాని ఫలితమే ఈ అనారోగ్యం. అయితే మరొక జ్యోతిష్కుడి లెక్క ప్రకారం శని ప్రస్తుతం ఉన్న స్థానం మంచిని చేసే స్థానం గనుక అమితాబ్ గండం గడిచి బైట పడగలిగాడని. మొదటి జ్యోతిష్కుడి లెక్కలో నవంబర్ 10 తర్వాత అమితాబ్ పూర్తిగా ఆరోగ్యవంతుడవుతాడు. అయినా శనికీ, రాహువుకీ శాంతి యజ్ఞాలు జరిపించితే చాలా మంచిది.

రెండో జ్యోతిష్కుడి లెక్కలో అమితాబ్‌కి ఇంకా మరో రెండేళ్లు అంత మంచికాలం కాదు. 1983–84లో జయభాదురి మళ్లీ చలనచిత్ర రంగంలో ప్రవేశిస్తుందని ఈ జ్యోతిష్కుడి అంచనా.

అమితాబ్‌బచ్చన్ 1942 అక్టోబర్ 11వ తేదీన అలహాబాద్‌లో పుట్టాడు. ఒక జ్యోతిష్కుడి లెక్క ప్రకారం అమితాబ్‌బచ్చన్‌కి 80 సంవత్సరాలు ఆయుర్దాయం ఉంది. 40 సంవత్సరాల వయస్సు దాటిన అమితాబ్‌బచ్చన్ తిరిగి కోలుకొని మామూలుగా నటించడం ప్రారంభిస్తే మరో అయిదేళ్లదాకా అతనికి ఎదురులేదని సినీ జ్యోతిష్కుల అంచనా.

భార్యంటే భయమా ?

బొంబాయి సేఠ్ స్టూడియోలో దిలీప్ కుమార్‌తో 'మజ్‌దూర్' చిత్రం షూటింగ్ జరుగుతోంది. చాలా మామూలు షాట్. కానీ ఎంతకూ దిలీప్‌కుమార్ సరిగ్గా చెయ్యలేకపోతున్నాడు. రీటేక్ ... రీటేక్ ... కారణం ఏమిటా అని చూస్తే సెట్లో ఎదురుగా దిలీప్ భార్య సైరాబాను కూర్చొని ఉంది. ఆవిడంటే అంత భయమా ? అని కొందరు మనసులో అనుకుంటూ ఉంటే; దిలీప్ కుమారే చెప్పాడు : ''అంత అందమైన భార్య ఎదురుగా ఉంటే నాకు ఏకాగ్రత కుదరడంలేదు''



అని — రెండో పెళ్లి తర్వాత సైరాబానుకి ఇంకా భర్తమీద కోపం పోలేదనీ, అందుకని ఇలాంటి పొగడ్తలతో దిలీప్ ఆమెని కాకా పడుతున్నాడనీ ఒక సినీ మనిషి వ్యాఖ్యానించాడు. మొత్తంమీద సైరా సాన్నిధ్యంలో దిలీప్ షాట్ తృప్తిగా చెయ్యలేకపోయాడు. ఆమెని తీసుకొని మేకప్‌రూమ్‌కి వెళ్లి, చాలాసేపు కబుర్లుచెప్పి ఆమెని పంపించేసి తిరిగి సెట్లోకి వచ్చిన తర్వాతనే దిలీప్‌కుమార్ ఆ షాట్ రీటేక్ లేకుండా చేశాడు. ఆ తర్వాత మరెన్నో షాట్స్ సునాయాసంగా చేసి పారేశాడు.

రేఖకు మరో పెళ్లా ! ?

అమితాబ్‌బచ్చన్, రేఖా ప్రేమ వ్యవహారం అందరికీ తెలిసిందే. అమితాబ్ రేఖని తిరుపతిలో పెళ్లి చేసుకున్నాడన్నది కూడా పాత వార్తే. అయితే ఒక ప్రక్క అమితాబ్ ఆస్పత్రిలో అతిప్రమాద స్థితిలో ఉండగా మరొక ప్రక్క రేఖా, సునీల్‌దత్ కొడుకు సంజయ్‌దత్‌తో ప్రేమకలాపాలు సాగిస్తున్నట్టు నిన్న మొన్నటి వార్త — ఇంకా తాజావార్త ఏమిటంటే తనకంటే వయసులో చాలా చిన్నవాడైన సంజయ్‌దత్‌ని రేఖా పెళ్లి చేసేసుకుందని — ఈ పెళ్లి గురించి చాలా వార్తలు. రేఖా—సంజయ్ పెళ్లి



చేసుకుని సునీల్‌దత్ ఇంటికి వెళ్లి అతని కాళ్లమీద పడి ఆశీర్వదించమన్నారనీ, సునీల్‌దత్ ఆశీస్సుకి మారుగా రేఖా చెంప వాయించాడనీ, సంజయ్ కోపంతో తండ్రిమీద చెయ్యెత్తాడనీ, సునీల్‌దత్ కొడుకుని ఇంట్లోంచి గెంటేశాడనీ సంజయ్ రేఖా ఇంట్లోనే మకాం పెట్టాడని — ఇన్ని వార్తలు ఇలా ఎన్నో పత్రికల్లో వస్తుండగా ఒక ప్రముఖ సినిమా పత్రికకి సంజయ్‌దత్ ఒక ఉత్తరం రాస్తూ, రేఖాకీ తనకీ పెళ్లివార్త పూర్తిగా అబద్ధం అనీ, తండ్రికీ తనకీ గొడవలేవీ లేవనీ, అబద్ధపు వార్తలతో తమ పరువు బజారు కెక్కించిన వారిపై తనూ, తన తండ్రీ చట్ట సంబంధమైన చర్యలు తీసుకోబోతున్నామనీ వివరించాడట. ఏది నిజమోగానీ, ప్రస్తుతం హిందీ హీరోయిన్స్‌లో నెంబర్ వన్ హీరోయిన్ రేఖా ఇలాంటి వేడి వార్తల్లో కూడా నెంబర్ వన్‌గానే ఉంటోంది ఎప్పుడూ ... *

సీరియల్

జీవన్మృతులు

ఇంగ్లీషు మూలం: బ్రామ్ స్టోకర్

స్వేచ్ఛానువాదం: కొలను వెంకట దుర్గాప్రసాద్



(గత సంచిక తరువాయి)

మిస్ మినాముర్రే మిస్ లూసీవెస్టెన్‌రాకు రాసిన ఉత్తరం

మే 9.

నా ప్రియమైన లూసీకి,

తరగని పని వుండడంచేత, నీకు ఉత్తరం రాయడం ఆలస్యం చేసాను, క్షమించు. ఈ స్కూలు టీచరు జీవితం ఒక్కోసారి చాలా కష్టమనిపిస్తోంది సముద్రపు ఒడ్డున స్వేచ్ఛగా మాట్లాడుకుంటు, గాల్లో మేడలు కట్టుకుంటూ, నీతో గడపాలని ఉవ్విళ్ళూరుతున్నాను ఇప్పుడు నేను చాలా కష్టపడి చదువుతున్నాను ఎందుకంటే, జోనాథన్‌కు సరిజోడిగా వుండాలని షార్టుహాండ్ బాగా నేర్చుకుంటున్నాను మా పెళ్ళయితే, నేను జోనాథన్ పనులకు ఉపయోగకరంగా వుండాలి నేను షార్టుహాండ్ నేర్చుకున్నట్టయితే, అతను ఏం చెప్పినా నేను అది నోట్ చేసుకుని, టైప్ చేసి ఇవ్వగలను టైప్‌రైటింగ్ కూడా బాగా నేర్చుకుంటున్నాను. మేం ఇద్దరం ఉత్తరాలు ఒక్కోసారి షార్టుహాండులోనే వ్రాసుకుంటూ వుంటాం అతని దగ్గర డైరీ షార్టుహాండ్‌లోనే వుంటుంది నేను నీ దగ్గరి కొచ్చినపుడు, నేను అట్లాంటి డైరీ ఒకటి మొదలు పెడతాను ఏదో రెండు పేజీలు రాసేసి వూర్కునే డైరీ మొదలుపెట్టను నా భావాలకు ఒక రూపాన్ని నా డైరీలో తీసుకువస్తాను నా డైరీ ఇతర్లు చదవడానికి బాగుండకపోవచ్చు అయినా నేను రాసేది వాళ్ళకోసం కాదు కదా! నా డైరీని జోనాథన్‌కు చూపిస్తాను బాగుంటుందనిపిస్తే అయినా అట్లా షార్టుహాండ్‌లో రాసుకోడం అభ్యాసం చేసినట్టు కూడా వుంటుంది నేను ఒక విలేఖరిలా వుందామనుకుంటున్నా ఇంటర్వ్యూలు చేస్తాను, పరిసరాలను వర్ణిస్తాను సంభాషణలు గుర్తుపెట్టుకుంటాను కొద్దిగా అభ్యాసం చేస్తే, ఒక రోజున మాట్లాడినవి, విన్నవి, జరిగినవి అన్నీ గుర్తుపెట్టుకోవచ్చు—అని ఎవరో చెప్పారు అట్లా అభ్యాసం చేసి చూడాలి నా ప్లానులు కొన్ని వున్నాయి నీ దగ్గర కొచ్చినపుడు అవి చెప్తాను ట్రాన్సిల్వేనియాలో వున్న జోనాథన్ దగ్గర్నించి గబగబా కొన్ని వాక్యాలు రాసిన ఉత్తరం వచ్చింది క్షేమంగానే వున్నానని, వారం రోజుల్లో వస్తున్నాననీ రాసాడు అతని గురించి చాలా వినాలని ఉవ్విళ్ళూరుతున్నాను అతడు చాలా దేశాలు చూస్తున్నాడు అన్ని దేశాలు మేమిద్దరం కలిసి మళ్ళా చూడగలమా అనిపిస్తోంది ఇప్పుడే పది గంటలు కొట్టింది ఇక వుంటాను.

నీ ప్రియమైన
మినా

తాజాకలం — నీ ఉత్తరంలో అన్ని విషయాలు వ్రాయి నీ విషయాలు ఏవీ రాయటంలేదు చాలా కాలంగా వంకీజుత్తు, అందంగా పొడుగ్గా వున్న మనిషిని గురించి కొన్ని విన్నాను !!!

లూసీ వెస్టెన్‌రా మినా ముర్రేకు రాసిన ఉత్తరం

17, చాతమ్ వీధి,
బుధవారం

నా ప్రియమైన మినా !

నాకు ఉత్తరాలు రాయడానికి బద్ధకించి నన్ను చాలా హింస పెడుతున్నావని చెప్పాల్సివస్తోంది మనం విడిపోయిన తర్వాత నీకు రెండు ఉత్తరాలు రాసాను మొన్న నువు రాసిన ఉత్తరం మాత్రమే రెండవది అయినా నేను నీకు రాయాల్సిందేమీలేదు నిజంగా నీకు నచ్చే విషయం ఏవీలేదు రాయడానికి పట్టణం హాయిగా వుంది చిత్రకళా ప్రదర్శనలకు వెళుతున్నాం పార్కుల్లో షికారు కూడా వంకీల జుత్తు, పొడుగాటి మనిషి గురించి చెప్పాలంటే, ఒకసారి ఒక ప్రదర్శనలో కలిశాడు బహుశా అతని గురించే అనుకుంటా నువు విన్నది ఎవరో నీకు కథలల్లి చెపుతున్నారనుకుంటా. ఆ పొడుగాటి మనిషి పేరు ఆర్థర్ హోల్మ్‌వుడ్ అప్పుడప్పుడు మా ఇంటికి వస్తూ వుంటాడు మా అమ్మా అతను ఎక్కువ కబుర్లు చెప్పుకుంటూ వుంటారు. ఓసారి ఒకతన్ని కలిశాం అతడు నీకు బావుంటాడు జోనాథన్‌తో నీ పెళ్ళి ఇంకా నిశ్చయం కాకపోతే చెప్ప అతను నీకు సరిజోడి, అందగాడు, బాగా వున్నవాడు వాళ్ళది మంచి కుటుంబం అతను డాక్టర్ చాలా తెలివైనవాడు తలపునకొచ్చేవాడు అతనికి తొమ్మిదేళ్ళు— అంటే ఇరవై తొమ్మిది అతను ఒక పిచ్చాసుపత్రి నడుపుతున్నాడు హోల్మ్‌వుడ్ అతన్ని నాకు పరిచయం చేసాడు అప్పుడప్పుడు మా ఇంటికి వస్తూ వుంటాడు అతనిలా స్థిరమైన భావాలు కలవాడ్ని నేను అసలు చూడలేదు చాలా నెమ్మది గలవాడు ఎప్పుడూ చెదిరినట్టు కనిపించడు అతని నిగ్రహాంచూస్తుంటే నాకు ఆశ్చర్యమేస్తుంది అతనికి మనుషుల మొహంలో సూటిగా చూసే అలవాటు వుంది, వాళ్ళ ఆలోచనలు చదువుతాడేమో అన్నట్టుగా నన్ను కూడా అలాగే చూస్తుంటాడు నేను గొప్పలు చెప్పుకోడం లేదుగాని, అతను నా మనసు తెలుసుకోలేడు ఆ విషయం నా కళ్ళజోడు లోంచి చూసి తెలుసుకున్నాను అసలు నీ మొహాన్ని నువు చదవడానికి ఎప్పుడైనా ప్రయత్నించావా? నేను చేసాను ఈ పరిశీలన చెడు పద్ధతి కాదని చెప్తాను దీని గురించి నువు తెలుసుకుంటే మంచిది నేను ఒక పరిశీలింపదగ్గ మనిషినని అతను నాతో అంటుంటాడు ఒప్పుకోవాలనుకుంటాను నాకు బట్టలమీద అంత శ్రద్ధలేదని నీకూ తెలుసు ఆధునికంగా బట్టలు వేసుకోడం అంటే, నాకు బోర్! చెత్తమాట వాడాను ఆర్థర్ రోజూ అదే అంటుంటాడు అన్నీ చెప్పేశాను, మినా! చిన్నప్పట్నించి మన మధ్య రహస్యాలు మిగలకుండా చెప్పుకున్నాం కలిసి తిన్నాం, కలిసి పడుకున్నాం కలిసి నవ్వాం, కలిసే ఏడ్చాం నేను చాలా చెప్పాను అయినా ఇంకా చాలా చెప్పాలి ఓ మినా! ఇంకా నన్ను అర్థం చేసుకోలేదా? అతడ్ని నేను ప్రేమిస్తున్నాను. ఈ విషయం రాస్తోంటే సిగ్గు ముంచుకొస్తోంది అతనూ నన్ను ప్రేమిస్తున్నా, ఆ విషయం ఎప్పుడూ మాటల్లో చెప్పలేదు కానీ, మినా! నేను అతన్ని ప్రేమిస్తున్నాను, నేను అతన్ని ప్రేమిస్తున్నాను, నేను అతన్ని ప్రేమిస్తున్నాను! నేను నీకు బాగా దగ్గరయి మాట్లాడుతున్నట్లుగా వుంది మనిద్దరం బట్టల్లేకుండా చలిపొయ్యి దగ్గర కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నట్టుగా వుందిప్పుడు నా భావాలు నీకు చెప్తాను. అసలు ఈ ఉత్తరం

జరిగిన కథ—5: 'తను ఇక్కడ బందీ' అని తెలుసుకొన్న జోనాథన్‌లో భయంకరమైన ఆలోచనలు కల్గుతుంటాయి తనని తినబోయిన దెయ్యాల్ని అడ్డుకొని వాటిని సమాధాన పరచి పంపుతాడు డ్రాకులా అసలు డ్రాకులా మనిషి కాదేమో అనే అనుమానం జోనాథన్‌కి కల్గుతుంది. అతను ఇక్కడి విషయాల్ని ఉత్తరాల ద్వారా తనవారికి తెలియపర్చడానికి చేసిన ప్రయత్నాలను డ్రాకులా అడ్డుకొంటాడు ఇక తన చావు దగ్గిర పడిందని తెలుసుకొన్న జోనాథన్ అక్కడి నుంచి తప్పించుకోవడాన్కి మార్గాలు వెతుకుతుంటాడు

ఎట్లా నీకు రాయగలుగుతున్నానో తెలీడంలేదు. రాయడం ఆపేస్తాను. లేకపోతే చించేస్తాను. కానీ రాయాలనిపిస్తోంది. ఎందుకంటే, నీకు అన్నీ చెప్పాలి ! దీన్ని గురించి నువ్వు ఏమనుకుంటున్నావో నాకు జవాబు వెంటనే రాయి. మినా, రాయడం ఆపేస్తాను గుడ్‌నైట్! నా గురించి, నా సంతోషం గురించి దేవుడ్ని ప్రార్థించు

'లూసి'

తాజా కలం ' ఇది రహస్యం అని వేరే చెప్పనక్కర్లేదనుకుంటా ! మళ్ళీ గుడ్‌నైట్ !

'లూ'

లూసీ వెస్‌టెన్‌రా మినాముర్రేకు రాసిన ఉత్తరం

మే, 24

నా ప్రియమైన మినా,

కృతజ్ఞతలు, నీ మధురమైన ఉత్తరానికి మళ్ళీ మళ్ళీ కృతజ్ఞతలు నా భావాలు నీకు చెప్పగలిగినందుకు, నువు నన్ను అర్థం చేసుకున్నందుకు చాలా సంతోషంగావుంది

ప్రియమైన మినా, అసలు వర్షంరాదు, వస్తే ఏరువై పారుతుంది అన్న సామెత ఒకటుంది ఇప్పుడు నా పరిస్థితి అలాగేవుంది. రేపు సెప్టెంబర్‌కి నాకు ఇరవై ఏళ్ళు ఇప్పటివరకు ఒక్క సంబంధం



కూడా అసలు అనుకోలేదు కానీ ఈ రోజు ఒక్కసారే మూడు సంబంధాలు వచ్చాయి గమ్మత్తుగావుంది, ఒకేరోజున మూడు సంబంధాలు! భయమేయడం లేదూ ? మిగతా ఇద్దరి గురించి నాకు చాలా విచార మేస్తోంది, నిజంగా. ఓ మినా! నిజంగా ఈ సంతోషంలో నాకేం చెయ్యాలో తోచడంలేదు. మూడు సంబంధాలు ఈ విషయం మరో ఆడపిల్లకు చెప్పకు, దేవుడుమీద ఒట్టే! ఎవరికైనా చెప్పావనుకో, వాళ్ళు ఊహల్లో తేలిపోతారు మొదటిరోజు కనీసం ఆరు సంబంధాలన్నా రాలేదే అని వూహిస్తూ బాధపడిపోతారు, ఇదేదో చాలా తేలికైన విషయంలా కొంతమంది అమ్మాయిలు ఎందుకూ పనికిరారు. ప్రియమైన మినా, నువ్వూ, నేనూ అబ్బాయిల్ని ఎంచుకున్నాం. త్వరలో సంసారంలోపడి పాతబడిపోతాం అన్నట్టు, ఆ ముగ్గురి గురించి చెప్తాను కానీ నువ్వు ఇది చాలా రహస్యంగా వుంచాలి ఎవరికీ చెప్పకూడదు, మీ జోనాథన్‌కు తప్ప అతనికి చెప్ప ఫర్వాలేదు నేనే నీ స్థానంలో వున్నట్టయితే, నేను ఆర్థర్‌కు చెప్పేదాన్ని. భార్య భర్తకు అన్ని విషయాలు చెప్పాలి అవునా ? నేను వ.టుకు అంతే! దాపరికం లేని ఆడవాళ్ళను, అంటే భార్యలనుకో, మగవాళ్ళు ఎక్కువ ఇష్టపడతారు కానీ ఆడవాళ్ళు దాపరికం లేకుండా వుండలేరు. సరే, అసలు సంగతి రాస్తాను. ఒకతను ఉదయం వచ్చాడు అతని గురించి నీకు చెప్తాను. అతను డాక్టర్ జాన్ సెవార్డు. పిచ్చాసుపత్రి నడుపుతున్నాడు. విశాలమైన నుదురుతో మొహం బలంగా వుంటుంది. నెమ్మదిలా కనిపిస్తాడుగానీ, కాస్త బెదురుమనిషి. ఏవిటో చిన్న చిన్న విషయాలు మననం చేసుకుంటూ, గుర్తు చేసుకుంటాడు. ఒకసారి అట్లా చేస్తూ కుర్చీలో వుంచిన తన టోపీమీద కూర్చోబోయాడు నెమ్మది మనుషులెప్పుడూ అలా చెయ్యరు ఇతను కంగారు మనిషిలా వున్నాడు కానీ అతను కంగారు పడనట్టుగా నటిస్తూ, చేతిలో ఓ కత్తి పెట్టుకుని ఆడడం మొదలుపెట్టాడు అతనలా చేస్తోంటే నాకు 'కెవ్వు'మని అరుద్దామని పించింది. అతను ఎటువంటి దాపరికం లేకుండా నాతో మాట్లాడాడు నా గురించి చాలా తక్కువ తెలిసినా, అతనికి నేను నచ్చానట అతని జీవితంలో నేను ప్రవేశిస్తే ఆనందిస్తాడట. నేనుగనక అతన్ని పట్టించుకోకపోతే, ఎంత బాధ పడిపోతాడో చెప్పాడు కానీ నేను ఏడ్చేసరికి తానొట్టి వెధవనని తిట్టుకుంటూ, నన్ను ఇక బాధపెట్టనని చెప్పాడు. నన్ను ప్రేమించడంలేదా అని అడిగాడు లేదని తలూపాను. అప్పుడతని చేతులు వణికాయి. నీ మనసులో మరెవరైనా వున్నారా అని సంకోచిస్తూ అడిగాడు. అతను చాలా తెలివిగా అడిగాడు. నాకు అతనిమీద వున్న మంచి అభిప్రాయం పోగొట్టుకోవడం ఇష్టం లేదట పూర్కే నా మనసు ఎవరిమీద వుందో కనుక్కోడానికి అలా అడిగాడట. నా మనసులో ఎవరూ లేనట్టయితే, అప్పుడు ఆశపడేవాడట. మినా, ఆ సమయంలో, నా మనసులో ఒకరున్నారని అతనికి చెప్పేయడం భావ్యం అనిపించింది. అదే చెప్పాను వెంటనే అతను లేచాడు. గంభీరంగా మారిపొయ్యాడు. నా రెండు చేతులు పట్టుకుని నా ఆనందాన్ని కాంక్షిస్తున్నట్టు చెప్పాడు ఎప్పుడైనా స్నేహితుడు అవసరం కలిగితే, తనని స్నేహితునిగా భావించుకోమన్నాడు. ఓ మినా! నాకు దుఃఖం ఆగలేదు. ఈ ఉత్తరం కన్నీళ్ళతో ఇంకిపోయింది, క్షమించు. ఏదైనా మనువు కుదిరితే బాగానే వుంటుందిగానీ, ఇలా జరిగితే చాలా బాధగా వుంటుంది నిన్ను ఎంతగానో ప్రేమించే మనిషి ఒకతను, బద్దలైన హృదయంతో తిరిగి వెళ్ళిపోతుంటే ఎంత విచారంగా ఉంటుంది! అతను మళ్ళీ చూస్తానని ఏదో అంటాడు. కానీ, అతన్ని జీవితంలో మళ్ళీ కలిసే అవకాశం లేకుండా పంపేస్తే ఎంత దయనీయంగా వుంటుంది. మినా, నా ఉత్తరాన్ని రాయడం ఆపేస్తాను, నా మనసు బాగోలేదు ఓ పక్క సంతోషంగా వుందనుకో.

సాయంత్రం

ఆర్థర్ ఇప్పుడే వెళ్ళాడు ఉత్తరం ఆపేసి నప్పటికన్నా, ఇప్పుడు నా మనసు చాలా బాగుంది రెండో అతను గురించి చెప్తాను. అతను మధ్యాహ్నం వచ్చాడు. టెక్సాస్ నుంచి వచ్చిన అమెరికా అతను చాలా బాగున్నాడు. అతను వయసుకు చాలా చిన్నవాడిలా కనిపించినా, అతను ఎన్నో ప్రదేశాలు చూసాడన్నా, సాహసాలు చేసాడన్నా, నమ్మబుద్ధి కాదు. నల్లవాడు ఒకడు డెస్‌డెమోనా చెవులో ప్రమాదకరమైన ఏటిని పారేటట్టు చేస్తే, నాకు ఆమెమీద జాలి పుట్టుకొచ్చింది. మన ఆడవాళ్ళందరూ పిరికివాళ్ళనుకుంటాను మనల్ని భయాల నుంచి రక్షిస్తాడని ఒకడ్ని చేసుకుంటాం నేః మగాడ్ని అయితే, ఎవరైనా అమ్మాయి నన్ను ప్రేమించేట్టు చెయ్యాలంటే ఏం చెయ్యాలో నా కిప్పుడు తెలుసు మిస్టర్ మోరిస్ అట్లాగే కథలు చెప్తా౦ ఆర్థర్ ఎప్పుడూ చెప్పడు అయినా ఏవిటో ముందే చెప్తున్నాను ఆర్థర్ గురించి ముందు మిస్టర్ క్విన్సే పి మోరిస్ గురించి చెప్తాను. అతను నన్ను ఒంటరిగా చూసాడు మగాడు ఆడదాన్ని ఒంటరిగానే చూస్తాడు కానీ ఆర్థర్ నన్ను ఒంటరిగా చూడడానికి రెండుసార్లు ప్రయత్నించాడు అందుకు నేను చేయవలసినదంతా చెప్పాను నాకేం సిగ్గులేదు ఇది చెప్పడానికి ముందు మోరిస్ గురించి చెప్తాను. మిస్టర్ మోరిస్ కొత్తవాళ్ళ దగ్గర మంచి భాష ఉపయోగించి మాట్లాడతాడు. బాగా చదువుకున్నవాడు. అతని ప్రవర్తన చాలా బాగుంటుంది అతను కాస్త అమెరికా యాసతో మాట్లాడగా నేను విస్తుపోడం చూసాడు నేను వున్నప్పుడల్లా చాలా తమాషా కబుర్లు చెప్పేవాడు కొత్తవాళ్ళయితే, అతని యాసకు విస్తుపోవాలి అతని భాష కొత్తగా వుంటుంది, అదోరకం యాస నేనెప్పుడైనా యాసగా మాట్లాడగలనని అనుకోడం లేదు ఆర్థర్‌కి ఈ భాష నచ్చినట్టు లేదు, ఎందుకంటే అతను తన భాషలో ఆ మాటల్ని ఉపయోగించి మాట్లాడలేదు మిస్టర్ మోరిస్ నా ప్రక్కన కూర్చున్నాడు అట్లా కూర్చునందువల్ల చాలా సంతోషంగా వున్నట్లు కనిపించాడు కొద్దిగా కంగారు పడుతున్నట్లుగా కూడా గమనించాను నా చేతిని తన చేతిలోకి తీసుకుని అన్నాడు "మిస్ లూసీ, నేను నీకు తగినవాడ్ని కానని తెలుసు కానీ, నీకు నచ్చినవాడు దొరికేదాకా వున్నావనుకో, కాలాతీతం అయిపోతుంది అందుకని నువు నాతో చేతులు కలిపి ఒకే బాటలో ప్రయాణం చేయకూడదూ ?"

అతను చాలా సరదా మనిషిలా కనిపించాడు ఇతన్ని కాదనడానికి, పాపం ఆ డాక్టర్ సెవార్డు విషయంలో పడ్డంత కష్టం వుండదనిపించింది. సాధ్యమైనంత నెమ్మదిగా చెప్పాను నాకు మరొకరితో జీవితాన్ని పంచుకుని ప్రయాణం చేసే అవసరం లేదని. దాంతో అతను సాడిగా మాట్లాడ్డం మొదలెట్టాడు తనేమైనా తప్పు చేసినట్టయితే, క్షమించమని అడిగాడు. అట్లా అన్నప్పుడు అతను గంభీరంగాలేడు. నేను మాత్రం గంభీరంగా వుండక తప్పలేదు మీనా, ఏమిటే ఇట్లా అందర్నీ విదిలించి పారేస్తోంది అని నువ్వు అనుకోవచ్చు కానీ రెండో అతన్ని కూడా అదే రోజున తిరస్కరించగలిగినందుకు నేను గెలిచినంత సంతోషంగా వున్నాను. తర్వాత నేను మాట్లడకముందే, తన ప్రేమను వివిధ రకాలుగా వెల్లడించసాగాడు. తన హృదయాన్ని, ఆత్మను నా కాళ్ళదగ్గర పడేసినంతగా ప్రవర్తించాడు. మొగాడు ఎప్పుడూ సంతోషంగా వుంటాడనిపించ లేదు అతన్ని చూస్తే. ఎంతో సరదాగా వుండే మనిషి చిటికలో అలా అయిపోయాడు నా మొహంలో భావం గ్రహించినట్టున్నాడు. అతని పురుష అహం గుర్తుకొచ్చి లేచాడు. నా మనసులో ఎవరూ లేరేమోనని ప్రేమించానన్నాడు.


'లూసీ, నువ్వు చాలా నిజాయితీగలదానివని నాకు తెలుసు నువ్వు ఎంతో మంచిదానివన్న నమ్మకం



ఇటీవల నాగపూర్‌లో స్వరవల్లరి సంగీత సభ ఆధ్వర్యంలో శ్రీ బోడావుల సీతారామయ్య హరికథాగానం, ఈలపాట (శాస్త్రీయ సంగీతం) కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సందర్భంలో సంస్థ అధ్యక్షుడు శ్రీ కె. మురళీకృష్ణ హరిదాసుని సన్మానిస్తున్న దృశ్యం.

హిప్నాటిజం మేము నేర్చుకుంటున్నాం
మీరు కూడా నేర్చుకోండి.





నా పేరు ప్రసాద్....

"నేను కనీసం పదవ తరగతి కూడా చదవలేదు. నేను క్రిష్టియన్‌ని. డాక్టరు వాసుగారికి హిందువులు, ముస్లిములు, క్రిష్టియన్లు శిష్యులు వున్నారు.

నేను డాక్టరు వాసు గారి వద్ద హిప్నాటిజం నేర్చుకుంటున్నాను. నా మిత్రులు కొందరు "నువ్వు డాక్టరుగారివద్ద ఏమి నేర్చుకున్నావో చేసిచూపించు" అని నన్ను బలవంతం చేశారు. ఆ రోజున నేనిచ్చిన ప్రదర్శనలోని కొన్ని ఫొటోలు ఇక్కడ ఇచ్చాను. డాక్టరుగారు లేకుండా, కనీసం డాక్టరు గారితో చెప్పనైనా చెప్పకుండా స్వతంత్రంగా సులువుగా నేను ఈ ప్రదర్శన యివ్వగలిగాను"





నేనే కాదు. డాక్టరుగారి శిష్యులందరూ ప్రాక్టికల్ ట్రెయినింగ్ క్లాసులలో అద్భుతంగా కనిపించే ఈ పనులను అవలీలగా చేసి చూపిస్తున్నారు.

హిప్నాటిజం నేర్చుకోండి. హిప్నాటిజంను స్త్రీలు, పురుషులు అందరూ నేర్చుకోవచ్చు. హిప్నాటిజం అంటే సెల్ఫ్ కంట్రోలు. హిప్నాటిజం అంటే సెల్ఫ్ డెవలప్‌మెంట్. హిప్నాటిజం అంటే జీవితంలో నువ్వు కోరిన దానిని నీ చేత విజయవంతంగా సాధింపజేసే సాధనం.





హిప్నాటిజం వల్ల నిన్ను నువ్వు బాగు చేసుకోగలవు. నిన్ను నమ్మిన పదిమందిని బాగు చేయగలవు. బాబాలు, యోగులు, ఆచార్యులు, మహర్షులు ప్రదర్శించే అద్భుతాలను నువ్వు అతి సులువుగా చేసి చూపగలవు. దేశ విదేశాలలో కీర్తి ధనం, కృతజ్ఞత సంపాదించగలవు.

హిప్నాటిజం స్వయంగాగాని పోస్టు ద్వారా గాని నేర్చుకోవచ్చు. హైదరాబాదులో ఉన్నవారు స్వయంగా నేర్చుకోండి. ఇతరులు పోస్టు ద్వారా నేర్చుకోవచ్చు. స్వయంగా నేర్చుకున్నా, పోస్టు ద్వారా నేర్చుకున్నా హిప్నాటిజంలో మీరు నైపుణ్యం సాధించగలరు. పోస్టు ద్వారా వివరములకు రూ. 5లు ఎం. ఒ. చేయండి.





డాక్టర్ వాసూప్,


హోమియోపతి. యోగా &

హిప్నో థెరఫీ హాస్పిటల్,


H.I.G, బ్లాక్ 4, భాగ్‌లింగంపల్లి,


హైదరాబాద్–500 044.











ఫుండబట్టే, నీలో ఇప్పటివరకూ మాట్లాడగలిగాను ఓ మంచి స్నేహితునికి చెప్పినట్టు జవాబు చెప్పు నీ మనసులో ఎవరైనా వున్నారా ? ఒకవేళ వున్నట్టయితే, పిసరంత బాధకూడా కలిగించను నువ్వు అవునంటే, ఒక మిత్రుడిగా మిగిలిపోతాను

మీనా ! మగవాళ్ళు స్త్రీల పట్ల ఎందుకంత ఉన్నతంగా ప్రవర్తిస్తారు ? నిజానికి, గొప్ప హృదయం గలిగిన ఈ మగాళ్లతో నేను ఆడుకుంటున్నట్టుగా వుంది నాకు ఏడుపొస్తోంది ఇంత బేలనయి పోయానేమిటా అని నువ్వు అనుకుంటావు ఇదంతా చాలా చెడ్డతనం అనిపిస్తోంది అసలు ఒకమ్మాయి ముగ్గుర్ని ఎందుకు చేసుకోనివ్వరు ? ముగ్గురు కాకపోతే, ఎంతమందినైనా, ఎందుకు చేసుకోనివ్వరు ? అట్లా వీలుంటే, ఈ బాధలు వుండవుకదా ! కానీ ఇది సంప్రదాయం కాదు, అందువల్ల దాని గురించి చెప్పకూడదు నాకు దుఃఖం వస్తున్నా ఆపుకుని, అతని కళ్ళలోకి చూస్తూ చెప్పాను

'నేను ఒకతన్ని ప్రేమిస్తున్నాను అతను నన్ను ప్రేమిస్తున్నట్టు చెప్పకపోయినా, అతను నన్ను ప్రేమిస్తున్నాడు' అతనికి వున్నదున్నట్టు చెప్పాలనిపించింది అప్పుడు అతని మొహంలో వెలుగు పొడసూపింది వెంటనే నా రెండు చేతులూ పుచ్చుకుని — (నేను కూడా అందుకు చేతులు అందించాను) హృదయపూర్వకంగా అన్నాడు

జీవన్ వ్యృతులు

'నువ్వు చాలా ధైర్యవంతురాలివి, నీలాంటి అమ్మాయి హృదయాన్ని పొందడం కోసం ఎంత ఆలస్యమయినా ఫర్వాలేదు విచారపడకు నీ విచారం నాకోసమే అయితే, నేను చాలా మొండివాడ్ని నేను ఎదురు నిలబడతాను నీ మనసులో వున్నవాడు నిన్ను త్వరగా గుర్తిస్తే మంచిదే నిన్నూ, నీ నిజాయితీ, నన్ను నీ మిత్రుడిగా జేసాయి ప్రియుడికన్నా గొప్ప మిత్రుడిలో అయితే ఏ స్వార్థభావం వుండదు నేనిప్పుడు ఒంటరిగా నడవదల్చుకున్నాను నాకొక ముద్దివ్వవూ ? ఇస్తే, అది అప్పుడప్పుడూ నాలో కలిగే బాధను దూరంగా వుంచుతుంది నీ కిష్టమయితేనే సుమా ! ఎందుకంటే, నీ మనసులోని వాడు — మంచివాడు అయివుంటాడు తప్పకుండా మంచివాడే, ఎందుకంటే, మంచివాడు కాకపోతే నువ్వు ప్రేమించవుకదా — ఆ మంచివాడు నిన్ను ప్రేమిస్తున్నట్టు ఇంకా చెప్పలేదు గాబట్టి, అలా అడిగాను ''

మీనా, అతని మాటలు నన్ను ఓడించేసాయి అతని నెమ్మదితనం, గంభీరవదనం, కంఠంలో మార్దవం, ప్రవర్తనలో ఉన్నతం — అదీ తన పోటీదారుని మెచ్చుకోవడం ' అయినా అతనిలో బాధ, నన్ను ప్రేరేపించాయి అతనివేపుకు వంగి ముద్దు పెట్టాను అతను నా రెండు చేతులను తన చేతుల్లోకి తీసుకుని లేచాడు నా మొహంలోకి చూసాడు బాగా సిగ్గుపడ్డాను

'చూడు పాపా ! నీ చేతిని పట్టుకున్నాను నువు నన్ను ముద్దు పెట్టుకున్నావు. ఇవి రెండూ మనల్ని స్నేహితులుగా చెయ్యకపోతే, మరే విషయమూ చెయ్యలేదు నా ఎడల నువు చూపించిన మధురమైన నిజాయితికీ చాలా కృతజ్ఞతలు 'శెలవు' అన్నాడు. నా చెయ్యి నలిగిపోయింది. తన టోపీ తీసుకుని, వెనక్కి చూడకుండా నా గదిలోంచి బయటకెళ్ళిపోయాడు అతను కాస్తంతకూడా చెదరలేదు చుక్క కన్నీరు విడవలేదు క్షణం ఆగలేదు నాకు ఏడుపొచ్చేసింది పసిపిల్లలా ఏడ్చాను ఎందువల్ల అతన్ని విచారంలో ముంచేసాను ? ఎందుకంటే, నా మనసులో మరొకరు వుండడంవల్ల. లేకపోతే అతన్ని ప్రేమించేదాన్ని. ఏమైనా ఈ విషయం చాలా బాధపెట్టింది. నేను ఇక ఉత్తరం రాయలేను నా సంతోష భావాల గురించి కూడా రాయాలని వుంది గానీ, వెంటనే ఇప్పుడు రాయలేని పరిస్థితిలో వున్నాను మూడో అతను గురించి, అన్నీ సవ్యంగా సంతోషంగా వున్నప్పుడు రాస్తాను

నిన్నెప్పుడూ ప్రేమించే
లూసి

తాజా కలం — మూడో అతని గురించా ? అతని గురించి చెప్పనక్కరలేదు చెప్పాలా ? ఎట్లా చెప్పాలి నాకంతా అయోమయంగా వుంది ఇప్పుడే అతను తిన్నగా నా గదిలోకి వచ్చి నా చుట్టూ చేతులువేసి ముద్దుపెట్టుకున్నాడు నాకు చాలా సంతోషంగా వుందిప్పుడు నేను ఏంచేస్తే అతనిదానినయ్యానో నాకు తెలీడం లేదు ఇట్లాంటి ప్రేమికుడ్ని, భర్తని, స్నేహితుడ్ని నా కిచ్చినందుకు, దేవుడ్ని ఎప్పుడు తలుస్తాను.

శలవ్ !

డాక్టర్ సెవార్డు డైరి

మే 25 ఇవాళ బాగా ఆకలి తినబుద్ధి వేయడంలేదు విశ్రాంతి తీసుకోవాలని లేదు అందుకే డైరీ రాస్తున్నా నేను తిరస్కరింపబడ్డ తర్వాత, నా మనసు ఖాళీ అయిపోయింది ఈ ప్రపంచంలో ఏదీ నాకు ముఖ్యం కాదనిపిస్తోంది.

మా విద్యార్థిలోకం ఆశయాలు

(32వ పేజీ తరువాయి)

లోను రాష్ట్రంలోను విద్యాశాఖను నడపడానికి విద్యారంగాన్ని గూర్చి తెలిసిన విద్యావంతులైన ఐ ఏ ఎస్ పట్టభద్రులైనవారిని నియమించాలి దేశమంతటా ఒకే విద్యావిధానాన్ని కలిగివుండి చదువు విలువ ఏ రాష్ట్రంలోనైనా ఒకేవిధంగా వుండాలి

ఒక నూతన విద్యావిధానం ప్రవేశపెడతామని మన విద్యాశాఖామాత్యులు ప్రకటించిన విధంగా నూతన విద్యావిధానం నేటి మా విద్యార్థిలోకానికి కొంత ఆశాజనకంగా కనపడుతుంది దానికై వేచి చూడాలి దీనితో మన రాష్ట్ర విధానం చరిత్రలో సరికొత్త మలుపు తిరగబోతుందా ? లేదా ? అనే విషయం వచ్చిన ఫలితాలనుబట్టి వుంటుంది ఏమైనా మన విద్యారంగంలో నేటి సాంఘిక పరిస్థితుల కనుగుణంగా మార్పులు, చేర్పులు అవసరమని గోచరమవుతుంది విజ్ఞులు, విజేతలు అన్వేషించాలని కోరుతున్నాను ★

ఇట్లాంటప్పుడు ఏం చెయ్యాలో నాకు తెలుసు పనిలో నిండా మునిగిపోవాలి అందుకే పేషంట్ల మధ్యకు వెళ్లాను నాకు బాగా అలవాటయిన పేషంటు దగ్గర కెళ్లాను ఈసారి అతన్ని అర్థం చేసుకోడానికి నిశ్చయించుకున్నాను ఈ రోజున అతన్ని అర్థంచేసుకోడానికి ఇంతకి ముందుకన్నా ఎక్కువగా అతని హృదయానికి దగ్గరగా వెళ్లానను కుంటున్నాను.

అతన్ని ఇదివరకు ఎప్పుడో అడగనన్ని ప్రశ్నలు వేసాను అతని భ్రమలకు సంబంధించిన నిజాలను తెలుసుకోవడం కోసం అలా ప్రశ్నలు వేసాను ఇట్లా చేస్తూ వుంటే, నేను అతనిపట్ల క్రూరంగా ప్రవర్తిస్తున్నానేమో ననిపించింది అతన్ని ఇంకా పిచ్చిలో పడవేస్తున్నట్టు తోచింది అది నేనసలు చెయ్యకూడని పని.

ఆర్ ఎం రెన్‌ఫీల్డు గురించి కసిలాంటి గుణం, శరీరదారుఢ్యం, ఉద్రేకపూరిత తత్వం, వికలమైన మనసు, ఇవన్నీ కలసి ఏదో రూపాన్ని దాల్చబోతున్నాయి అదేవిటో తెలుసుకోలేక పోతున్నాను కసిలాంటి గుణానికి, మనసు చెదరడం తోడైతే, పిచ్చెక్కుతుంది. మనిషి ప్రమాదకారి అవుతాడు ఆ మనిషి నిస్వార్థపరుడైతే మరీ ప్రమాదం స్వార్థపరుడైతే, అవతలవాళ్లకు ఆ విషయం తెలుసుకాబట్టి జాగ్రత్తగా వుంటారు

క్వెన్సీ పి మోరిస్ గౌరవనీయులైన ఆర్థర్ హోల్మ్‌వుడ్‌కి రాసిన ఉత్తరం :

మే, 25.

ప్రియమైన ఆర్థ్,

పచ్చిక బీళ్ళల్లో, చలిమంట కాచుకుంటూ మనిద్దరం ఎన్నో వూహలు అల్లుకున్నాం ఒకరి గాయాలకు ఒకరు వూరడించుకున్నాం టిటి కాకా తీరంలో ఒకరి కోసం ఒకరు తాగాం. ఇంకా చెప్పుకో వాల్సినవి చాలావున్నాయి. మాన్పుకోవాల్సిన గాయాలున్నాయి ఒకరికోసం ఒకరు తాగాలి రేపు రాత్రికి నాతో వీటిల్లో భాగం పంచుకుంటావా ? నీకు వేరే పనులేవి వుండవని అడుగుతున్నాను మనతోపాటు ఇంకో అతను వుంటాడు అతను కొరియాలో మన పాత స్నేహితుడు, పేరు జాక్‌సెవార్డు. అతను కూడా వస్తాడు. కాస్త మధువు సేవించి మన మనసులను ఓదార్చుకోవాలి అంతేకాదు, ఒక మంచి అమ్మాయి మనసు దోచుకోగలిగిన అదృష్టవంతుడు ప్రపంచాల్లోకల్లా సౌఖ్యవంతుడు అయిన వాడికోసం తాగుతాం నీకు హృదయపూర్వక స్వాగతాన్ని ఇస్తాం. ఒకవేళ నువు ఎక్కువ తాగేసినట్టయితే, నిన్ను ఇంటి దగ్గర దిగబెట్టే పూచీ మాది

ఎప్పుడూ నీ

క్విన్సీ పి. మోరిస్.

ఆర్థర్ హాల్మ్‌వుడ్ క్విన్సీ పి. మోరిస్‌కు పంపిన టెలిగ్రాం

మే 26 నా కోసం ఎదురుచూస్తూ వుండు. మీకు వొళ్ళు జలదరించే కబుర్లు నా దగ్గర వున్నాయి

(ఇంకా వుంది)

విద్యార్థిలోకం వ్యాసరచన పోటీలో ప్రత్యేక బహుమతి రు. 150/-లు పొందిన వ్యాసం

మా విద్యార్థిలోకం ఆశయాలు

ఒకనాటి విద్యార్థిలోకపు ఆశయాలకు, ఈనాటి విద్యార్థుల ఆశయాలకు చాలా తేడా ఉంది. ఒకనాటి విద్యార్థికి గురుకుల వాసాశ్రమ అధ్యయనం తర్వాత, ఆశ్రమ ధర్మాల నిర్వర్తిస్తూ ధర్మబద్ధమైన జీవనాన్ని గడపడం ధ్యేయంగా ఉండేది మరి ఈనాటి ప్రపంచం శాస్త్రీయ, విజ్ఞాన, సాంకేతిక రంగాల్లో ఎంతో పురోగమిస్తోంది ఆధ్యాత్మిక వాదం, పురాకృత సుకృత దుష్కృతాలే మన మంచి చెడుగులకు కారణమవుతాయనే వాదం యిచ్చే ఓదార్పు ఒకవైపు యింకా తమ వేళ్ళను తెగిపోనివ్వకుండా చేస్తుంటే, మరొకవైపు ఆర్థిక సమానత కొరకు, వర్గవైషమ్యాల నిర్మూలనకు సాగే పోరాటాలు, విప్లవాలు, ఉద్యమాలు విద్యార్థులలో తీవ్రవాద ధోరణిని ప్రేరేపిస్తున్నాయి. ఈ వాదాలమధ్య తన ఆశయాలేమిటి, వాటిని సాధించుకోడానికి ఏది సరైన మార్గం అనే విచికిత్సలో విద్యార్థిలోకం కొట్టుమిట్టాడుతోంది

ఏనాడైనా, విద్యార్థులు తమ ఆశయాలను సఫలీకృతం చేసుకునేందుకు తోడ్పడేవారు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రతి తల్లితండ్రి తమ పిల్లలు గొప్పవారు కావాలనే కోరుతారు. అయితే చాలామందికి తమ పిల్లలు డాక్టర్లో, ఇంజనీరో కావాలనే కోరుకుంటున్నారు. ఈనాటి అవకతవకల పరీక్షా విధానంలో ఆర్థికమైన వెసులుబాటు ఉన్నవాళ్ళు, కొద్దిమంది ప్రతిభ కలిగినవాళ్ళు వాటిని సాధించుకోగల్గుతున్నారు. ఆర్థిక వెసులుబాటు లేనివాళ్ళు ఎంత మేధాశక్తి ఉన్నా చదువుకుందామన్న చదువు చదువుకోలేక, తమ ఆశయాన్ని నెరవేర్చుకునే తెరవు కానరాక సతమతమవుతున్నారు ఈ రకమైన నిరాశా నిస్పృహలు ఆవరించి ఉన్నవారు తీవ్రవాద భావాలకు, వాటిని ప్రచారం చేసే రాజకీయ పార్టీల వైపు ఆకర్షితులౌతారు. ప్రభుత్వ ఉపకార వేతనాలు పొందటానికి కూడా ఆర్థికమైన వెనుకబడినతనంకాక కులాలు, గోత్రాలు అడ్డమౌతున్నాయి ఈ సమాజంలో విద్యార్థికి ఎటువంటి ఆశయాలుంటే మాత్రం ఏం సాధించుకోగల్గుతాడు ?

పరీక్షా విధానంలో అవకతవకలు యింక చెప్పనలవిగాదు డబ్బున్న చాలామంది విద్యార్థులు పరీక్షా ప్రశ్న పత్రాలు ముందే కొనుక్కోగలుగుతున్నారు వాచర్లు స్ట్రిక్టుగా చూసేది కూటికి, గుడ్డకు లేనివాళ్ళనే ఇంకా కాంపిటేటివ్ పరీక్షలకు కేంద్రాలు జిల్లాకి ఒకచోట ఉంటాయి పేద విద్యార్థి అంత దూరం వ్యయప్రయాసల కోర్చి వెళ్ళటం ఒక కష్టమైతే, దానిలో జరిగే న్యాయంపట్ల అతనికున్న నిరాశా నిస్పృహలు అతనికే విధంగాను ఉత్తేజాన్నివ్వలేకపోతున్నాయి

ఏ సమాజంలోను అందరూ గొప్పవారే కాలేరు మా ఆశయాల్ని, అభిరుచుల్ని ఈనాటి విద్యావిధానంలో ఏదో ఒక స్థాయిలో గుర్తించి, దానికి తగిన ప్రోత్సాహం లభించేలా చెయ్యటం ఉపాధ్యాయుల బాధ్యత దానికి తగిన ఆర్థిక వనరులను సమకూర్చి నిరాశా నిస్పృహలకు తావులేని ఉన్నత సమాజ నిర్మాణానికి తోడ్పడటం ప్రభుత్వ బాధ్యత మాకు చెప్పే చదువు కేవలం పాఠ్యపుస్తక పరిజ్ఞానం వరకే పరిమితం కాకుండా, వృత్తిపరమై ప్రతి విద్యార్థి తన కాళ్ళమీద తాను నిలబడి దేశ పునర్నిర్మాణ కృషిలో భాగస్వామి అయేలా చేసేదిగా ఉండాలి

తల్లిదండ్రులుకూడా అందరు తమ పిల్లలు ఇంజనీర్లో, డాక్టర్లో కావాలని కోరుకోవడం కాక అనేక రంగాల్లో తమ పిల్లల్ని గొప్పవార్ని చెయ్యవచ్చని గుర్తించాలి కొంతమంది తమ పిల్లలకు ఉన్నత స్థితిని సాధించుకునేందుకు యితరులకు అన్యాయం చెయ్యటం కూడా కద్దు ఈ స్థితి అంతరించాలి

వివిధ దేశాలలో ఉన్న గొప్ప గొప్ప ప్రదేశాలు, వారి రాజకీయ సామాజిక జీవనాన్ని వివరించేవి, శాస్త్రసాంకేతిక రంగాల్లో వివిధ దేశాల అభివృద్ధి, క్రీడారంగం వంటివాని గురించి ప్రభుత్వమే కొన్నిచిత్రాలు నిర్మించి ప్రదర్శించాలి స్వయం ఉపాధి చదువుకున్న ప్రతి నిరుద్యోగికీ కల్పించాలి నైతికత ఏ రంగంలోను లోపించకుండా చూడాలి రిజర్వేషన్ల రూపంలో కొంతమందికేకాక, ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభగల, ఏ విద్యార్థికైనా చదువుకునేందుకు, ఉద్యోగం పొందేందుకు అవకాశం కలుగజెయ్యాలి ప్రాంతీయ భేదాలు లేకుండా దేశంలో ఏ మూలనైనా ఉద్యోగం పొంది, చేసుకునే హక్కు ప్రతి విద్యార్థికి ఉండాలి

విద్యార్థులకు రాజకీయ పరిజ్ఞానాన్ని, సమకాలీన సామాజిక పరిస్థితుల్ని అవగాహన కలుగచెయ్యటం ఉపాధ్యాయుల బాధ్యత కనుక దేశంలోని అతివాద, మితవాద రాజకీయ పక్షాలు విద్యాలయాల్లో ప్రవేశించి విద్యార్థిలోకంలో వైషమ్యాలు, కలుషిత వాతావరణం సృష్టించటం అనవసరం

కనుక మా ఆశయాల సాఫల్యతకి తరచు విద్యా విధానంలో మార్పులు చేయకుండా ఉండడం, ఒకవేళ చేసినా అవి మాకు స్వయం ఉపాధిని కలిగించేవిగా చూడడం, పరీక్షా విధానంలో అందరికీ ఒకే విధమైన న్యాయం జరిగేలా చూడడం, ప్రశ్న—పత్రాలు ముందుగానే వెల్లడి కాకుండా చూడడం, తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సరైన మార్గదర్శకత్వం మొదలైన విషయాలపై ఆధారపడి ఉంటుంది ★

రచయిత పరిచయం



"నా బాల్యమంతా భీమవరంలో గడిచినది అమ్మ, నాన్న, అన్నయ్య, తమ్ముడు, మాకు ఒక్క గారాల చెల్లెలు, ఇది మా కుటుంబము. హైస్కూలు విద్యాభ్యాసములో 6, 7 తరగతులు, అందమయిన ప్రకృతిలో అలరారుతున్న ఇల్లందులో, 8వ తరగతి రెసిడెన్షియల్ పాంశాల సర్వేల్‌లోను, 9, 10 తరగతులు ఇల్లందులోనూ చదివాను. 10వ తరగతి ఫస్ట్‌క్లాస్‌లో పాస్ అయి ప్రస్తుతం భీమవరం డి. ఎన్ ఆర్. కళాశాలలో ఇంటర్ ఎం పి. సి చదువుతున్నాను 10వ తరగతిలో బాలల అకాడమీవారు నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన ప్రతిభా పాటవ పోటీలలో ప్రథమ బహుమతి అందుకున్నాను

మాకు గైడెన్స్ యిచ్చే సత్యనారాయణ మూర్తిగారు, శర్మగారు తదితర ఉపాధ్యాయ వర్గం, శాస్త్రీయ దృక్పథం యెడల అవగాహన కలిగించే మా ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ చేకూరి శ్రీనివాసరావుగారు, జీవితంలో మానసికంగా మనిషి ఎదగాలంటే ఆలోచనా విధానంలో సహితం తగిన స్వేచ్ఛాస్వాతంత్ర్యాలుండాలనే విశ్వాసంతో మమ్మల్ని పెంచుతున్న మా అమ్మ 'సంధ్య' నాన్న 'ఉషానాధ్', నన్ను స్నేహితుడిలా గైడ్ చేసే అన్నయ్య కిరణ్, వ్యాసాలు వ్రాయరా అన్నయ్యా! అని ప్రోత్సహించే తమ్ముడు శిరీష్, మాకు వ్రాయటానికి కావలిసిన స్ఫూర్తిని తన సాన్నిధ్యంలో అందచేసే మా అపురూపపు చెల్లెలు సోహినీ శ్రీమాలినీ, మా ఆత్మీయుడు రంగ బాబయ్యలకు కృతజ్ఞత చెప్పటం నా 'విధి'గా భావిస్తున్నాను"

—నిడమర్తి వెంకట వంశీధర్


ఈ రోజు
మంచి రోజనే
భావనలో
మధుర స్వప్నాలేవేవో
మఫత్‌లాల్
బట్టలతో
అనుక్షణం
తీరేను తీయని
కోరికలవేవో.
సరదాగా, సున్నితంగా హాయిని గొల్పేలా
బట్టలు—పాలియెస్టర్, పాలియెస్టర్
బ్లెండ్ లలోనే గాక కాటన్ లలో కూడా—
క్షణక్షణం, అనుక్షణం, రోజూ, ప్రతిరోజూ
మిమ్మల్ని మరింత అందంగా రూపొందించ
గల రంగుల్లో, నేతలలో, డిజైన్లలో.
మఫత్‌లాల్
ఫ్యాబ్రిక్స్

అసమర్థని సమర్థత!

కందుకూరి. వెంకటమహాలక్ష్మి

గోడనున్న గడియారం టిక్, టిక్, టిక్‌మని శబ్దం చేస్తూ నిశ్శబ్దాన్ని భంగపరుస్తోంది అది తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తున్నట్లు నిమిషాల ముల్లు గంటల ముల్లు అనే తన రెండు కాళ్ళతో కాలాన్ని ముందుకు నడిపించుకు పోతోంది

నిద్రపట్టని సుందర్రామయ్యగారు పడక్కుర్చీలో పడుకుని ఆ గడియారంవైపే చూడసాగాడు అది పాతకాలపు గడియారం రంగుపోయి అక్కడా, అక్కడా పెచ్చులూడిపోయి వుంది. తండ్రి ఆయన కిచ్చిన ఆస్తిలో భాగమది మెల్లి మెల్లిగా తండ్రి ఆయనకిచ్చిన ఆస్తంతా హారతి కర్పూరంలా హరించుకుపోయింది ఆఖరికి ఇంట్లో సామానుతో బాటు భార్యవంటిమీద నగలుకూడా తరిగి, తరిగి ఆఖరికి ఇంట్లోముఖ్యావసర వస్తువులు, భార్య వంటి మీద పుస్తెలతాడు ఓ గాజులజత మాత్రం మిగిలాయి ఏదివున్నా ఏదిపోయిన ఈ గడియారం మాత్రం సుందర్రామయ్యని వదల్లేదనేకన్నా, సుందర్రామయ్యే దాన్ని వదలకుండా అద్దెకొంపలోకి తెచ్చుకున్నాడంటే సమంజసమేమో ! అంతేకాకుండా దాన్ని ఎంతో అపురూపంగా చూసుకుంటున్నాడు.

అశాంతితో మనస్సంతా చికాగ్గా వున్న సుందర్రామయ్యగారికీనాడు ఆ గడియారమంటే విసుగ్గాను దాని టిక్, టిక్‌శబ్దం కర్ణ కఠోరంగాను వుండి, చిరాగ్గా దానివైపు చూసాడు

''ఛీ—ఛీ — నువ్వే నా జీవితాన్నిలా సర్వనాశనం చేసావు కొంప మునిగిపోయినట్లు, కొంప లంటుకుపోయినట్లు, ఎవరో తరుముకొస్తున్నట్లు నువ్వు పరిగెత్తి నా బాల్యాన్ని, నన్ను పరిగెత్తించి నా జీవితాన్ని సర్వనాశనం చేసావు పోనీ ! సరే— ఒక్కసారి మళ్ళీ వెనక్కి పరిగెత్తి నా బాల్యాన్ని ఆ ఆనందాన్ని వెనక్కి తెప్పించు చూద్దాం ! నేను పుట్టక ముమునుంచీ నా ఇంట్లో వున్నావు నీ వయస్సెంతో నాకు తెలీదు మా నాన్న నిన్ను నా కిచ్చాడు నిన్నెంతో పదిలంగా దాచుకుని, మా నాన్నని చూసుకున్నంత ప్రేమగా చూసుకున్నాను ఫలితంగా నాకేమిచ్చావు ? మా నాన్న నా కప్పగించిపోయిన దగ్గర నుంచీ నువ్వు నడిపిన ప్రతీ సెకనులో కష్టాలే తప్ప సుఖాన్నిచూపించావా ? నా కష్టాలని చూసినవాళ్ళూ, విన్నవాళ్ళూ''చెడ్డటైమండీ! మంచికాలం రాకపోదు'' అనిజాలిపడ్డారు ఆ చెడ్డటైము నీ ముళ్ళతోటే నడిపించావు మంచి కాలమెలాగుంటుందో ఒక్క నిమిషంపాటన్నా చూపించావా ?

ఇంటికి పెద్దవాడిని, పైగా బ్రతకలేని బడిపంతుల్ని నాన్న పోయాకా ఇద్దరి చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు తాహతుకి మించి చేసాను దాంతో నాన్నిచ్చిన నాలుగెకరాల్లో రెండెకరాలు హరించుకుపోయాయి అప్పటికే తనకి ఓ కొడుకు, ఇద్దరాడపిల్లలు పెద్దపిల్లకి బి ఏ చెప్పించి, పెళ్ళి చెయ్యడానికి, కొడుక్కి బి కాం చెప్పించడానికి మిగిలివున్న రెండెకరాలూ అమ్మినా చాలకపోవడంతో ఇల్లు తాకట్టు పెట్టి, విడిపించుకోలేక, తాకట్టు వాకట్టయి చెల్లయిపోయింది

బి కాం పాసయిన కొడుకు నాలుగురాళ్ళు సంపాదించి వేణ్ణీళ్ళకి చన్నీళ్ళు తోడైనట్లు తోడవుతాడనుకుంటే, పాసయి నాలుగేళ్ళయినా ఉద్యోగం దొరక్క తిరిగిన జాగాకే తిరిగి, పెట్టిన దానికే అప్లికేషన్లు పెట్టి, పోస్టల్ ఆర్డర్లకీ, ప్రయాణాలకే ఇప్పటికి బోల్డు ఖర్చు చేసాడు ఆ అప్పులు తీర్చడానికి భార్య వంటిమీద నగలు, ఇంట్లో విలువైన సామాన్లూ కాళ్ళొచ్చి నడిచిపోయినట్లు పోతుంటే ఉసూరుమంటూ బాధపడటం తప్ప ఏమీ చెయ్యలేక పోయాను

ఏం నా బాధలు నీకు అర్థంకావా ? నా ఇంటిని మంచికాలంతో కలకల్లాడించకూడదూ ? వెధవబుద్ధి కాకపోతే !'' అంటూ చీదరింపుగా దాన్ని చూసి తుపుక్కున ఉమ్మేసాడు.

కాఫీ గ్లాసిచ్చి లోపలికెళ్తున్న జానకివైపు చూసాడు జానకి తన రెండో కూతురు పెళ్ళి కెదిగి గుండెలమీద కుంపటిలా కూర్చుంది ప్రయివేటుగా బియ్యేకి కట్టి పాసయి రెండేళ్ళయింది అప్పటినుంచీ పెళ్ళివారొస్తున్నారు, చూస్తున్నారు, వెళ్తున్నారు. వాళ్ళకి పిల్ల నచ్చినా కట్నం నచ్చటం లేదు. వారికి నచ్చిన కట్నం ఇచ్చే స్తోమత తనకి లేదు ఈసారి అమ్మడానికి ఏమీ మిగల్లేదు దాంతో పెళ్ళి చెయ్యడమే తనకి పెద్ద సమస్యయికూర్చుంటే ఇంక కట్నమెక్కడినుంచి తెస్తాడు ! ? ఇప్పుడు తనకొచ్చే బడిపంతులు జీతంమీదే అతికష్టంగా ఇల్లు గడుస్తోంది.

''అసలు నేను అనుకున్నది ఏమిటి ? అయిందేమిటి ? పెద్దపిల్ల పెళ్ళికి, వీడి చదువుకి భూమి ఇల్లు ఖర్చుచేసినా, మధు చేతికందొచ్చి గడించడం మొదలెడతాడు, వాడి ఆసరాతో జానకి పెళ్ళి చేసెయ్యొచ్చు — అనుకున్నాను కానీ విధి వక్రించింది ఆడపిల్ల పెళ్ళికయినంత ఖర్చుకంటే ఎక్కువే మధుకీ అవుతోంది తేడా అల్లా ఆడపిల్ల పెళ్ళికి ఒక్కసారి గుమ్మరించాలి వీడికి అప్పుడప్పుడు ఖర్చు పెడుతున్నాడు ఇదంతా రాణించని ఖర్చయింది ''

కొడుకు ఇన్‌టర్‌వ్యూల కెళ్ళొచ్చి నిరుత్సాహంగా కూర్చుంటాడు ''ఏరా బాబూ! ఏమయింది'' అంటే ''మినిస్టర్ రికమెండేషన్‌మీద ముందే ఆ ఉద్యోగం ఫలానావాడి కెళ్ళిం''దనో, లేక ''వాడెవడో లంచమిచ్చి తన కొడుక్కి వేయించుకున్నా''డనో, లేక ''అగ్రకులంవాడినని నాకు ఇవ్వలే''దనో చెప్పి నప్పుడు దోషిలా తలదించుకోవడం తప్ప ఏమీ చెయ్యలేకపోయేవాడు ''నిజమే తనకి లంచం పెట్టడానికి డబ్బూలేదు, రికమెండ్ చేయించాలంటే పరపతీలేదు తనో సాధారణ బడిపంతులు ప్రతీ విద్యార్థి భవిష్యత్‌కి పునాది వేసేది తమ ఉద్యోగాలే! అయినా తనింటి పునాదిమీద పాకయినా వెయ్యలేని అసమర్థవంతమైన ఉద్యోగం తనది పై క్లాసుల కెళ్ళగానే ఈ మేష్టారిని మర్చిపోతుందీ విద్యార్థిలోకం ఆఫ్టరాల్ తనెంత ? తన ఉద్యోగమెంత ? ఎవరినెళ్ళి అర్థిస్తే తన కొడుక్కి ఉద్యోగ మొస్తుంది ? అయినా ఏం చెప్పుకుని వెళ్ళి ''నా కొడుక్కి ఉద్యోగమివ్వ''మని అడగడం ?

నిజానికి తనడిగిన ప్రశ్నకి కొడుకిచ్చింది జవాబే అయినా, ఎందుకో ఆ జవాబు తన అసమర్థతని ఎత్తిచూపి ''నాన్నా ఇందులో నువ్వేమీ చెయ్యలేనప్పుడు ఎందుకీ ప్రశ్న ?'' అన్న భావం కూడా వుందనిపించింది తనకి''

''పోస్టు'' అన్నకేకతో వెళ్ళి ఉత్తరాన్నందుకుని వచ్చాడు కవరు చింపి, కళ్ళజోడు సరిచేసుకుని చదవసాగాడు అందులోని సారాంశమిది—

''మీ అమ్మాయి మాకు నచ్చింది ఇక కట్నం, కానుకల విషయం — మా అబ్బాయికి పదివేలదాకా ఇస్తామని వస్తున్నారు కాబట్టి మీరు కనీసం అన్నీ కలిపి ఎనిమిది వేలన్నా ఇస్తేనే మీ పిల్లని చేసుకోవడానికి అభ్యంతరం లేదు—''

ఇది భార్యకి చెప్పినప్పుడు ''అవునండీ ! ఆ మాత్రం ఇవ్వకపోతే ఎవరు చేసుకుంటారీ రోజుల్లో'' అంది ''మరి పెళ్ళికో'' అన్నాడు నసుగుతూ ''ఏ అప్పో, సొప్పో చేసి చేసెయ్యాలిగాని, ఎన్నాళ్ళిలా ఎదిగిన పిల్లనింట్లో వుంచుకుంటాం ! ఏ పెళ్ళివారు చూసెళ్ళినా ఇదే రాస్తున్నారాయె ! ఇంకా వయసు ముదిరితే అసలు పెళ్ళే అవదేమో !'' అంది నెమ్మదిగానే కానీ ఎందుకో ఆమె మాటల్లో తన చాతకానితనాన్ని, అశక్తతని ఎత్తి చూపించిన తీరు బాధించి మరేం అనలేక పడక్కుర్చీ వెనక్కి వాలి కళ్ళు మూసుకున్నాడు

కళ్ళు మూసుకున్నంత మాత్రాన మనసులోని

ఆవేదనని, ఆందోళనని ఎక్కడికి పారద్రోలగలడు? కుమ్మరి పురుగులా మనసునీ తొలిచేస్తున్నాయి ఆలోచనలు. "తనకెవరంత డబ్బు అప్పిస్తారు? ఏం చూసి ఇస్తారు? పార్వతికివేం పట్టవేం! ఆమెకి మాత్రం తెలీదూ?" అని బాధపడసాగాడు.

"ఈ పెళ్ళి వారు చూపులకి రావడానికి ముందు జానకన్న మాటలు పదే, పదే గుర్తొస్తున్నాయి "ఎందుకమ్మా ఈ పెళ్ళిచూపులు? ఇప్పటికి ఎందరి ఎదుట ఖైదీలా నిలబడ్డాను! బోనులో నిలబెట్టిన జంతువుని చూసినట్లు చూసి, ఇష్టమొచ్చినట్లు వేసే వెర్రి,మొర్రి ప్రశ్నలన్నింటికీ ఆత్మాభిమానాన్ని చంపుకుని జవాబుచెప్పలేక విసుగొస్తోంది వచ్చిన ప్రతీవాళ్ళకి నేను నచ్చడంకన్నా కట్నమే ముఖ్యమవుతోంది, అలాంటప్పుడు వాళ్ళ అభిప్రాయాలు ముందే తెల్సుకుని ఆ కట్నం ఇవ్వగలిగితేనే పెళ్ళి చూపులకి రమ్మంటే బాగుండునుకదా" అని అంటోన్న మాటలు పక్కగదిలో వున్న తన చెవుల్లోకి శూలాల్లా దిగాయి.

కూతురన్నదీ నిజమే! కానీ తను ఆశించిందేమిటి? పిల్లనచ్చి కట్నకానుకలు పట్టింపులేదంటూ ఎవడేనా చేసుకుంటే ఓ రెండు మూడువేలు అప్పు తెచ్చి పెళ్ళి చేద్దామనుకున్నాడు కూతురా మాటలాడేదాకా తన తప్పిదాన్ని తెల్సుకోలేకపోయాడు అందుకే ఈ రోజు పెళ్ళాంకూడా సన్న, సన్నగా దెప్పింది "మనదేశంలో పిల్ల నచ్చడం, కుటుంబ సాంప్రదాయంకన్నా ముఖ్యమైనది కట్నమైనప్పుడు, అది చూసుకునే ముందడుగు వెయ్యాలి" తన తెలివి తక్కువ తనానికి తనే సిగ్గుపడ్డాడు

"ఛీ — ఎందుకీ పాడు బ్రతుకు!" అనుకున్నాడు తనమీద తనకే చిరాకువేసి "నిస్వార్థంగా ఈ కుటుంబం కోసం ఇంత కష్టపడుతున్నాడు కానీ ఎవ్వర్నీ సంతోషపెట్టలేకపోతున్నాడు ఇంట్లో అందరి ముఖాల్లో అసంతృప్తి, అందరికీ ఏదో ఓ లోటు జరుగుతోంది దీనికి ముఖ్య కారకుడు తనే! తనవల్లే ఇదంతా — తనుపోతే?"


"అమ్మో! వీళ్ళ గతేమిటి? నే పోతే ఈ సమస్యలకి పరిష్కారాలు దొరుకుతాయా?


దొరకదు! దొరకదు! జానకి పెళ్ళెలా అవుతుంది? ఒకవేళ మధుకి ఉద్యోగమొచ్చినా దాని పెళ్ళి చేస్తాడనేముంది?


"మమ్మల్ని నట్టేట్లోదింపి ఆ ముండా వాడు తన దారి తను చూసుకున్నా"డంటూ తన్ని మరీ తిట్టుకుంటారు తనలాంటి అసమర్థుడు బ్రతికీ ఎవ్వర్నీ సంతోషపెట్టలేడు, చచ్చీ అంతకంటే సుఖపెట్టలేడు" అనుకున్నాడు

గడియారం టంగ్, టంగ్, టంగ్ మంటూ పది గంటల్నికొట్టి భోజనం వేళని గుర్తుచేసింది "కూడు పుట్టించలేని నువ్వు కూటి టైముని గుర్తుచేసి ఆకలి మంటని గుర్తు చెయ్యగల"వని విసుక్కుంటూ నూతి వైపుకి నడిచాడు నీరసంగ

మజ్జిగకని పట్టిన పురిషిట్లోకి అరగరిటెడు మజ్జిగపోసి "అబ్బాయి స్నేహితుడొకడు వాళ్ళాఫీసులో అయిదువేలు సెక్యూరిటీ డిపాజిట్ కడితే వాడికి ఉద్యోగం ఇప్పిస్తానన్నాడుటండీ! ఎవర్నేనా కాస్త అప్పు అడిగి వాడికా ఉద్యోగం వేయించి, జానకికి ఈ








సంబంధమేనా ఖాయం చేసి పెళ్లి చేసెయ్యడం మంచిదండి !'' అని అన్న భార్య మాటలకి తలూపి ఆ మజ్జిగ తాగలేక విస్తట్లో పోసుకుని గబగబా తినేసి లేచెళ్లిపోయాడు

బైటికెళ్లిన సుందర్రామయ్యగారు ఇంటికొచ్చే సరికి చీకటి పడింది

లోపలికొచ్చిన భర్త ముఖంలోకి చూసిన పార్వతమ్మ ఏదో అడగాలనుకుని ఏమీ అడగలేక లోపలికెళ్లిపోయింది సుందర్రామయ్యగారు చాలా ముభావంగా, గంభీరంగా వున్నాడా రోజున ఆ మర్నాడు కూడా ఉదయం భోంచేసి బైటికెళ్లిన మనిషి సాయంకాలం వరకూ తిరిగి రాలేదు

ఆ రాత్రి భోజనాల దగ్గర కూర్చున్న సుందర్రామయ్యగారు భార్యతో ''పెళ్లివారికి శ్రావణ మాసంలో ముహూర్తం పెట్టించమని రాసాను పార్వతీ !'' అని కొడుకువైపు తిరిగి ''ఏరా మధూ! అదేదో కంపెనీలో అయిదువేలు డిపాజిట్ చేస్తే ఆ ఎకౌంటెంట్ పోస్టేదో ఇస్తారని అన్నావుటకదా ! దానికి అప్లై చెయ్యరా ! నా స్నేహితుడొకడిని వెళ్లి అడిగాను, జానకి పెళ్లికి, నీ డిపాజిట్‌కి ఏర్పాటు చేస్తానన్నాడు'' అన్నాడు భార్యా, బిడ్డల ముఖాల్లోకి చూస్తూ వెయ్యి కేండిల్సు బల్బు ఒక్కసారి వెలిగినంత కాంతి భార్యా, బిడ్డల

టెక్కలి సాహిత్య సాంస్కృతీ సమాజంవారు ఇటీవల సన్నయ సాహిత్య సభ జరిపి ప్రముఖ రచయిత స్వామి చిరంతనానందగారికి సన్మానం చేశారు ఆ సందర్భంగా వేదికపై ప్రసంగిస్తున్న సమాజం అధ్యక్షుడు శ్రీ ఆర్ పద్మనాభరావు, స్వామి చిరంతనానంద, శ్రీ బి బి ఆర్ కృష్ణమూర్తిగార్లని చిత్రంలో చూడవచ్చు



అసమర్ధుని సమర్ధత

ముఖాల్లో చూడగానే ఎంతో తృప్తి కలిగింది సుందర్రామయ్యగారికి

కొడుకు తనకి రాబోయే ఉద్యోగం గురించి తల్లితో సంతోషంగా చెప్పేస్తున్నాడు కూతురు తనకి కాబోయే భర్త గురించి ఆనందంలో తేలిపోతున్నట్లు ఇటూ, అటూ తెగ హడావిడిగా తిరిగేస్తోంది కొడుకు పెద్ద ఉద్యోగస్తుడయిపోయినట్లు, కూతురి పెళ్ళిపనులు ప్రారంభించేసినట్లు ఏదో హడావిడిగా ఏవేవో మాట్లాడేస్తోంది పార్వతి ఇంట్లో వాళ్ళందర్నీ ఇన్నాళ్ళకయినా ఆనంద పర్చగలిగానని తృప్తిగా నిట్టూర్చాడు సుందర్రామయ్యగారు.

ఎంత ప్రయత్నించినా నిద్ర పట్టడంలేదు ఏమిటో అశాంతి, ఆందోళన, భయం, ఖంగారు లేచి పడక్కుర్చీలో పడుకుని గడియారం వంక చూసాడు యధాప్రకారంగా సెకనుల్ని నిమిషాలుగ, నిమిషాలని గంటలుగ మారుస్తూ టిక్, టిక్, టిక్ మంటు ఓ డిస్కో నాట్యకత్తె నడుం వూపినట్లు పెండ్యులంని ఇటూ, అటూ ఊపుతూ 'నాకు నీతో ఏం నిమిత్తం లే'దన్నట్లు తన పని తాను చేసుకుపోతోంది

''నీకు నాతో నిమిత్తం లేదూ ? విశ్వాస ఘాతకురాలా !'' అంటూ చీదరింపుగా దానివైపు చూసి ''నా వాళ్ళంతా స్వార్థపరులు నేను ఏమీ చెయ్యలేనప్పుడు నిందించి, నన్ను దోషిలా నిలబెట్టి, ''ఇది నీ కర్తవ్యం శక్తిలేకపోయినా, చెయ్యలేకపోయిన చెయ్యకతప్ప''దని నన్ను నిలదీసి చెప్పారు మరి నువ్వో !

ఏయ్ ! కాస్త నీ కాలాన్ని ఆపు చెయ్యలేవూ? ఇంకా ఎందుకా పరుగు ? ఎందుకా ఖంగారు, రోజు కన్నా నీ కెందుకో ఈ రోజు మరీ పెరుగెక్కువయినట్లుందే ! దుష్టురాలా ! దుర్మార్గురాలా ! నా ఉసురు నీకే తగుల్తుంది '' అని తిడుతున్నా విననట్లు, టంగ్, టంగ్, టంగ్ మంటూ నాలుగు సార్లు గంటల్ని కొట్టింది

వెన్నుమీదెవరో చరిచినట్లయి వులిక్కిపడ్డాడు ''ఆగు !'' అన్నాడు వణుకుతున్న పెదాలతో కసిగా గడియారంతో ఆగలేదు సైగా ''నేను ఆగినా గతించిన ఏ ఒక్క శకనూ వెనక్కి రాదుస్మీ !'' అంటూ వయ్యారంగా ఇటూ అటూ ఊపుకుంటూ వెక్కిరించినటు ఇంకో నిమిషం ముందుకి నడిచింది

''ఇన్నాళ్ళ నేనందరికీ లోకువ, నువ్వు నాకు లోకువ అనుకున్నాను కానీ నీకూ నేను లోకువేనే !'' అనుకుంటూ విరక్తిగా లేచి పిల్లలున్న గదిలోకి వెళ్ళేడు పట్టెమంచంమీద కొడుకు, క్రింద పరుపు మీద కూతురు నిద్రపోతున్నారు వారి ముఖాల్లో ఏదో చెప్పలేని ఆనందం ఆ నిద్రలోకూడా స్పష్టంగా గోచరిస్తోంది సుందర్రామయ్యకి తృప్తిగా నిట్టూర్చి దొడ్లోకెళ్ళాడు

నూతి వగ్గిర ముఖం కడుక్కుంటోన్న భర్త నుద్దేశించి ''ఇంత పెందరాళ్ళే లేచారేమండీ!'' అంది అప్పుడే లేచొచ్చిన పార్వతమ్మ

''కడుపు నొప్పిగా వుండే అలా కాలడ్డుకి వెళ్ళొద్దామని'' అంటూ తువ్వాలు భుజాన్నేసుకుని, చెప్పులు తొడుక్కుని బైటికెళ్ళబోతూ ఓ క్షణం ఆగి, గోడనున్న గడియారం పెండ్యులం పట్టుకుని ఆపేసాడు ''ఇంక నోరు మూసుకుని పడుండు నాలా మరెవ్వరి జీవితాల్లోను ఇలా పరిగెత్తి ఏడిపించక'' అంటూ వెళ్ళిపోయాడు

గుంపుగా తమ ఇంటి వైపుకే వస్తున్న జనాన్ని ఆశ్చర్యంగా చూడసాగింది వాకిట్లో ముగ్గు పెడుతున్న పార్వతమ్మ

''పార్వతమ్మగారూ ! మన మేష్టారుగారు రైలుక్రింద పడ్డారండీ ! పాపం పట్టాలు దాటబోతుంటే మాయదారి రైలొచ్చి ఆయన్ని పొట్టనెట్టుతోందండి !'' అని చెప్తున్న మాటల్ని విని కుప్పలా కూలిపోయింది క్షణంలో ఇల్లంతా శోక సముద్రంలా తయారయింది పోలీసువారి లాంచనాలన్నీ అయ్యాక, కొడుకు దహన సంస్కారాలు ముగించాడు తంతులన్నీ ముగుస్తున్నాయి

మొదటి రోజున్న దుఃఖం మర్నాడులేదు ఆ రోజుకన్నా మర్నాడు మరికొంచెం తక్కువన్నట్లు రోజు రోజుకు తగ్గుకొస్తున్న దుఃఖంతోపాటు ఆ తల్లీ, బిడ్డల మధ్య అసంతృప్తి పెరగసాగింది

''ఆ మాయదారి కడుపునొప్పి ఆనాడే వచ్చి కాలుజారి రైలుక్రింద పడాలా? మన ఖర్మ కాకపోతే'' అని పార్వతమ్మ లోలోన వాపోతుంటే, ఆ అప్పేదో తెచ్చి నాకు డిపాజిట్ కట్టేసినా బాగుండేది !'' అని మనసులో బాధపడుతూ, పైకిమాత్రం ''ఆ అప్పు ఎవరిస్తానన్నారో ! ఏమిటో ఏదీ చెప్పలేదు చెప్పినా వెళ్ళి వాళ్ళని వేళ్ళా కాళ్ళాపడి బలిమాలి తేచ్చే వాడిని నా సంగతెలా వున్నా ఆ డబ్బుతో చెల్లాయి

ఆసియా క్రీడోత్సవ పోటీలు



400 మీటర్ల హర్డిల్స్ పోటీలో ఆసియా రికార్డును అధిగమించిన భారత మహిళ ఎం డి. వలసమ్మ





పై ఫొటో. ఆసియాడ్ మహిళల హాకీ ఫైనల్స్‌లో సింగపూర్‌ను 3-0 స్కోరుతో ఓడించిన భారతజట్టుకు ఎం పి శ్రీ రాజీవ్ గాంధీ నవంబర్ 26 న స్వర్ణపతకాలు బహూకరించినప్పటి ఫొటో.

పెళ్ళి చేసి ఆ బాధ్యతనయినా ఒదుల్చుకుందు' నంటూ స్వార్థంతో, సానుభూతిగా జానకి వైపు చూస్తూ బాధపడ్డాడు మధు "ఇంక ఈ జన్మకి నాకు పెళ్ళేం అవుతుందిలే" అన్నట్లుగా మధువైపు విరక్తిగా చూసి బాధపడసాగింది జానకి

నోటి దగ్గర కూడు గద్ద తన్నుకుపోయినట్లు తమ, తమ సమస్యలు పరిష్కరించకుండానే సుందర్రామయ్య పోయాడన్న బాధ ఇంట్లో ముగ్గురికీ ఎక్కువవసాగింది.

ఇంట్లో సామాన్లతో పాటు సుందర్రామయ్య గారి పెట్టెతీసి ఆయన సామాన్లుకూడా సర్దుతున్నారు ముగ్గురు ఆయన పెట్టె అడుగున దళసరి కవరు కనిపించింది తీసి ఆశ్చర్యంగా చూడసాగారు.

అవి లైఫ్ ఇన్స్యూరెన్సు చేసిన కాగితాలు. "ఎప్పుడు చేసారీ ఇన్స్యూరెన్సు !" అనుకుంటూ చూసారంతా అంతకి కొద్ది రోజుల క్రితమే సుందర్రామయ్యగారు తన జీవితాన్ని ఇరవై వేలకి ఇన్స్యూర్ చేయించుకున్నాడు. దానితోపాటు పార్వతమ్మ పేర ఓ చీటి వ్రాసివుంది

"పార్వతి ! భార్యగా నీకుగానీ, కన్నందుకు బిడ్డలకిగానీ కనీసావసరాలని తీర్చలేని అభాగ్యుడిని బ్రతికుండి మిమ్మల్ని సుఖపెట్టలేని అసమర్థుడినని నిరూపించుకున్నాను. కనీసం చచ్చి అయినా మిమ్మల్ని సంతోష పరచాలని, తృప్తి పరచాలని నా మనస్సు కోరుకుంది. అందుకే నేను సాహసించి ఈ పని చేసాను ఈ డబ్బు రాగానే మధుకి అయిదువేలిచ్చి, ఆ కంపెనీలో డిపాజిట్ కట్టుకుని ఉద్యోగం వేయించుకోమని చెప్పు. జానకీకి ఎనిమిదివేలు కట్నమిచ్చి రెండువేలు ఖర్చుచేసి పెళ్ళి చెయ్యి మిగిలిన అయిదువేలూ నీ పేర్ని వుంచుకో ! నన్ను కట్టుకున్నందుకు నీకు ఇంతకంటే ఎక్కువేం చెయ్యలేకపోయాను పార్వతీ ! నన్ను క్షమించు మీ ఆనందాన్ని పంచుకోడానికి నేనుండను. ఇది చూసిన వెంటనే వెళ్ళి డబ్బు తెచ్చుకుని నేను వ్రాసిన ప్రకారం చెయ్యండి అదే నా ఆత్మకి శాంతి. బ్రతికుండి ఏమీ చెయ్యలేని అసమర్థుడిననిపించుకున్న నేను, చచ్చయినా సమర్థుడిననిపించుకున్నానన్న తృప్తి మిగలాలంటే నా కోరికని తీర్చండి. మీతో ఈ డబ్బు విషయాన్ని చెప్పే ధైర్యం నాకు దేముడివ్వలేదు నా చిన్ననాటి నేస్తంలా, నా తోడబుట్టిన దానిలా చూసుకున్న నా గడియారంతో మాత్రం మూగగా నా వ్యధనంతా చెప్పుకునేవాడిని. ఆ గడియారం జాగ్రత్త – వుంటా" అని వ్రాసిన చీటీని చదివి అచేతనుల్లా కూలబడిపోయారు

సుందర్రామయ్యగారు వ్రాసిన ఆఖరి వాక్యం గుర్తొచ్చి అంతా ఒక్కసారి గోడనున్న గడియారం వైపు చూసారు. తండ్రి ఇంట్లోంచి వెళ్ళిపోయిన టైము దగ్గరే ఆగిపోయి ఆయన చావుని గుర్తు చేసింది తండ్రిలేని లోటూ, భర్తపోయిన దుఃఖం వారిలో ఒక్కసారి పెల్లుబికి, ముగ్గురూ నిజంగా ఘొల్లుమన్నారు.

ఆ దుఃఖంలోనే లేచివెళ్ళి తండ్రి అపురూపంగా చూసుకున్న ఆ గడియారానికి జాగ్రత్తగా కీ ఇచ్చి, ఆప్యాయంగా దుమ్ము దులిపి టైము సరిచేసాడు మధు. ★

నీలాకాశం

సీరియల్ — శ్యామల

(గత సంచిక తరువాయి)

అంతలోనే త్రోవ మలుపు తిరిగింది దూరాన ఉన్న డాబాయిల్లు ఒక్కటి ఒంటరిగా నిలబడి, రమ్మని పిలుస్తున్నట్టే ఉంది ఆ యిల్లు చిన్న దయినా, అందంగా ఉంది ఇంటి ముందు పెద్ద వరండా, ఆ వరండాకి సపోర్టుగా కట్టబడిన తెల్లని స్తంభాలు, హుందాతనం తెచ్చిపెడుతున్నాయి గేటుకి యింటికి మధ్య రకరకాల పూలచెట్లు ఏపుగా పెరిగి ఉన్నాయి రాధా మాధవ లత ఒకటి ఓ గోడనంతా కప్పేసి డాబాపైకి ఎగబ్రాకింది ఇంటి చుట్టూరా కాంపౌండు వాల్ బదులుగా ఉన్న ఫెన్స్‌పైన పిచ్చి మొక్కలు చుట్టుకొని ఉన్నాయి

కర్రగేటు తీసి లోపలికి నడిచాడు వెంకయ్య ఇందిర వెనకాలే వెళ్ళింది వరండాలో ఇందిర సూట్‌కేస్‌ని పెట్టి తలుపు తట్టాడు అతను

ఎవరూ తలుపు తీయలేదు ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది కాని లోపల ఎవరో ఉన్నారనేందుకు నిదర్శనంగా లైట్లు వెలుగుతున్నాయి ఇందిర ఇక నిలబడలేక వరండా మెట్లపైనే కూలబడింది

మళ్ళీ తలుపు తట్టాడు వెంకయ్య ఈమారు ఎవరో వ్యక్తి వచ్చి తలుపు తీశాడు

"ఏం కావాలి ?"

"నేను చిన్నబాబూ, వెంకడిని! ఈ అమ్మాయిగారు రైలుదిగి పెద్దడాక్టరు బాబుగారి యింటికి పోతున్నారు దాహంగా ఉందంటే, ఆగాము "

అతను ఇందిరవైపు చూశాడు తర్వాత వరండాలో లైటు వేశాడు.

"మీరు—?" ఆశ్చర్యంగా చూశాడు

ఇందిర అటు తిరిగి అతని వైపు చూసింది లేచి నిలబడింది

"వెంకయ్యా, లోపలికి వెళ్ళి మంచినీళ్ళు తెచ్చి ఇవ్వు" అని అతను అనగానే, వెంకయ్య లోనికి వెళ్ళాడు. ఆ యిల్లు తనకు బాగానే పరిచయం అన్నట్లు

అతను నవ్వుతూ అన్నాడు "దిసీజ్ ఎ సర్‌ప్రైజ్ !"

ఇందిర ఏమీ మాట్లాడలేదు.'ఈ చంద్రాపురం వెళ్దామా, వద్దా అనే ద్వైదీభావంలో ఉన్నప్పుడు, ఈ వ్యక్తి— తను వెళ్దామనే నిశ్చయం కలిగేటట్లు చేశాడు ! అతన్నించి పారిపోతూ డాక్టర్ జాక్సన్‌ని కలుసుకొని యిక్కడికి వస్తున్నానని చెప్పింది తిరిగి అతను ఇక్కడ ప్రత్యక్షమవటమేమిటి? డాక్టర్ జాక్సన్ ఎప్పుడూ మాట్లాడుతూ ఉండే విధివిలాసం ఇదేనేమో !"

"నేను— డాక్టర్ సుధాకర్‌ని— గుర్తుపట్టలేదా ?"

ఇందిర జవాబు చెప్పవలసిన అవసరం లేకుండా, గ్లాసులో మంచినీళ్ళతో వచ్చాడు వెంకయ్య నీళ్ళు త్రాగి గ్లాసు యిచ్చేసింది

"లోపలికి వచ్చి కూర్చోండి" అన్నాడు సుధాకర్ మర్యాదగా

నిజానికి ఇందిరకు ఏ మాత్రం ఓపికగాలేదు లోపలికి వెళ్ళి కాస్సేపు కూర్చోవాలనే ఉంది—అయినా అలాగే నిలుచుంది

"ఊఁ, రండి" అన్నాడతను మళ్ళీ వెంకయ్య సూట్‌కేస్ వరండాలోనించి తీసి హాల్లో పెట్టాడు

"ఇన్నిసార్లు చెప్పించుకుంటారేమిటి? లోపలికి వచ్చి కొద్దిసేపు కూర్చొని వెళ్ళండి ఇంకా నిలబడితే 'ఫెయింట్' అయేటట్లున్నారు మీ మంచి కోసమే చెప్తున్నాను !" కాస్త విసుగ్గా అన్నాడతను

ఇందిర లోపలికి నడిచింది ఆ హాలు విశాలంగా, పాతకాలపు హుందాతనాన్ని తెలుపుతూ ఉంది గది మధ్యలో అరడజను పేము కుర్చీలు, వాటి మధ్యలో గుండ్రని బల్ల ఉన్నాయి ఒకవైపు గాజు తలుపుల చెక్క అలమరలు పెద్దవి — మందులతో నిండినవి - ఉన్నాయి ఒక బల్లపైన కొన్ని పుస్తకాలు, స్టెతస్కోప్ వంటి సామాగ్రి ఉన్నాయి హాలు అంతా నీటుగా, చక్కగా — ఒక పద్ధతి ప్రకారం మసలుకొనే వ్యక్తి నివాసం అని తెలుపుతూ — ఉంది ఇందిర కుర్చీలో కూర్చుంది అతను సీలింగ్ ఫ్యాన్ స్విచ్ నొక్కాడు హాయిగా అనిపించి వెనక్కివాలి కళ్ళు మూసుకుంది

మానసికంగా ఇన్నాళ్ళూ అనుభవిస్తున్న వేదన, ఈ రైలు ప్రయాణం, ఎవరూ స్టేషన్‌కి రాక పోవటం, కాలినడక, ఇప్పుడు ఈ వ్యక్తి కలవటం - అన్నీ కలిసి ఇందిరను ఎంతో దుర్బలంగా చేశాయి అలా కుర్చీలో వెనక్కి వాలగానే మనసంత బరువనిపించి, మూసిన కళ్ళలోనించే నీళ్ళు బుగ్గలపైకి జారాయి తుడుచుకోవాలనే స్పృహ అయినా లేకుండా అలాగే ఉండిపోయింది మరునిమిషంలో మగత నిద్రలోకి జారిపోయింది

సుధాకర్ ఆమెనే చూస్తూ నిలుచున్నాడు ఆమె అలసట — ఆ కన్నీళ్ళు — ఆ నిద్ర — అన్నీ ఆశ్చర్యం కలిగిస్తున్నాయి ఆ రోజు హైదరాబాదులోని 'హోటల్ బ్లూబెల్స్'లో తనను చూసి,రమ్మని చేయి ఊపుతే మరోకలా అర్థం చేసుకున్నందుకు బాధ అనిపించింది పాపం, నిజంగానే తనను చూసి మరొకరుగా పొరబడింది ! నునుపైన బుగ్గలు, తడిగా ఉన్న కనురెప్పలు, నుదుటిమీద చిందర వందరగా పడుతున్న వెంట్రుకలు — ఆమె ముఖం, పసిపాప ముఖంలాగా, అమాయకంగా కనిపిస్తున్నది అమాయకత్వంతోపాటు ముఖంలో అదో రకం పట్టుదల, కార్యదీక్ష ఉన్నాయి. కొనతేలిన గడ్డం — 'నేననుకున్నది చేసి తీర్తాను సుమా, నాకెవ్వరి భయమూలేదు' అంటున్నట్లే ఉంది. ఇంతటి ఆకర్షణ కలిగిన ఈ ముఖం తనకు తెలిసిన మరొక ముఖాన్ని గుర్తుకు తెస్తున్నది సుందరి మెదిలింది మదిలో

ఆ రోజు ఆ రోజు సుందరి తన జీవితం నించి వెళ్ళిపోయిననాడు తను ఏమనుకున్నాడు ? ఆడదాన్ని ఎప్పుడూ నమ్మకూడదని అనుకోలేదూ ? సుందరిని మరిచిపోవాలని నిర్ణయం చేసుకోలేదూ ? సుందరి తలపులను మనసులోనే ఓ మూల దాచేసి తలుపులు మూసేశాడు ఆనాడే ఇప్పుడు ఈ అమ్మాయిని చూస్తే సుందరి గుర్తుకి వస్తున్న దేమిటి ? నిజానికి, వీళ్ళిద్దరూ తనను ఆకర్షించారు అనే భావన తప్ప — వీళ్ళిద్దరిలో ఎందులోనూ పోలిక లేదు

జరిగిన కథ — 7 ఆ రోజు రామారావ్ సుభద్రల సిల్వర్‌జూబిలీ సెలబ్రేషన్స్‌కి అన్ని ఏర్పాట్లు చేస్తారు వారి సంతానం ఇందిర, రమేష్, సురేష్, ఉష దానిలో భాగంగా రామారావ్, సుభద్రలను సినిమాకి పంపుతారు పిల్లలు సినిమా చూసి స్కూటర్‌మీద వస్తూ యాక్సిడెంట్‌లో మరణిస్తారు ఆ దంపతులు మధుతో ఇందిర పెళ్ళి గతంలోనే ఖాయం చేయడం జరుగుతుంది తన తమ్ముళ్ళ, చెల్లి భవిష్యత్తు తీర్చిదిద్దడానికి మధుకి యిష్టం లేకపోయినా ఉద్యోగంలో చేరాలనుకుంటుంది ఇందిర తన స్నేహితురాలు వీణ సహాయంతో ఓ ఫైవ్ స్టార్ హోటల్లో టెంపరరీ పోస్ట్‌లో ఇందిర టైపిస్ట్‌గా చేరుతుంది తన కుటుంబాన్ని పైకి తీసుకువచ్చేవరకు ఆగమని ఇందిర ఎన్ని విధాల నచ్చజెప్పినా వినని మధు ఆమెతో తెగతెంపులు చేసుకోవడానికే నిశ్చయించుకొంటాడు డాక్టర్ జాక్సన్‌తో ఇందిరకు పరిచయం కల్గుతుంది. ఆయన వివరాలు తెలుసుకొని ఆశ్చర్యపోతుంది అక్కడ జాబ్ పూర్తికాగానే తన దగ్గర టైపిస్ట్‌గా చేరమని జాక్సన్ ఇందిరను ఆహ్వానిస్తాడు పరీక్షలవగానే చెల్లిని తీసుకు రమ్మని తమ్ముళ్లకి చెప్పి తను ముందుగా వస్తుంది ఇందిర లక్ష్మీపురంలో రైలు దిగి, అక్కడి పోర్టర్ సాయంతో ఆ పల్లెకు బయల్దేరుతుంది

వెంకయ్య టీచేసి రెండు గ్లాసుల్లో తీసుకు వచ్చాడు ఒకటి సుధాకర్‌కి యిచ్చి, నిద్రపోతున్న ఇందిరను తటపటాయిస్తూ చూశాడు

"నేను లేపి ఇస్తాను నువ్వు టీ తీసుకో !" లన్నాడు సుధాకర్ వెంకయ్య లోనికి వెళ్ళాడు

సుధాకర్‌కి గుర్తు వచ్చింది ఈ అమ్మాయిని 'బ్లూబెల్స్'లో 'ఇందిరా' అని ఇతరులు పిలవటం దగ్గరకు వెళ్ళి, "మిస్ ఇందిరా ! లేవండి !" అని పిలిచాడు

ఇందిరలో కదలికలేదు రెండు మూడు సార్లు పిలిచినా పలకలేదు "ఇందిరా, చీకటి పడింది లేవాలి యింక" అంటూ భుజం తట్టాడు

ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది ఇందిర 'ఎక్కడున్నానా' అన్నట్లు అయోమయంగా చూసింది

"టీ త్రాగండి అలసట కొంత తీరుతుంది" అని గ్లాసు అందించాడు మవునంగా అందుకుంది

టీ త్రాగుతుంటే వెంకయ్య వచ్చాడు హాల్లోకి

"డాక్టర్ జాక్సన్ ఇల్లు ఇక్కడికి ఎంత దూరం" అడిగింది

"రెండు మైళ్ళు ఉండవచ్చు"అన్నాడు అతను

ఇందిర గుండె గుభేలుమంది 'ఈ చీకట్లో ఇంకా రెండు మైళ్ళు నడవాలా? త్రోవలో పాములు ఉంటాయేమో !?'

ఆమె భయాన్ని గమనించినట్లే అన్నాడు సుధాకర్, "చీకట్లో నడవటం కష్టం నా స్కూటర్‌పైన దింపేస్తాను, పదండి "

అతని మాటల్లో ఎందుకో సౌమ్యత కనిపించ లేదు ఇందిరకి ఒక వ్యక్తికి సాయం చేస్తున్నట్లుకాక, ఏదో తప్పనిసరిగా 'ఎందుకొచ్చిన బెడద' అన్నట్లుగా అన్నాడనిపించింది ఒళ్ళు మండింది ఆమెకు 'నేను నడవగలను' అందామని నోరు తెరిచేటంతలో వెంకయ్య అన్నాడు, "ఆ పని చేయండి చినబాబూ ! పాపం అమ్మాయిగారు నడవలేరు నేను స్టేషన్‌కి వెళ్ళిపోతాను గూడ్సు వచ్చే టైము కూడా అవుతోంది "

సుధాకర్ వెంకయ్యకి టార్చిలైటు ఇచ్చి పంపించాడు తను లోపలికి వెళ్ళాడు, స్కూటర్ తాళంచెవులు తీసుకురావటానికి వెంకయ్య ఇందిరతో "చినబాబు చాలా మంచివాడమ్మా ! మిమ్మల్ని జాగ్రత్తగా దింపుతాడు" అని వెళ్ళిపోయాడు

ఇందిర, సుధాకర్ బయటకు వచ్చారు తలుపుకి తాళం వేసి, వరండాలో మూలగా ఉన్న స్కూటర్ బయటకు తీశాడు అతను స్టార్ట్‌చేసి ఇందిరతో "కూర్చోండి" అన్నాడు

వెనక సీటుమీద కూర్చోబోతుంటే చటుక్కున తండ్రి గుర్తువచ్చాడు ఇందిరకి ఆయన స్కూటర్‌దీ ఇదే నీలిరంగు ఆయన వెనకాల కూర్చొని స్కూటర్ పైన తను ఎన్నిమార్లు తిరిగిందో ! కాలేజీకి లేటు అవుతున్నట్లుతోస్తే "నాన్నా, ఈ పాటికి బస్ వెళ్ళిపోయి ఉంటుంది" అంటూ నసిగేది

"పదమ్మా, స్కూటర్‌పైన దింపేస్తాను" అనేవాడు ఆయన

తమ్ముళ్ళు నవ్వేవాళ్ళు, "హాయిగా స్కూటర్ పైన వెళ్ళవచ్చునని, కావాలనే బస్ మిస్ అవుతోంది ఈవిడ" అనేవాళ్ళు

మధుకి స్కూటర్‌లేదు తామిద్దరూ ఎక్కడి కయినా వెళ్ళదలచుకుంటే "స్కూటర్ తీసుకు వెళ్ళండి" అనేవారు నాన్న మధు మొహమాటపడి "వద్దండీ" అంటూ తనను ఆటోలపైన, బస్‌ల పైన త్రిప్పేవాడు చివరికి ఆ స్కూటరేగా అమ్మని, నాన్నని బలితీసుకుంది !

"ఏమిటలా నిలబడిపోయారు ?"

"ప్లీజ్, నేను నడిచి వెళ్తాను కాస్త వెంట వచ్చి త్రోవ చూపించండి" అంది ఇందిర స్కూటర్‌ని చూస్తుంటేనే నాన్న యింతగా గుర్తు వస్తున్నారు, ఇక స్కూటర్‌పైన కూర్చొని వెళ్తుంటే ఆయన స్మృతులు మరీ చుట్టు బెట్టేస్తాయి నిగ్రహించుకొనే శక్తి మాత్రంలేదు తనకు ఇప్పుడు !

"నాతో కలిసి నడవటానికి అభ్యంతరంలేదు కాని స్కూటర్ ఎక్కటానికి అభ్యంతరమా ? రాత్రంతా ఇక్కడ నిలబడి మీతో వాదిస్తూ ఉండలేను ! త్వరగా వెళ్దాం, ఎక్కండి !"

అతని గొంతులో ధ్వనించిన ఆజ్ఞను కాదనలేక పోయింది ఇందిర అయినా అతన్ని తన వెంట నడిచి రమ్మనటం ఏం న్యాయం ? మవునంగా వెనక సీటు పైన కూర్చుంది వాహనం కదిలింది

అప్పటికి రాత్రి అయింది ఆకాశం చుక్కలతో నిండి ఉంది నిండు చంద్రుడు వెన్నెలవాన కురిపి స్తున్నాడు చంద్రకాంతిలో ప్రకృతి వింత అందం సంతరించుకుంది మనోరంజకమైన ఆ వాతా వరణం ఇందిరకు కొంత ఊరట కలిగించింది

రెండంతస్థుల మేడ ముందు స్కూటర్ ఆగింది దిగి లోపలకు వెళ్ళారు సుధాకర్, ఇందిర ముందు హాల్లో లైట్లు వెలుగుతున్నాయి అది పేషంట్స్ వేచియుండే హాలు అని తెలుస్తూనే ఉంది



బెంచీలు, కుర్చీలు ఉన్నాయి అక్కడ. హాలుకి రెండు వైపులా గదులు వున్నాయికాని, కర్టెన్స్ వ్రేలాడుతున్న ఒక్క గదిలో మాత్రమే లైటు వెలుగుతున్నది

"అంకుల్ !" పిలిచాడు సుధాకర్

ఆశ్చర్యంగా చూసింది ఇందిర డాక్టర్ జాక్సన్‌ని 'అంకుల్' అని పిలుస్తాడేమిటి ? వీరిద్దరి మధ్యన అంతటి చనువు వుందా ?

"హలో సుధా, కమిన్ !" డాక్టర్ జాక్సన్ స్వరం వినిపించింది లైటు వెలుగుతున్న గదిలోనించి

సుధాకర్, వెనకాలే ఇందిర గదిలోకి వెళ్లారు చేతిలో పుస్తకంతో కుర్చీలో కూర్చొని ఉన్నాడు డాక్టర్ జాక్సన్ విస్మయంగా చూశాడు ఇందిరని

"నీవు రేపు వస్తున్నట్లు టెలిగ్రాం ఇచ్చావు కదమ్మా ! వాట్ ఎ సర్‌ప్రైజ్ ! కూర్చో ఎప్పుడు వచ్చావు ?"

"ఈ రోజు వస్తున్నట్టే టెలిగ్రాం ఇప్పించానండీ !" అంది ఇందిర కూర్చుంటూ

బల్లమీదనున్న కాగితాలలోంచి గులాబీ రంగు టెలిగ్రాం కాగితం తీసి, మరొకమారు చదివి ఇందిరకు ఇచ్చాడు ఆయన ఇందిర తీసుకొని చూసింది రమేష్ యిచ్చాడు ఆ టెలిగ్రాం — తన ప్రయాణం తేదీ తప్పుగా వేశాడు

సుధాకర్ చెప్పాడు "స్టేషన్‌లో కొంతసేపు వెయిట్ చేశాక, పోర్టర్ వెంకయ్యతో కలిసి మా యింటి వరకు నడిచి వచ్చారు ఆపైన స్కూటర్ పైన తీసుకువచ్చాను "

ఇందిర పడిన అవస్థకి చాలా నొచ్చుకున్నాడు ఆయన "రేపు అన్నీ మాట్లాడుకోవచ్చును ఈ పూటకి భోజనం చేసి రెస్ట్ తీసుకోవాలి నీవు నీ బస ప్రక్కింట్లోని సుదర్శనం మాస్టారుగారి యింట్లో ఏర్పాటయింది" అని చెప్పి ఆయన ప్రక్కింటికి తీసుకువెళ్ళాడు ఇందిరని

సుదర్శనం మాస్టారి భార్య వరలక్ష్మి, కూతురు పద్మ, ఇందిరను ఆప్యాయంగా, ఆదరంగా ఆహ్వానించారు వంటగదిలో విస్తరివేసి భోజనం పెట్టారు కొద్దిగా పెరుగన్నం మాత్రం తిని, పద్మ గదిలో వేసిన పక్కపైన పడుకుంది ఇందిర పరిసరాలు క్రొత్తవయినా, ఎందుకో క్రొత్తగా ఫీలవలేదు కొద్దినిమిషాలలోనే గాఢనిద్రలోకి జారిపోయింది

మర్నాడు ఉదయం మెలకువ వస్తూనే ఒక్క నిమిషం ఎక్కడున్నదీ పోలుపోలేదు ఇందిరకి రాత్రి కలిగిన అలసట అంతటినీ నిద్రాదేవి తీర్చేసింది ఉత్సాహంగా అనిపించింది ప్రక్క మంచంమీద పద్మ ఇంకా నిద్రపోతున్నది ఈ యింట్లో, ఈ నూతన వ్యక్తుల మధ్య జీవితం ఎలా గడుస్తుందో ? ఏ మాత్రం నచ్చపోయినా, ఎప్పుడు కష్టం అనిపించినా, తిరిగి వచ్చేయమని గట్టిగా చెప్పారు అమ్మమ్మ, తమ్ముళ్ళు కిటికీ వద్దకు వెళ్ళి బయటకు చూసింది సూర్యోదయం అప్పుడే అవుతున్నది ఉషః కాంతులతో నిండిన ఆకాశం చూస్తుంటే ఉష గుర్తు వచ్చింది ఇటువంటి ఉషః సమయంలోనే పుట్టింది చెల్లాయి అందుకనే ఆ పేరు పెట్టుకున్నారు అమ్మ, నాన్న ఆ రోజు

నీలాకాశం

తనకు ఇంకా జ్ఞాపకం — తనకు పదేళ్ళు ఉంటాయి— నిద్రలేస్తూనే నాన్న ఎత్తుకొని గిరగిరా త్రిప్పేసి "ఇందూ, చెల్లాయి పుట్టింది !" అన్నారు

"ఏదీ ?" సంభ్రమంగా అడిగింది తను

"హాస్పిటల్‌లో ఉంది. రా, తీసుకువెళ్తాను "

హాస్పిటల్ గదిలో బెడ్‌పైన అమ్మ నీరసంగా పడుకొని ఉంది ఉయ్యాలలో పడుకున్న చిన్నపాప గులాబీ రంగులో, ముట్టుకుంటే కందిపోతుందా అన్నంత సుకుమారంగా ఉన్నది మెల్లగా తను పాప బుగ్గపైన వేలితో తాకింది ఎంత మెత్తగా ఉన్నదో! తలెత్తి చూసేసరికి తనవే చూస్తున్న అమ్మ నవ్వుతూ కనిపించింది తనకు ఎందుకో సిగ్గేసింది చటుక్కున వెళ్ళి అమ్మ మంచం దగ్గర మోకాళ్ల పైన కూర్చొని అమ్మ చేతుల్లో ముఖం దాచేసుకుంది . ఇప్పుడేదీ ఆ అమ్మ ? ఆ చిన్న చెల్లికి టి బి వచ్చింది— ఎలాగయినా ఉషకి మంచి వైద్యం చేయించి ఆరోగ్యవంతంగా చేయాలి... మరోసారి కృతనిశ్చయంతో అనుకుంది

గదిలోనుంచి బయటకు వచ్చేసరికి వరలక్ష్మి గారు ఎదురయింది "లేచావామ్మా, ముఖంకడుక్కో కాఫీ యిస్తాను" అన్నది ఆవిడ

ముఖం కడుక్కొని, స్నానంచేసి, వేడి కాఫీ గ్లాసు చేతితో పట్టుకొని వాకిట్లోకి వచ్చింది ఇందిర

వాకిలి అంతా నీళ్ళుచల్లి, ముగ్గులుపెట్టేశారు అప్పటికే ముత్యాలు పేర్చినట్లే ఉంది ఆవరణ అంతా ఇంటిలోపల నిశ్శబ్దంగా ఉన్నా, బయట సందడిగా ఉన్నది ఆవులను తోలుకువెళ్తూ కొందరు, గంపలు తలపైన పెట్టుకొని కొందరు, కావిళ్ల మోస్తూ కొందరు-- ఇంటిముందర రోడ్డు సందడిగా ఉంది పల్లెటూర్లలో దినము త్వరగా ప్రారంభమవుతుంది— అనుకుంటూ, అన్నీ వింతగా చూస్తూ కాఫీ త్రాగటం పూర్తి చేసింది లోపలికి వెళ్లేసరికి, పూజ గదిలోనుంచి శ్రావ్యంగా వినవస్తున్న సుదర్శనం మాస్టారి కంఠం, భక్తి పూరితమైన ఆ పద్యాలు వింటుంటే మనసులో తెలియని ప్రశాంతత ఏదో ఆవరించింది

పద్మ తల్లికి వంటలో సాయపడుతున్నది డాక్టర్ జాక్సన్‌ని కలుసుకొని వస్తానని చెప్పి వెళ్ళింది ఇందిర

రాత్రి చీకటిలో, అలసటతో తను సరిగా గమనించలేదు--- పాతకాలపు పద్ధతిలో కట్టబడిన ఆ యిల్లు చాలా పెద్దది ఇంత ఇంటినీ హాస్పిటల్‌గా వాడుకోమని ఇచ్చేసిన ఆ జమీందారు చాలా ఉన్నత హృదయుడయి ఉండాలి హాలుకి ఉన్న పెద్ద తలుపులు బార్లా తెరిచి ఉన్నాయి అప్పుడే శుభ్రపరచి తడిబట్టతో తుడిచినట్లున్నారు ఎవరో నేల తడిగా, చల్లగా, హాయిగా ఉంది హాలు ద్వారం దగ్గ నిలబడి చూస్తే ముందుగా కనిపించేది—ఎదురుగా గోడపైనున్న 'గీతోపదేశం' పెయింటింగ్

పాండవ, కౌరవ సైన్యాలు కురుక్షేత్రాన యుద్ధానికి సంసిద్ధులయి నిలిచి ఉన్నాయి ఇరు పక్షాలూ బంధువులే అర్జునుడు గురువులు, మిత్రులు, పెద్దలు, దాయాదులు - అందరూచేరి ఉన్న శత్రుపక్షాన్ని చూసి, వీరిని ఎలా వధించగలను అని క్రుంగిపోతున్నాడు తాను యుద్ధం చేయజాలనని కృష్ణుడితో పలుకగా, కృష్ణభగవానుడు అతని సంశయములను మాన్పి, అజ్ఞానమును నిర్మూలించి శోక మోహముల నుంచి ఉద్ధరించటానికి గీతను ఉపదేశిస్తున్న చిత్రపటం అది నిజానికి మన జీవితమే ఒక దీర్ఘ సంగ్రామం మన శరీరమే ధర్మక్షేత్రమగు కురుక్షేత్రం ప్రతిదినము ప్రతి వ్యక్తి బాహ్యమందు, అంతరంగమందు కల శత్రు వర్గంతో పోరాడుతూ ఉండాలి. ఇవే దేవతలు, రాక్షసులు యుద్ధాలుగా పురాణాలలో వర్ణింపబడినాయి. పాండవ, కౌరవులను కూడా ఇటువంటి మనస్సులోని సద్వాసనలు, దుష్టవాసనలకు చిహ్నాలుగా తీసుకొన వచ్చును పాండవులు అయిదుగురే, కౌరవులు నూరుమంది ఈ లోకంలో సత్సంకల్పాలు కొద్ది, దుష్ట సంకల్పాలు, వాటి బలాలు ఎక్కువ అని కాబోలు దీని అర్థం అయినా భగవంతుడు ధర్మమునాశ్రయించిన పాండవుల పక్షమే చేరి వారికి విజయాన్ని సమకూర్చాడు లాభాలాభములు, జయాపజయములు, శుభాశుభములు మొదలైన కర్మ ఫలితాలపైకి మనస్సుని పోనీయక, మనలోని దుష్ట స్వభావాన్ని జయించి, మంచి తనాన్ని ప్రబల మొనర్చమనే సందేశాన్ని ఇస్తున్నట్లే ఉన్నాడు ఆ పటం లోని శ్రీకృష్ణపరమాత్ముడు జీవితమే ఒక యుద్ధం ఇందు నుండి తప్పించుకొనుట సాధ్యం కాదు శ్రీకృష్ణుడు "లే, కార్యకారివయి యుద్ధంచేయి" అని చెప్పున్నది అర్జునుడికికాదు, తనకే అనిపించింది ఇందిరకి

ముగ్ధురాలయి చూస్తూ నిలబడింది అప్పుడే డాక్టర్ జాక్సన్ అక్కడికి వచ్చాడు లుంగీకట్టుకొని పైన ఉత్తరీయం కప్పుకున్న ఆయనను చూస్తుంటే ఇందిరకు ఆశ్చర్యం అనిపించింది ఇప్పుడు ఆయనను చూస్తే, ఎవరూ పాశ్చాత్యుడు అనుకోరు, పచ్చని శరీరవర్ణం కలవాడు అనుకుంటారు కాని

"గుడ్‌మార్నింగ్" అన్నాడాయన చిరునవ్వుతో.

"గుడ్‌మార్నింగ్" అంది ఇందిర. ఆయన ఇందిరను తన కన్సల్టింగ్ రూములోకి తీసుకువెళ్ళి, కూర్చోబెట్టి, కుశల ప్రశ్నలు అడిగాడు వచ్చేవారం ఉషను తీసుకొని తమ్ముళ్లెవరయినా వస్తారని చెప్పింది తర్వాత తన పని గురించి అడిగింది

ఆయన నవ్వి "ఇదేమీ ఆఫీసు కాదమ్మా, ఈ టైమునించి ఈ టైము వరకు ఖచ్చితంగా పని చేయాలి అని రూలు లేదు ! పని ఏమిటో వివరిస్తాను— నీకు వీలయినప్పుడల్లా చేస్తూఉండు" అన్నాడు డ్రాయరు సొరుగుతీసి ఒక ఫైలు ఇవతల పెట్టాడు ఆయన "నేను రాస్తున్న పుస్తకం వ్రాత ప్రతి ఇది నీవు దీన్ని టైప్ చేయాలి ఎక్కడయినా దస్తూరి అర్థం కాకపోయినా, ఏదయినా సందేహం కలిగినా నన్ను అడుగు "

ఆ కాగితాలను ఆశ్చర్యంగా చూసింది ఇందిర "మీరు ఇంత పెద్ద గ్రంథం వ్రాశారా? ఎన్నాళ్ళ పట్టింది ?"

"దాదాపు పాతికేళ్ళక్రితం ఇండియా వచ్చినప్పటినించి నా అనుభవాలు, అభిప్రాయాలు అన్నీ డైరీలో రాస్తున్నాను అప్పుడప్పుడు వీటిలో కొన్నిటిని చిన్న వ్యాసాలుగా తయారుచేసి ఒక



మీ ప్రియమైన సినీతార "జయప్రద" రాజ్‌కమల్ "శబానా" చీరలో

నీలాకాశం

అమెరికన్ పత్రికకు పంపిస్తూ ఉండేవాడిని అవి అక్కడ పాఠకులను చాలా ఇంప్రెస్ చేస్తున్నాయని, ప్రతి వారము సీరియల్‌గా వేసేందుకు అనువుగా ఒక పుస్తకంరాసి పంపమని చాలాసార్లు అడిగారు ఆపత్రిక వాళ్ళు నేను ముందుగా అంత ఆసక్తి చూపించలేదు కానిఈ దేశం నాకు నేర్పిన పాఠాలు ఎన్నో ఉన్నాయి వాటిల్లో కొన్నయినా పాశ్చాత్యుల ముందు పెట్టాలనే భావన రెండేళ్ళ క్రితంనించి బలీయంగా కలగసాగింది పాత డైరీలన్నీ తీసి పుస్తకం వ్రాయటం మొదలు పెట్టాను నేను పంపగానే పత్రికవాళ్ళు అచ్చు వేస్తారు, అందులో వేయటం పూర్తవగానే మరొక పబ్లిషర్స్ పుస్తకం అచ్చు వేస్తారు అన్నిటికీ కాంట్రాక్ట్సుకి కూడా సంతకాలు పెట్టాను చివరి భాగాలు మాత్రం ఇంకా రాయాలి. నీవు ఈ కాగితాలు టైపు చేస్తూ ఉంటే, నేను టైము దొరికి నప్పుడల్లా చివరి భాగాలు రాస్తాను''

''అసలు ఈ పుస్తకంలో ముఖ్యమైన 'థీమ్' ఏమిటండీ ?'' అడిగింది ఇందిర.

''దీనిని 'వేదాంతం' అనవచ్చును – 'అనుభవ సారం' అనవచ్చును – ఓ విధంగా చూస్తే 'ఆత్మకథ' అనికూడా అనవచ్చును – టైప్ చేస్తున్నపుడు చదువుతావు కదా!'' హాల్లోనించి ప్రక్కనున్న చిన్నగదిలోకి తీసుకువెళ్లి ''ఇది నీ గది ఇక్కడ, బాగుందా ?'' అన్నాడు

ఆ గదిలో బల్ల, రెండు కుర్చీలు, టైప్‌రైటర్ మొదలైన సామగ్రి ఉంది. కిటికీలోనించి బయటకు చూస్తే వెండిలా మెరుస్తున్న నీళ్ళతో ప్రవహిస్తున్న వాగు, దానికి ఆవలగా పచ్చని కొండల వరుసలు కనిపిస్తున్నాయి

''ఎంత అందంగా ఉంది!'' ఇందిర సంతోషంగా అంది.

''నేను వెళ్తాను మరి'' ఆయన వెళ్ళిపోయాడు

ఇందిర బల్లముందు కూర్చొని టైప్‌రైటర్‌లో తెల్లకాగితాలు బిగించింది. డాక్టర్ జాక్సన్ ఇచ్చిన ఫైలు తెరిచి చదవటం మొదలుపెట్టింది

''బాబుగారూ! బాబుగారూ!!''

మనుష్యులు పరిగెత్తుతున్న చప్పుళ్ళు, కేకలు, గందరగోళం వినవచ్చాయి

చటుక్కున లేచి నిలుచుంది ఇందిర. ఎందుకో భయం అనిపించింది గది బయటకు వచ్చింది దాదాపు పదిమంది మనుష్యులు–– పొలం పనులు చేసుకొనే వాళ్లలాగా ఉన్నారు– కంగారుగా నిలబడి డాక్టర్ జాక్సన్ కోసం చూస్తున్నారు వాళ్లెవరూ ఇందిరను చూడలేదు మెట్లుదిగి వస్తున్న డాక్టర్ జాక్సన్‌ను చూస్తూనే పరిగెత్తుతూ ముందుకు వెళ్లారు

''బాబుగారూ! రంగయ్యను పాము కరిచింది! త్వరగా రండి!''

మెరుపులా మెట్లు దిగి తన గదిలోకి వెళ్లాడు ఆయన టేబుల్ పైనున్న మెడికల్ బాగ్ అందుకొని, వాళ్ళవెంట వెళ్ళిపోయాడు

(ఇంకా వుంది)

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

డి. ఎ. ఎస్. ఆర్. — గుడివాడ

ప్రేమ పవిత్రమైనది అంటూ రెందుకు? దీనివల్ల ఎందరో యువతీ యువకులు నాశనమై పోతూంటే?

ప్రేమ పవిత్రమైనదే. కాని దాన్ని ఆరాధించే వారి లోపాలు దానికంటకట్టకండి.

పి. ఆర్. డి. — హైదరాబాదు

నేనీ మధ్య మిమ్మల్ని టి. వి. లో చూశాను. బాగుంది. తరవాత మా ఫ్రెండు ఒకావిడ— మీకు బాబ్డ్ హెయిర్, బొట్టు పెట్టుకోరు, గాజులు వేసుకోరు అంది. తను చూశానంది అయితే నువ్వు చూసినది రామలక్ష్మిగారు కాదంది...

మీ ఇద్దరూ రైటే. ఆవిడగారు నా ఇంటి దగ్గిర అవతారం చూసినట్టుంది. పాతకాలపు నగలు, పాత రకాల చీరలు నేను సేకరించి ధరిస్తూ వుంటాను. అవిసంప్రదాయకంగానూ వుంటాయి. అత్యాధునికం అనిపించుకుంటాయి! స్త్రీలు నల్గురిలోకి వచ్చినప్పుడు అందరూ గౌరవించేలాగా హుందాగా అలంకరించుకోవాలని నా నమ్మకం. నేత, పట్టు, కట్టుకుంటాను. బంగారం తప్ప పెట్టుకోను. ఆ రోజు నేను కట్టుకున్నది మధుర సుంగడి చీర. దీన్ని తెలుగులో 'గువ్వ కన్ను' చీర అంటారని పోసారి అత చెప్పింది నాకు. సాధ్యమైనంతవరకు మన కళలకు స్త్రీలు కారణాలు అవ్వాలి. అప్పుడే అవి బ్రతుకుతాయి.

కె. ఎస్ — అనంతపురం

కలతలు, ఆయన అలవాట్లకు ఎదురు తిరగడం వల్ల వచ్చే కలహాలు కాపురంలో పిల్లలను పెంచేకంటే తప్పుకొంటే మంచిదంటారా? నేను కోరుకొనే ప్రేమాదరాలు లేకుండా ఎలా బ్రతకాలి?

ఈ దేశంలో నూటికి తొంభయిమంది స్త్రీలు సంసారాలు—మీ సంసారాల్లాగానే వుంటున్నాయి. అంచేత మీరు కొత్త రకంగా బ్రతక వలసి వస్తోంది. అనుకోవద్దు. ఇళ్లలు కాగానే స్త్రీ తన ప్రత్యేకతని, వ్యక్తిత్వాన్ని సమూలంగా తుడిచేసుకొని సంసారంలో దిగిపోతుంది, సర్వం భర్తే చూస్తాడన్న గుడ్డి నమ్మకంతో. కాని అది ఆకాలపు చరిత్ర. ఇప్పటి మగవాడికి పెట్టుబడి పెట్టి సక్కరలేని సెక్సు మిషను, కమ్ బానిస. కావాలి. దానివల్లనే చదువుకున్న పెళ్లాన్నయినా—అంత చులకనగా చూసే ధైర్యం వస్తోంది మగవాడికి సంసారంలో తల మునకలుగా వుండండి. కాని మీ గురించి కూడా మనిషిగా ఆలోచించుకుంటూ ఉండండి. ఆర్థిక ఆధారం వ్యక్తిత్వాన్ని, కన్నపిల్లలు మనో ధైర్యాన్ని కొల్లకొట్టేస్తారు. అందుకే సాధారణ గృహిణి అన్నీ వుండీ—బానిస బ్రతుకు బ్రతుకుతూ—ఆ బ్రతుకుతో సద్దుకు పోలేక సతమతమై పోతుంది. దీనికి విరుగుడు వుంది. అదే ధైర్యం. సంపాదన. తన దైన జీవితంలో కుతూహలం. అందరికోసం 20 గంటలు వెచ్చించినా తన కోసం 4 గంటలు వెచ్చించు కోవాలి. అందుకుతప్పు చేసినట్టు బాధ పడకూడదు.

జి. ఎస్. ఆర్. — నేలకొండపల్లి

ఆడదాని మనసు గండ్ర శిలట. ఎవరో అంగా విన్నాను.

నేర్పరి అయిన శిల్పి కళా ఖండాలను గండ్ర శిలనించే రూపొందిస్తాడు!

కె వి ఎస్. — హైదరాబాదు

మిమ్మల్ని హైద్రాబాదు టి వి. లో ఇంటర్వ్యూ చేశారు. చాలా బాగున్నారు మీరలా వుంటారని వూహించలేదు. ఎందుకు మీ రెప్పుడూ నిజం చెప్పలేదు!

'ఏమని! నేను బాగుంటానని' అక్కడ కెమెరావాళ్లు మంచి వాళ్లు! లేకపోతే స్క్రీన్ పట్టకపోదును!

ఆర్. శ — రాజోలు

మీరుకూడా రచనలు చేయడం మాని ప్రాంతీయ పార్టీ ఏర్పాటు చేస్తే?

ఏ ప్రాంతం?!

ఎస్. ఎస్. ఎస్. — ఆదోని

మెడలో తాళి బొట్టు లేకుండా 'ఇతను నా భర్త. వీరు నా పిల్లలు' అనే ఆడదానిని ఈ సమాజం చూస్తూ వూరక వుండాలా?

ఏం? ఆమె యీ సమాజంలోనిది కాదా?! మనస్సాక్షికి మించిన నైతిక విలువలేదు. 'కుడి, యెరుప్పు' ఇప్పుడు ప్రభుత్వాలే—గుర్తిస్తున్నాయి.

అనార్ — ఖర్గపూరు

పనికి రాని పోస్టుకార్డు ప్రశ్నావళికి పంపిస్తే?

అలా అనకండి. ఇది కూడా కొనుక్కోలేని వాళ్లు చాలా మంది వుంటారు.

టి. ఎస్ బి — ఖర్గపూరు

ప్రతి వ్యక్తికి సమస్యలు వుంటాయి. అవి తీరడానికి ఏదైనా సులభమైన మార్గం వుందా?

ఎవరి పద్ధతి దారులు వారు అన్వేషించడం మినహా, సమస్యలు తీరడానికి చిట్కాలు లేవు.

జి. వి. ఆర్. — తుని

ఈ మధ్య ఒక సినిమా చూశాను. హీరో హీరోయినుల మధ్య ఎప్పుడూ పోట్లాటలే. సంసార జీవితం ఎలా గడపాలో తెలియ చేస్తారా? నా కింకా పెళ్ళి కాలేదు.

తొడుక్కున్న వాడికి కాని తెలియదు— జోడు ఎక్కడ కరుస్తుందో అని సామెత కదా. సంసారం కూడా అంతే. పోతే పోట్లాటంటారా? ఇద్దరు వ్యక్తులు శాశ్వతంగా ఒకే పంచన బ్రతకాలని నిర్ణయించుకున్నప్పుడు ఘర్షణలుండకుండా వుండవా? పోతే భార్యా భర్తల మధ్య చిరు చిరు విషయాలతగవులూ పెద్ద విషయాలలో ఏకీభావం వుంటే— ఫరవాలేదు. మాపెద్దమామయ్య ఎప్పుడూ చెప్తుండేవాడు— యుద్ధం చేయండే కాని సంధి సూత్రాలు పాటించండి. అని మొగుడు పెళ్లాల మధ్య సంధి సూత్రాలు (1) ప్రస్తుత యుద్ధానికి విషయం పరిమితం చేసుకోవడం (2) దెబ్బలాటలోకి అటువాళ్లనీ యిటు వాళ్లనీ లాగి దెప్పడం ప్రారంభించక పోవడం (3) పేచీ అభిప్రాయభేదం గాని వ్యక్తిగత విమర్శగా దిగజారకుండా జాగ్రత్త పడడం ఇలా చాలా వుంటాయి. కోపంలో ఇలాంటివి మరిచిపోతేనే ప్రమాదం. ★

ఆంధ్రపత్రిక

రుధిరోద్గారి
సంవత్సరాది సంచికకు

రచయితలు/రచయిత్రులు తమ రచనలను
31—12—1982 తేదీలోపుగా
పంపకోరుచున్నాము

—సంపాదకుడు

న్యూఢిల్లీ లేఖ

[6 వ పేజీ తరువాయి]

భారతదేశం సంగతి ఇంతే. సుమారు 20 సంవత్సరాల కింద ఇటలీ మోటారు కారు కంపెనీ ఫియట్ వారు మాస్కో దగ్గర ఒక కారు ఫ్యాక్టరీని నిర్మించేదాకా ఆ దేశంలో మోటారు కారుల పరిశ్రమే లేదు. తలసరి ఆదాయం తీసుకుంటే సోవియెట్ రష్యా యూరోపులో కెల్లా బీదదేశం - స్పెయిన్, ఐర్‌లాండ్‌ల తలసరి ఆదాయం కన్నా సోవియెట్ రష్యా ఆదాయం తక్కువ. ఈ రెండుదేశాలూ వెనుకబడిన వాటికిందనే లెక్క. బోల్షెవిక్ తిరుగుబాటుతో కొత్త నాగరికత వస్తుందన్నారు. అదేమీ జరగలేదు సరికదా కొత్త ప్రభుత్వం నాగరికతని పెంచే రచయితలనీ, కళాకారులనీ హింస పెడుతూ వచ్చింది.

లియోనిడ్ బ్రెజ్నేవ్ తన శత్రువులని చంపించి వెయ్యలేదు - స్టాలిన్, లెనిన్‌లు ఆ పనే చేసేవారు. కి శే. క్రుశ్చేవ్ తన అధికారం కోల్పోయిన ఎన్నో సంవత్సరాల తరువాత మంచానబడి పోయాడు, లియోనిడ్ బ్రెజ్నేవ్ హయాములో. కీ శే స్టాలిన్ పోయినప్పుడు ఆయనని రహస్య పోలీసు సంస్థ అధిపతి కీ. శే బెరియా చంపివేశాడన్న వదంతి వచ్చింది. నిజా నిజాలు ఎవరికీ తెలీదు కాని స్టాలిన్ మృత కళేబరాన్ని చూడటానికి వేలమంది క్యూలో నుంచున్నారుట. క్రెమ్లిన్ నాయకులు ఈ బారులని చూసి ముందు భయపడ్డారుట కాని అసలు సంగతి తెలిసి "ఫరవాలే"దనుకున్నారుట. కీ. శే. స్టాలిన్ నిజంగా పోయాడా లేదా అని నిర్ధారణ చేసుకునేందుకే అందరు వచ్చారని వారు విన్నారుట.

'ఉత్తరాలు' శీర్షికకి రాసేవారు

తమ పేరు, పూర్తి చిరునామా
తెలుగు లిపిలో రాయాలని
మనవి చేస్తున్నాము.


— సంపాదకుడు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పరిశీలనార్థం పంపే బొమ్మలు, ముఖచిత్ర రచనలు పంపేవారు కూడా వాటితోపాటు తగినన్ని తపాలా బిళ్లలు అంటించిన కవరును జతపరచకపోతే అవి త్రిప్పి పంపబడవు. —సం.

హైదరాబాద్ నోట్‌బుక్


ఆచార్య వినోబా భావేకు అంజలి :

సర్వోదయ సంస్థాపకుడు భూదానోద్యమ ప్రవర్తకుడు, గాంధిజీ ఆధ్యాత్మ సంపదకు వారసుడు, ముష్కరుల మనసు మార్చిన మహా వీరుడు ఆచార్య వినోబాభావే నవంబర్ 15 న పౌనార్‌లోని పరంధామ్ ఆశ్రమంలో అస్తమించడంతో గాంధి తత్త్వం చివరి కొమ్మకూడ ఎండిరాలి, గాంధితత్త్వ మహావృక్షం కూలిపోయింది 16 వ తేదీ గాంధి జ్ఞానమందిర్‌లో సర్వోదయ మండల్, పలునిర్మాణ కార్యకర్తల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆచార్య సత్తమునికి అశ్రుతర్పణం చేశారు. ఆచార్య వినోబాభావే ప్రజలకోసం జీవితం పణంగా పెట్టారని, భూదానోద్యమాన్నిశాంతియుతంగా నిర్వహించారని, గాంధిజీసిద్ధాంతాలకు వారసుడని ముఖ్యమంత్రి శ్రీ విజయ భాస్కర రెడ్డి ప్రస్తుతించారు. శివరాంపల్లిలోని సర్వోదయట్రస్టు గ్రామ సేవికా కేంద్రానికి వినోబా గ్రామ సేవికా కేంద్రమని పేరు పెడుతామని సర్వోదయ ట్రస్టుమేనేజింగ్ ట్రస్టీ శ్రీ టోకర్సీలాల్ కపాడియా ప్రకటించారు పంచాయతీ మంత్రి శ్రీ దామోదరం మునిస్వామి, మాజీ గవర్నర్ మీర్ అక్బర్‌లీఖాన్, మాజీ మంత్రి శ్రీ టి హయగ్రీవాచారి ప్రసంగించిన మీదట ఆంధ్రప్రదేశ్ భూదాన్ బోర్డు అధ్యక్షుడు శ్రీ సి. వి చారి ప్రతిపాదించిన సంతాప తీర్మానం ఆమోదించారు. సంతాప సభకు ముందు ఎగ్జిబిషన్ మైదానం నుంచిగాంధి జ్ఞాన మందిరం వరకు వూరేగింపు జరిపారు. వినోబాభావే పూర్తి పేరు వినాయక్ నరహరి భావే గాంధిజీ ఆయనను వినాయక్ అనడానికిమారు వినోబాఅనడం వల్ల వినోబా భావే అనే పేరు పడింది దాదాపు 20 బాషలలో విద్వాంసుడై, సబర్మతి ఆశ్రమంలో కొంతకాలం అధ్యాపకుడుగా వున్నందున ఆచార్య పట్టం ఇచ్చారు. అభిమానులు— కాదు గాంధిజీయే ఆచార్య వినోబా అని సంబోధించినట్టు గుర్తు. వినోబా మహారాష్ట్ర లోని కొలాబా జిల్లా గగోడా గ్రామంలో 1895 సెప్టెంబరు 11 న ఉన్నత, సంపన్న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. మెట్రిక్యులేషన్ చదివారు, తర్వాత చదువుపై ఆసక్తి తగ్గింది బొంబాయిలో ఇంటర్ మీడియేట్ చదమని పంపితే, కాశికి వెళ్లి సంస్కృతం చదువుతూ బ్రహ్మ జిజ్ఞాసలో పడ్డారు. కాశీలో వుండగా గాంధిజీ బోధనలపై మనసు మళ్లింది. 1916 లో తొలిసారిగా గాంధిజీని కలుసుకున్నారు• అప్పటినంచి ఆయనకు శిష్యుడు, అనుచరుడు, సిద్ధాంతాలకు వారసుడు అయ్యారు. 1921 నుంచి1947 వరకు సేవా గ్రాం ఆశ్రమంలో గాంధిజీకి కుడిభుజంగా వున్నారు. 1932 లో సహాయనిరాకరణోద్యమంలో కారాగార శిక్ష అనుభవించారు 1929 లో గాంధిజీ ఆదేశం మేరకు నాగపూర్‌లో జాతీయ పతాక ప్రతి ష్ఠోద్యమాన్ని ప్రారంభించారు. 1924 లో కేరళలో జరిగిన హరిజన దేవాలయ ప్రవేశాన్ని గాంధిజీ పనుపున పర్యవేక్షించారు 1940 లో గాంధిజీ వ్యష్టి సత్యాగ్రహం ప్రారంభించినప్పుడు కారాగార శిక్షను కోరుకున్న తొలిసత్యాగ్రహివినోబా అప్పటి నుంచి స్వాతంత్ర్య సంసిద్ధి వరకు వినోబా ఆరు సార్లు జెయిలుకు వెళ్లారు గాంధిజీ అస్తమించిన రెండు నెలల తర్వాత సేవాగ్రామంలో ప్రముఖ దేశ నాయకుల సమావేశంలో సర్వోదయసమాజును స్థాపించారు. సంఘంలోని అన్ని వర్గాల వారి అభ్యుత్థానం ఈ సమాజులక్షణం. 1951 లో హైదరాబాద్ సివారులోని శివరాం పల్లిలో జరిగిన సర్వోదయ సమాజు సమావేశానికి వార్ధానుంచి శిష్య బృందంతో పాదయాత్రతో వచ్చారు ఆ సంవత్సరం ఏప్రిల్ నెలలో తెలంగాణాలో పాదయాత్రచేస్తూ పోచంపల్లిలో భూదాన యజ్ఞం ప్రారంభించారు. పెద్ద భూస్వాముల నుంచి మిగులభూమిని సేకరించి, భూములులేని బడుగు వర్గాలకు ఆభూమిని దానం చేయడం ఈ ఉద్యమం లక్ష్యం ఈ ఉద్యమానికి శ్రీ వెదురుపాక రామ చంద్రారెడ్డి తొలిసారిగా 100 యకరాల భూమిని దానం చేశారు వినోబాఐదుకోట్ల యకరాల భూమినిభూదానయజ్ఞం ద్వారా సేకరించదలచారు గాని, దాదాపు 42 లక్షల యకరాల భూమిని మాత్రమే సేకరించ గలిగారు. వినోబా ఈ చరిత్రాత్మకమైన తెలంగాణా పర్యటనలో 51 రోజులలో 200 గ్రామాలలో పర్యటించి, 12,200 యకరాల భూమిని సేకరించి పంచారు. మధ్రప్రదేశ్ చంబల్ లోయలో 1960 లో పర్యటించి ముష్కరులైన బందిపోట్ల మనసు మార్చడానికి ప్రయత్నించారు. మాన్‌సింగ్ ముటాకు చెందిన 20 మంది బందిపోట్లమనసు మార్చి వారంతమంతటట తాము శరణాగతు లయ్యేట్లు చేశారు. అస్సాంలో అస్సామీ బెంగాలీ భాషా విద్వేషం పెచ్చు పెరిగినపుడు అస్సాంలో పర్యటించి విద్వేషాగ్నిని చల్లార్చారు. 1965 ఫిబ్రవరిలో తమిళనాడులో హిందీ భాషా విద్వేషం చెలరేగినప్పుడు నిరశనవ్రతం చేశారు. 1976 గోవధ నిషేధం కోసం ప్రాయోపవేశం చేయదలచి ప్రధాని శ్రీమతి గాంధి అభ్యర్థనతో మానివేశారు. ఎమర్జెన్సీ సమయంలో ఎమర్జెన్సీని అను శాసన పర్వమని వర్ణించి కొంత అపఖ్యాతి పాలయ్యారు. మరల 1979 లో ప్రారంభించారు. అప్పటి ప్రధాని శ్రీ మురార్జి దేశాయి గోవధ నిషేధం బిల్లును పార్లమెంటులో ప్రతిపాదిస్తామని హామీ ఇవ్వడంతో మానివేశారు. వినోబా 18 భాషలలో అనర్గళంగా ప్రసంగించేవార రచన చేసేవారు. మాతృభాష అయిన మరాటీ కాక హిందీ, గుజరాతీ, బెంగాలీ, ఒరియా, పంజాబీ, తమిళు, కన్నడం, తెలుగు, మలయాళం, విదేశ భాషలలో ఫ్రెంచి, జర్మన్, ఇంగ్లీషు, జపానీ మున్నగు దాదాపు 20 భాషలు వచ్చు. కారాగారంలో స్వరాజ్యశాస్త్రం అనే గ్రంథం రచించారు. భగవద్గీతను మరాటీలో అనువదించి, దానికి స్వకీయ వ్యాఖ్య రచించారు. దానిని గీతాప్రవచన్ అని హిందీలో అనువదించారు. ఈ అనువాదాలు ఇంతవరకు ఏడు లక్షల ప్రతులు ముద్రితమయ్యాయి. ఆయన సంఘసేవకు గుర్తింపుగా 1958 లో మాగ్ సేసే ఫౌండేషన్ అవార్డు ప్రకటించినప్పుడు దానిని తీసుకోడానికి మనీలాకు వెళ్లడానికి ఆయన నిరాకరించారు. కారణం అప్పుడాయన భూదానపాత్ర యాత్రలలో వున్నారు గనుక. వినోబా పవిత్ర సుదీర్ఘజీవితంనుంచి ఈతరం వారు నేర్చుకోవలసినవి చాల ఉన్నాయి. అచంచల విశ్వాసం కలవాడు. ఏ పనినైనా సాధించగలడు. కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన — అనే గీతా వాక్యం పూర్తిగా అనుసరించాలి. ఆయన అనుకొన్నవి అన్నీసాధించకపోవచ్చు. కాని ప్రయత్నంలో లోపంలేదు. మనస్సును మరుగుపరచింది లేదు. ఆయన నేనిది చెపుతున్నాను అని ఎన్నడూ చెప్పలేదు. నన్ను అనుసరించమని ఎప్పుడూ అభ్యర్థించలేదు.తానొక కేవలం సామాన్యకార్యకర్తగా, భూదాన యజ్ఞ కార్యకర్తగా చెప్పుకున్నారు. ఖురాన్‌షరీఫును మూలంలోనే గ్రహిద్దామనే వుద్దేశంతో 48 వ ఏట అరబ్బీ నేర్చుకొన్న ఆయన పట్టుదల నేటి విద్యార్థులందరికీ ఉపాదేయం.



మధ్యాహ్న భోజనపథకం ప్రారంభం :

ముఖ్యమంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డి నవంబర్ 14 వ తేదీ ఉదయం రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ సమితిలో గగన్ పహాడ్ గ్రామంలోని పాటశాలలో 6——11 వయసు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించడంతో రాష్ట్రస్థాయి మధ్యాహ్న భోజన పథకాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చ


ఎంట్రీ ఫారంలు చేరవలసిన ఆఖరు తేదీ 31 డిసెంబరు 1982
మీ జీవితంలో వెలుగులకు
హెచ్ ఎమ్ టి బల్బుల పోటీ. ఇది సులభం. ఇది సరదా...
3 మొదటి బహుమతులు ఆల్విన్ పుష్పక్ స్కూటర్లు
10 రెండవ బహుమతులు వెల్ట్రాన్ టు-ఇన్-వన్-సెట్లు
20 మూడవ బహుమతులు హెచ్ ఎమ్ టి ఆటోమేటిక్ వాచీలు
100 నాల్గవ బహుమతులు హెచ్ ఎమ్ టి జనతా వాచీలు
500 ఇతర బహుమతులు స్టెయిన్‌లెస్ స్టీలు కంచాలు కటోరీల సెటు
600 బహుమతులు గెలవండి ఇది సులభం ఇది సరదా
పాల్గొనడానికి పద్ధతి:
పైన రెండు వరుసలలో వివిధ బొమ్మలున్నై. వాటిని ఒకదానికొకటి సరిపడే లాగా జతపరచాలి. పై వరుసలోని వస్తువులకు వరుసగా అంకెలున్నాయి. క్రింది వరుసలోని వస్తువులకు చిన్న గళ్లు వున్నాయి. పై వరుసలోని అంకెలను సరైన క్రింది గళ్లలోకి చేర్చాలి. ఉదాహరణకు నిప్పు కట్టెలతో సరిపోతుంది గదా! అందుచేత 4 సంఖ్యను మొదటి గడిలో సూచించాలి. ఇదేవిధంగా మిగిలిన అన్ని గళ్లనూ పూర్తిచేయాలి.
తరువాత నేను హెచ్ ఎమ్ టి బల్బులను ఉపయోగిస్తాను. ఎందుకంటే.. ఎందుకుపయోగిస్తారో పది మాటలలో వ్రాయాలి
అదనపు ఎంట్రీ ఫారములను మీరు కొనే ప్రతి హెచ్ ఎమ్ టి బల్బుతో మీ విక్రేతవద్ద నుంచి పొందవచ్చును
ఈ ఎంట్రీ పత్రాన్ని హెచ్ ఎమ్ టి, జి ఎల్ ఎస్ బల్బు పై తొడుగుయొక్క (స్లీవ్) వెలతో సహా వచ్చే భాగాన్ని కత్తిరించి, జతపరచి పోస్టులో పంపాలి. కవరుపైన 'మీ జీవితంలో వెలుగులకు హెచ్ ఎమ్ టి బల్బుల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
ఎంట్రీలు పంపవలసిన చిరునామా,
HMT Limited
33, Saravasukhi Society West Marredpally,
Secunderabad 500 026
hmt Lamps
వెల్గునుగెలిచే వెల్గులు
ఎంట్రీ పత్రం
ఈ క్రింది బొమ్మలను జతపరచండి
1 2 3 4 5 6 7
4
ఈ క్రింది వాక్యాన్ని పది మాటలకు మించకుండా పూర్తిచేయండి.
నేను హెచ్ ఎమ్ టి బల్బులను ఉపయోగిస్తాను - ఎందుకంటే
నిబంధనలు
6 ఈ ఫారములు డిసెంబరు 31 1982 నాటికి అందాలి
పేరు
చిరునామా
Sista s HMT 69.82 TEA

హైదరాబాద్ నోట్ బుక్

యినా వెనుకాడేది లేదని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. విద్యార్థులతోపాటు ముఖ్యమంత్రి, రోడ్లు భవనాల శాఖా మంత్రి, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, జిల్లా కలెక్టరు భోజనం చేశారు. భోజనానంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, ఈ సంవత్సరం రాష్ట్రంలో 40 లక్షల మంది విద్యార్థులకు భోజనం పెడుతున్నామని అన్నారు.

బాలల దినోత్సవం సందర్భంగా లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన బాలల విన్యాసోత్సవంలో ముఖ్యమంత్రి శ్రీ విజయ బాస్కర రెడ్డి ప్రసంగిస్తూ, విద్యార్థి దశలోనే బాలబాలికలు ఉన్నతాశయాలు ఏర్పరచుకుని తాము మున్ముందు ఏమి కావాలనుకున్నారో నిర్ణయించుకోవాలని ఉద్బోధించారు. పదవ, ఏడవ తరగతులలో ర్యాంకులు పొందిన విద్యార్థులకు ఆయన అవార్డులు బహూకరించారు. ఈ విన్యాసాలలో జంట నగరాలలోని 41 పాటశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

వంశీ ఆర్ట్స్ థియేటర్స్ పోటీలు :

నాటకానికి పనికి రానిదంటూ ఏదీ లేదు—అని భరతుడు చెప్పాడు. ప్రయోక్త చాతురిని బట్టి అభినేతల, నటుల కౌశల్యాన్నిబట్టి ఏదైనా ఆస్వాద్యమాన మవుతుంది. భరతుని మాటలను అక్షరాల నిరూపించింది వంశీ ఆర్ట్స్ థియేటర్స్ ఒర్శిరీ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన పోటీలలో పాల్గొని ప్రథమ బహుమతి పొందిన 'పద్మవ్యూహం' నాటిక. సగటు మనిషి నిత్య జీవితమనే పద్మ వ్యూహంలో చిక్కుకొని, అభిమన్యుని లాగ పోరాడుతూ, చివరకు అభిమన్యునిలాగే లంతరించిపోతాడు. రచయిత, ప్రయోక్త, నటుడు, అయిన శ్రీ ఎల్. బి. శ్రీరాం. ప్రస్తుత సమాజంలోని వైపరీత్యాలకు, నాయకమ్మన్యులకు మాంచి చురకలు అంటించారు. డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు రోలింగ్ షీల్డ్, వేయిన్నూటపదార్లు దీనికి లభించడంలో ఆశ్చర్యం లేదు. నాటిక నాటికల పోటీలో రెండవ బహుమతి 800రూపాయలు వోంకార్ థియేటర్స్, (హైదరాబాద్) 'మహానటికి, ఉత్తమ రచయిత బహుమతి పద్మవ్యూహం రచయిత శ్రీ ఎల్ బి. శ్రీరాంకు, ఉత్తమ దర్శక బహుమతి "అర్" నాటిక దర్శకుడు శ్రీ కె. విద్యాసాగర్‌కు, ఉత్తమ నట బహుమతి "మహానటి" నాటికలో కుంటివాడుగా నటించిన శ్రీ చాగంటికి, ఉత్తమ నటి బహుమతి "మహానటి"లో నాయికగా నటించిన కుమారిపద్మావతికి, ఉత్తమవిదూషకబహుమతి పద్మవ్యూహంలో బంధువుగా, పోలీసుగా, రేషన్ దుకాణదారుగా నటించిన శ్రీ ఎ వి ఎస్. లంకకు లభించాయి. లలిత సంగీతం పోటీలో ఎన్. వెంకటరావు, శీలా రాజకుమారి, బి చినబాబు, అలకనం ప్రథమబహుమతులు- ఎం. రాజేంద్ర ప్రసాద్, ఎన్. వి. వాణిశ్రీ, వి. ఎస్. ప్రదీప్, అంజన ద్వితీయ బహుమతులు సంపాదించారు. కర్నాటక సంగీతంలో ఎన్ వి వాణిశ్రీ ప్రథమ బహుమతి, ఉషాజయశ్రీ ద్వితీయ బహుమతి పొందారు. కూచిపూడినృత్యంలో ఇ. పద్మజ, ఎన్. స్వప్న ప్రథమబహుమతి, బి. రజనీమాయిద్వితీయ బహుమతి పొందారు. భరతనాట్యంలో ఎం. సునీత, ఎం. పద్మజ ప్రథమ బహుమతి, బి. రజనీమాయి ద్వితీయ బహుమతి పొందారు కథానిక పోటీలో వేదుల శకుంతల ప్రథమ బహుమతి, స్మిల రమణమూర్తి ద్వితీయ బహుమతి పొందారు. బహుమతి ప్రదానానికి శ్రీ ఇ. అయ్యపు రెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ కోకా రాఘవరావు స్వాగతం చెప్పారు. ముఖ్యఅతిథి, మంత్రి శ్రీ రామకృష్ణంరాజు ప్రసంగిస్తూ ఉత్తమనాటకాన్ని చౌకగా వేయించాలని, దానికి ప్రభుత్వం తోడ్పడు తుందని, అన్నారు. వంశీ సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ వంశీ రామరాజు నివేదిక చదివిన పిదప శ్రీ కె. వి. భాస్కరరావు చలోక్తులు విసురుతూ ప్రసంగించారు. శ్రీఅక్కినేని నాగేశ్వరరావు నటులకు చాలా సలహా లిచ్చారు టికెట్టుకొని నాటకం చూసినప్పుడే నాటకం అభివృద్ధి చెందుతుందని మొత్తం మీద అందరూ సలహా లిచ్చారు.

ఉపశ్రుతి :

ఏంసార్, కవులూ, రచయితలూ పోయినప్పుడంతా భాషా వాఙ్మయాలకు అపార నష్టం అని అందరూ గోలపెడుతారే, నిజంగా నష్టమేనా? —అనడిగాడు ఒక అమాయకుడు నన్ను. నేను ఏం చెబుదామా అనుకుంటుండగా, ఒక సంఘ సేవకుడు (పేరు చెప్పను, రచయితలు కలాలతో కుళ్లబొడుస్తారు)అన్నాడుగదా—కవులూ, రచయితలూ పోతే వాళ్లకే నష్టం.కొంత కాలం వుంటే, మరికొన్ని పుస్తకాలు వేసుకొని డబ్బు చేసుకునేవారు. గాంధీజీ, వినోబా వంటి మహనీయులు పోతే నిజంగా నష్టం. ఎందుకంటే వాళ్లుంటే ఎంతో మంది ప్రయోజనం పొందేవారు గనుక — అన్నారు. ★

డబ్బును అదా చేసుకొందామని ఇంట్లో బట్టలుతికి నడుం విరగగొట్టుకొంటున్నారా అయితే!



యూని-వాష్ గురించి తక్షణమే ఆలోచించండి

మీ ఊహలకు అతీతమైన ఆదా* కలదని నిరూపించుకొన్న ఏకైక వాషింగ్ మెషిన్

1. ఆశ్చర్యం కలిగించే పొదుపు :
మీలాగే ప్రతి గృహిణి ఇంట్లో బట్టలు ఉతుక్కుంటే డబ్బును ఆదాచేసుకొనవచ్చని అభిప్రాయపడుతుంది కాని యూనివాష్ వలన ఆదాచేసుకొనే దాంట్లో ఇదిసగంమాత్రమే. డిటర్జెంటీ వాడకంలోనే మీకు ఈఆదా కన్పింపచేస్తుంది

2. సాటిలేని సామర్థ్యం :
భారతదేశంలో యూనివాష్‌ను మించిన వాషింగ్ మెషీన్ తయారుకాలేదు అనడంలో అతిశయోక్తిలేదు. ఉదాహరణకు 'నిర్మల్' మోడల్‌ను తీసుకొనండి. ఇదొక్కటే ఉతకటం, పిండడం, సెంట్రీఫ్యూగల్ ద్వారా అరబెట్టడం అన్నిపనులను 12 నిఃలలో పూర్తిచేయును.


3. అపురూపమైన పనితనం :
యూనివాష్ ఉతకలేని బట్టలంటూ లేవు ఉన్ని, సిల్కు, సింథటిక్స్, బ్లెండ్స్, కాటన్‌లలో ఏదైనాసరే నిమిషాలలో మురికిని పోగొట్టి సెంట్రీఫ్యూగల్ ద్వారా అరబెట్టును.

4 మూడముచ్చటైన ఆకారం :
ఉత్తమ అభిరుచులుగలవారి గురించి తయారుచేయబడిన యూనివాష్, ఫైబర్‌గ్లాస్‌తో తయారుచేయబడి ముచ్చటగొలుపుతూ, మీదుస్తుల బటన్స్ పోకుండా, చిరుగకుండా జాగ్రత్తతో కాపాడును దీనివలనకూడా మీకు ఎంతోపొదుపే

5. ఎంపికకు ఎన్నో రకాలు :
ఒక్క 'నిర్మల్' మాత్రమే కాకుండా తక్కువధరలో ఒట్టి వాషింగ్, రిన్సింగ్, యూనిట్లుఉన్న 'ధవళ' మరియు ఒట్టి సెంట్రీఫ్యూగల్ ద్వారా అరబెట్టడానికి "నిర్జల్" మోడల్స్ వున్నాయి ఇవన్నీ ఫైబర్‌గ్లాస్‌తో తయారుచేయబడి సరసమైన ధరలలో లభించున

1 సంవత్సరము గ్యారంటీ
అమ్మకంతర్వాత నైపుణ్యమైన సర్వీస్.





మీరు ఒప్పుకోవలసిన నిజం			
బట్టలు	డ్రైక్లీనింగ్*	ఇంటి ఉతుకు*	యూని వాష్*
ఒకషర్టు	1-00	0-45	0-35
ఒక చీర	1-75	0-80	0-55
డబుల్ బెడ్‌షీట్	2-00	1-30	0-85

యూని-వాష్
వాషింగ్ మెషీన్

ఇంట్లో సుఖంగా ఉతుక్కొనడానికి ఎల్లప్పుడు అన్ని విషయములలోను

* ఈఖర్చు స్టాండర్డ్ డిటర్జెంట్స్ వాడుకనుబట్టి ఇస్త్రీఖర్చు చేర్చలేదు

associated/UA/237/1











Printed and Published by S. NageswaraRao at

ఉత్తరాలు

"ధర్మో రక్షతి రక్షితః"

ఈ నవల చివరకు కుల ప్రాతిపదిక చర్చనీయాంశమైనది సంతోషం. పంచముల అభివృద్ధికి బ్రాహ్మణులు కన్నెర్ర చెందుతున్నారని కృష్ణబాబుగారు (ఆ ప. 5 11 82) గత 3,000 సం నుండి బ్రాహ్మణులు రాజ్యామేలేరుట ఎలా? చరిత్రలో వా రెప్పుడూ రాజా స్థానములో మంత్రులు, భృత్యులు, విదూషకులూను యికపోతే కోమటి గుమస్తాలుగా, బ్రిటీషు వారికి దుబాసీలుగానే కదా వారున్నది పైగా పాకల్లోనూ ఉంటున్నారు. ముష్టి ఎత్తుకొంటున్నారు. ఎఫిషియన్సీ సంపాదిస్తేనేకదా పై పద లను ఆక్రమించినది. లేకపోతే 'అయు వార బ్రాహ్మడు. వంట బ్రాహ్మడు, ముహూర్తప్పంతులు, పిలక పెళ్ళిళ్ళ పేరయ్య' యివి బ్రాహ్మణుడికి పర్యాయ పదాలన్న సంగతి మరువరాదు

ఎవరి నడిగినా 'ఆరోజులే వేరు బాబు' అని నిట్టూర్చేవారేకదా వె. త తో సహా దీని క్కారణం? విశ్వ విద్యాలయాల్లో సిగరెట్లు సీసాల చలామణికి కారణం? పరీక్షలు 144 సెక్షనుతో నడవవలసి రావడానికి కారణం? ఆఫీసుల్లో బల్లకింద చేతులే తప్ప పని నడవదు. కారణం? బ్యాంకు వ్యవహారాల్లో కూడా తప్పులు దొర్లడాని క్కారణం? "రిజర్వేషన్లవల్ల" అనొద్దు. అసమర్థులు ఆ సీట్లు ఆక్రమించడంవలన అనొచ్చుగా తప్పులేదు.

అగ్ర కులస్థుడితో వె. త. ఎలా పోటీకి నిలబడగలడు? నిజమే. ఎలా అయినాసరే వాటిని ఆ స్థాయికి తీసుకురావాలి (ఫిజికల్‌గా కాదు) అవసరం అయితే వాడి 10 సం కోర్సుని వాడికి 15 సం. బోధన జరగాలి. ఉద్యోగానికి వయసు సడలించు. అసలు నైతిక సంస్కారం చాల ముఖ్యం.

"ఏదో రిజర్వేషనువల్ల ఇంత మీదకు వచ్చాం. యిప్పుడు పని బాగా నేర్చుకుంటాను" అనుకొనే వారికంటే నాటు (యిప్ప) సారా వదలి కంపెనీ వైన్ పైకి దృష్టిమరల్చుకొన్నవారేఎక్కువకదా? 'విషాన్ని పాలతో సమానం చెయ్యాలి' అనుకొన్నప్పుడు వేరే పాత్రలోవేసిపరిశోధనచెయ్యాలిగానిపాలల్లోపోస్తే.

సమర్థతని అణగ దొక్కి, యిన్—ఎఫిషియన్సీకి ప్రాధాన్యత నిచ్చినపుడే ఈ చర్చలు, కన్నెర్రలు, యిలాటి నవలలును, వీరిని ప్రోత్సహిస్తూ వారికి చేయూత నిస్తుంటే—ఆ చేయూతని విందు హక్కుగా భావించకుండా భక్తిగా గ్రహించ గల్గిన నాడు మానవాళి అంతా ఒక్కటే అపుడు 'పొట్టకొనుక్కొనే వాడొక్కడే కన్నెర్ర జేసుకొనేది'

అలాకాదు వె. తలుముందుకేళ్తూ బ్రాహ్మడు అడుగంటాలనే ఉద్దేశం ఉందా. వెరిగుడ్. బ్రాహ్మణుడు తానాచరింపవలసిన వర్ణాశ్రమ ధర్మాల్లో ముష్టినికూడా ఏనాడో చేర్చుకున్నాడు. అచ్చమైన ధర్మవృత్తి అదే అనిగాబోలు బహుశ ఆ వృత్తిలో కూడా నిలవ నివ్వము. ముష్టి కూడా జంద్యపు పోగువాడికి వెయ్యము' అంటారు. శుభం. అధర్మ యుద్ధంలో వీరమరణం పొందుతుంది బ్రాహ్మణ్యం కాని ఎప్పటికైనా ఒకటి మాత్రం నిజం. ధర్మో రక్షతి రక్షిత సరసతులశా। సి (విశాఖపట్నం)★